


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 • సంచిక : 206 • పేజీలు : 12 • శుక్రవారం 19 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


- సిఎం జగన్ యాత్రలో జనమే జనం..
- భారీగా తరలివచ్చిన ప్రజలు
- అడుగడుగునా జననేతకు నీరాజనాలు
- గోదావరి ప్రేమలో సీఎం జగన్ ఉక్కిరి బిక్కిరి
- బస్సు యాత్రలో జగన్‌ను పలకరించేందుకు పోటెత్తిన జనం
- మా ఊరికి, మా ఇంటికి రావాలంటూ స్వాగతం పలికిన జనం
- తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదుగా యాత్ర
- రాత్రికి రాజానగరం మీదుగా రాజాపురం చేరనున్న బస్సు యాత్ర
- అంబులెన్స్‌లో పేషెంట్‌కు జగన్ భరోసా
- అవసరమైన సాయం అందిస్తానని హామీ



# గోదావరిలో జనజాతర

**కోనసీమ,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. 17వ రోజు మేమంతా సిద్ధం బస్సుయాత్ర తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదగా కొనసాగింది. సీఎం జగన్‌కు ప్రజల్లో అమితాదరణ లభిస్తోంది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు వెన్నంటి వస్తున్నారు. రోజుల తరబడి, జిల్లాలు దాటి, ఎండా, వాన లెక్క చేయ కుండా, వ్యయప్రయాసలను పట్టించుకోకుండా వేలాది కిలోమీటర్ల మేర సీఎం జగన్ వెంట ప్రయాణం చేస్తున్నారు. నిప్పులు చెరుగుతున్న మండుటెండలను లెక్క మిగతా 7లో

## ప్రజా సమస్యలపై పోరాడతా



- కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోదీ
- ఆదానీ అత్యంత పేదవాడు అంటూ సెటైర్లు
- కేరళ పాలక్కాడ్‌లో రాహుల్ ప్రచారం

**కేరళ,ఏప్రిల్ 18 :** ప్రధాని మోడీ కార్పోరేట్ల కొమ్ము కాస్తున్నారని మరోమారు రాహుల్ మండి పడ్డారు. దేశంలో అత్యంత పేదవాడు ఆదానీ అంటూ ఎద్దేవా చేశారు. లోక్‌సభ మిగతా 7లో

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు





- ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలి..
- ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దు..
- వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 :** దేశ వ్యాప్తంగా తొలి దశ ఎన్నికల పోలింగ్ ప్రారంభం అవుతున్న వేళ దేశ సర్వోన్నత న్యాయ స్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియ పవిత్రంగా ఉండాలని, దీనిలో ఎలాంటి అనుమానాలకు తావివ్వొద్దని సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్నికల కౌంటింగ్ సమ యంలో ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ మిగతా 7లో

## బెయిల్

- మామిడి పండ్లు,స్వీట్లు తింటున్నారు : ఈడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** లిక్కర్ పాలసీ కేసులో ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసింది. మార్చి 21న అరెస్ట్ అయిన తరువాత మార్చి 28వ తేదీ వరకు అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీ సిటీ కోర్టు మిగతా 7లో

## రాహుల్ గాంధీకి ధైర్యం లేదు

- రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 :** కాంగ్రెస్ అగ్రనేత 'రాహుల్ గాంధీ' అమేథీ నుంచి పోటీ చేస్తారనే వార్తలు పెద్దగా వినిపించాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఇప్పటికి కూడా కాంగ్రెస్ తరఫున అమేథీలో పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది స్పష్టం కాలేదు.ప్రియాంక గాంధీ భర్త 'రాబర్ట్ వాద్రా' పోటీ చేయనున్నట్లు వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిపైన కూడా ఎలాంటి అధికారిక ప్రకటన మిగతా 7లో

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



**భద్రాచలం,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో గురు వారం భద్రాద్రి దివ్యక్షేత్రం పుల కించిపోయింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధి ష్టించిన రామయ్య భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరు కోగానే, ఆ ప్రాంతమంతా శ్రీరామ నామ స్మరణ తో మార్మోగిపోయింది. గోదావరి మిగతా 7లో

## ఎపికి రానున్న మోదీ..



- ఏపీలో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** సార్వత్రి క ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్డీఏ కూటమి నేతలు ప్రచారంలో మిగతా 7లో



## ఎపిలో మొదలైన నామినేషన్లు

- నామినేషన్ వేసిన మాగుంట శ్రీనివాసులురెడ్డి..
- తొలిరోజు నామినేషన్ వేసిన పలువురు కీలక నేతలు

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. తొలి రోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాల యాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం మిగతా 7లో

## వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దు




- వైఎస్ వివేకా కేసులో మధ్యంతర ఉత్తర్వులు
- విపక్ష నేతలకు కడప కోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు.. మిగతా 7లో

## మోదీతో ఎలాన్ మస్క్ భేటి..?

- త్వరలోనే సమావేశమై పలు విషయాలపై చర్చించే అవకాశం
- దేశంలో టెస్లా కార్ల ప్లాంట్..2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 :** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ మిగతా 7లో

# ఎపిలో వేడెక్కిన రాజకీయం



- నోటిఫికేషన్ రాకతో మరింత సందడి..
- అమరావతిపైనే విపక్షాలు దృష్టి..
- ప్రచారంతో హోరెత్తిస్తున్న ప్రధాన పార్టీలు

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల సందడి మొదలయ్యింది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. నామి నేష న్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ క్రమ ంలో ఎపిలో చంద్రబాబు, జగన్ పాలనను బేరీజు వేసుకుని ప్రజలు మిగతా 7లో

## త్వరలోనే ఈసికి నివేదిక ఇస్తాం




- జగన్‌పై రాయి దాడి ఘటనలో ఒకరిని అరెస్టు చేశాం..
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రెండు కెమెరాలతో నిఘా..
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా

7లో

## బాబు,జగన్‌లు మనకు అవసరమా..?



- ఎన్నికల కోసమే కోటను వదిలి వస్తున్న జగన్
- కాంగ్రెస్ మాత్రమే ప్రత్యేకహోదా ఇచ్చి తీరుతుంది
- మడకశిర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు..
- హంద్రీనీవాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు..
- ఎన్నికల ప్రచారంలో షర్మిల విమర్శలు..

**మడకశిర,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** వైఎస్ఆర్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు 90 శాతం పూర్తి అయిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పూర్తి చేసి 127 చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పి న వైకాపా.. ఆ హామీని మిగతా 7లో

## తాగునీటి అవసరాల కోసమే..



- రెండు రాష్ట్రాలు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకోవాలి..
- ఏపీ, తెలంగాణకు సాగర్ నీటి విడుదలపై కేఆర్ఎంబీ ఉత్తర్వులు

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** వేసవిలో తాగునీటి అవసరాల కోసం కృష్ణానది యాజ మాన్య బోర్డు నీటి విడుదల మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# చదువు భవిత?

విద్యా వ్యవస్థలో కొత్త విధానాలు వచ్చేశాయి,ఇంకా ఇంకా వస్తున్నాయి.చదువుల్లో ఎన్నో మార్పులు రావాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది.విద్యా విధానంలో సంస్కరణలు సమగ్రంగా జరగాలని పెద్దలు దశాబ్దాలుగా సూచిస్తున్నారు.నూతన విద్యా విధానం-2020ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కూడా చాలా కాలమైంది.దీని ప్రభావం, పరిణామాలు,ఫలితాలపై సమగ్ర సమీక్షలు జరగాలి.మనో వికాసానికి -ఉపాధికి -జాతి ప్రగతికి తోడ్పడని విద్య నిరర్ధకం.చాలా ఏళ్ళ నుంచి పాత చింతకాయ పచ్చడి జాడీల్లోనే విద్య ఉండి పోయింది.చాలా తక్కువ కోర్సులకే డిమాండ్ ఉండి,ఎన్నో సబ్జక్ట్స్ నిరర్ధకంగా మారిపోయిన సందర్భాలు ఇంకా సమసిపోలేదు.'డిమాండ్-సప్లై' సూత్రం అమలులో సంపూర్ణత్వం సాధించలేకపోయింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి కూడా చిన్న చిన్న ఉద్యోగాలకే,చాలీ చాలని జీతాలకే పరిమితమైపోయిన వారు ఎందరో మన మధ్య అలాగే ఉన్నారు.అటు వృత్తి నైపుణ్యం లేదు -ఇటు కమ్యూనికేషన్ స్కిల్స్ లేవు. కేవలం సర్టిఫికెట్ తప్ప జ్ఞానం అంతంతమాత్రమే అనే పరిస్థితుల్లో చాలామంది ఉన్నారు.ఆ సర్టిఫికెట్స్ కూడానూ ఉద్యోగాలకు పనికి రావు.చదివిన విద్యకు -చేసే ఉద్యోగానికి ఏమాత్రం సంబంధం లేకుండానే విద్యా వ్యవస్థ నిన్నటి వరకూ బలంగా వేళ్లూనుకొని ఉంది.75 ఏళ్ళ స్వతంత్ర భారతంలోనే ఎన్నో ప్రభుత్వాలు మారాయి.కానీ,ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు,అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను మార్చుకుంటూ వెళ్లడంలో బలమైన అడుగులు పడలేదు.ఎక్కువమంది చిరుద్యోగులుగా,నిరుద్యోగులుగా మిగిలిపోయారు.దేశ అవసరాలకు ఈ చదువులు ఉపయోగ పడిన దాఖలాలు తక్కువే.వ్యక్తిగతంగానూ ఆ విద్యార్థికి అవి ఉపయోగపడలేదు.అలా విద్యా విధానంరెంటికి చెడ్డ రేవడి చందంగా మారింది.ప్రధానంగా నిపుణుల కొరత చాలా ఎక్కువగా ఉంది.పరిశోధనచాలా పేదగా ఉంది.కొన్ని కోర్సులు మాత్రమే ఉపయోగపడ్డాయి. కొంతమంది మాత్రమే ప్రయోజకులయ్యారు .కొందరు బ్రెయిన్ డ్రయిన్ పేరుతో విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు.భారతదేశంలో ప్రతిభకు ఢోకా లేదు.మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి.వ్యవస్థీకృతమైన విధానాలలో ఉన్న లోపాల వల్ల,మనం చైనా,మరికొన్ని దేశాలను దాటి ముందుకు వెళ్లలేకపోయాము.విద్యా విధానం సక్రమంగా, ఫలవంతంగా ఉండి ఉంటే,ఎన్నో దేశాలను ఈపాటికే అధిగమించి వుండే వాళ్ళం.ఈ ఆధునిక విద్యా విధానంరాక ముందు,మనం జ్ఞాన స్వరూపులం.భారతదేశం జ్ఞానభూమిగా వాసికెక్కిన చారిత్రక వైభవం గతంలోకి వెళ్ళిపోయింది.అపారమైన జ్ఞానానికి నెలవైన వేదభూమి మనది.లార్డ్ మెకాలే మొదలు, ఎందరో పాశ్చాత్యులు మన మూలాలనే దెబ్బతీశారు.అటు సంప్రదాయ జ్ఞానం లేదు. ఇటు కావాల్సినంత అత్యాధునికత లేదు.ఇన్నాళ్లకు,ఇన్నేళ్లకుకేంద్ర ప్రభుత్వం కదిలి వచ్చి,కొత్త విద్యా విధానంతీసుకువచ్చింది.ఇందులో కొన్ని బాగున్నాయి,కొన్ని ఆచరణకు దూరంగా ఉన్నాయి. మరికొన్ని సమగ్రతకు దగ్గరగా లేవు.విద్యా విధానంపై తరచూ పునః సమీక్షలు చేసుకుంటూ ముందుకు సాగాలి.బోధనలో ఎడ్యుకేషనల్ సైకాలజీనిమరువరాదు.న్యూరోలాజికల్, బయో లాజికల్ అంశాలు కూడా పరిగణలోకి తీసుకోవాలి.నూతన విద్యా విధానంపై ఇంకా అధ్యయ నాలు జరగాల్సిన అవసరం ఉంది.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. ఫెడరల్ వ్యవస్థలో విద్యారంగం ఉమ్మడి లిస్ట్ (కాన్ కరంట్) లో ఉంది.సబ్జక్ట్స్ తో పాటు బోధనా భాష కూడా ముఖ్యమైంది.ఇది కేవలం భాషాపరమైన అంశం కాదు. విద్యార్థి మానసిక స్థాయి, గ్రహణశక్తికి కూడా సంబంధించిన విషయం.జాతీయ విద్యా విధానమంతా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు.ఆరోగ్య,న్యాయ విద్యలను ఎందుకు ప్రత్యేకంగా ఉంచారో స్పష్టత రావాలి.విద్యార్థి దశలోబాల్యం చాలా కీలకమైంది.ముఖ్యంగా 10-11ఏళ్ళ వయస్సు వరకు మాత్రమే మెదడూ ఎదుగుతూ ఉంటుంది.ఆ తర్వాత ఎదుగుదల పెద్దగా ఉండదని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి,మనం ఇచ్చే ఆహారం,కల్పించే వాతావరణం,బోధనా విధానాలు చాలా చాలా కీలకమైనవి. వివిధ వయస్సుల్లో,మెదడు ఎదుగుదలకు తగ్గట్టుగా చదువులు ఉండాలి.ఐదవ తరగతి వరకూ,అంటే కనీసం 10ఏళ్ళ వయస్సు వరకూ మాతృభాషలో లేదా స్థానిక భాషలో బోధన ఉండడమే సరియైన పద్ధతి.గ్రహణశక్తి ఈ భాషలకే ఉంటుంది,అంతర్జాతీయ, జాతీయ భాషలను ఒక సబ్జెక్టుగా ఉంచితే సరిపోతుందని భాషాశాస్త్రవేత్తలు,ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్స్ అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయంగా ఉపయోగపడే ఇంగ్లిష్ విద్యా బోధన 10-11ఏళ్ళ వయస్సు నుంచి ప్రవేశపెట్ట వచ్చు. ఉన్నత విద్యలోకి చేరేంత వరకూ తప్పనిసరిగా మాతృభాష ఒక సబ్జెక్టుగా ఉండాలి.భాషా సంస్కృతులపై విద్యార్థికి తప్పకుండా అభిమానం,ప్రేమతో కూడిన అవగాహన కల్పించాలి. సంస్కృతిని విద్యార్థి సొంతం చేసుకోవాలి.సబ్జక్ట్స్ తో పాటు కళలు,యోగా,ఆటలు,వినోదాలు కూడా చాలా అవసరం.సరికొత్త విద్యావిధానంలో వీటిని కూడా ఇప్పుడు చేర్చారు.ఇది మంచి పరిణా మమే.వృత్తివిద్యను కూడా జోడించి,బోధన సాగించాలనేది కూడా మంచి ఆలోచన.ఒక్కొక్క రాష్ట్ర ప్రభుత్వంఒక్కొక్క విద్యా విధానం పాటించడం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు.విద్యా విధానంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండా.కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు బడ్జెట్ కేటాయింపులు కూడా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలి.హక్కులు-అవసరాలు-ఆచరణ- సంస్కృతి-సంప్రదాయం -సామాజిక స్వరూపం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొనే రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండాలి.చదివిన చదువు విద్యార్థికి, కుటుం బానికి,రాష్ట్రానికి,దేశానికి ఉపయోగపడినప్పుడేఆ విద్య ప్రయోజనం సంపూర్ణంగా నెరవేరుతుంది.6వ తరగతి నుంచే వృత్తి విద్యను ప్రవేశపెట్టడంపై మిశ్రమమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వయస్సువారికి ఈ విధానాన్ని రూపకల్పన చెయ్యడం ఎంతవరకూ సబబు?అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఎం.ఫిల్ ఎత్తివేయడం మంచి ఆలోచన.అదే సమయంలో పి.హెచ్.డి ల్లో కూడా ఎక్కువ భాగం నాణ్యతాలోపం ఉంది.మిగిలిన తరగతుల్లాగా, జ్ఞానం తక్కువ, సర్టిఫికెట్ ప్రధానంగా ఇప్పటి వరకూ నడిచాయి.పరిశోధనల్లో ప్రతిభ, ప్రావీణ్యతలు ముఖ్యం.అది ఏ సబ్జెక్టు అయినప్పటికీ, కఠినమైన పర్యవేక్షణ ఉండాలి.విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు సమృద్ధిగా ఉండాలి. ఉపాధ్యాయుల శిక్షణ, నియామకాల్లో కఠినమైన, నిష్పక్షపాతమైన,సమగ్రమైన వైఖరి అవలంబించాలి.ప్రతి సబ్జెక్టుకూ ప్రాముఖ్యత ఉండాలి.ప్రతి చదువూ ఉపయుక్తంగా ఉండాలి.ప్రతిభకు పెద్ద పీట వెయ్యాలి. సోమరిపోతుల చీటీ చించెయ్యాలి.ఐ.ఏ.ఎస్,ఐ.ఆర్.ఎస్ లాగానే ఐ.ఇ.ఎస్ (ఇండియన్ ఎడ్యుకేషనల్ సర్వీస్) ఏర్పరిస్తే బాగుంటుందని కొందరు మేధావులు చేస్తున్న సూచనలపై చర్చ జరగాలి. పరిశ్రమలు,వ్యాపార సంస్థలు, పరిపాలనా కార్యాలయాలతో విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి.ఆయా సంస్థల పెద్దలు లేదా నిపుణులతో విద్యార్థులకు మెళుకువలు,ఆచరణ,అమలులో ఉండే కష్ట సుఖాలపై క్రాష్ కోర్సుల తరహాలో పాఠాలు చెప్పించాలి.ఆ సంస్థల్లో ప్రాజెక్టు వర్క్ చేయించాలి.జాతీయ విద్యా స్టాండింగ్ కమిటీ ఏర్పాటుచేసి, అందులో వివిధ రంగాల నిపుణులను సభ్యులుగా వెయ్యాలి.ఈ నియామకంలో పారదర్శకత ముఖ్యం.దాదాపు మూడు దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ విద్యా విధానం మొత్తంమీద బాగానే ఉందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. జ్ఞాన సముపార్జన నిరంతర స్రవంతి. అద్భుతమైన ప్రాచీన విద్యా విధానం-అత్యాధునిక వ్యవస్థల సంగమంగా నూతన విద్యా వ్యవస్థ ఉండాలి.మూడు దశాబ్దాల వరకూ విద్యా విధానంలో సంస్కరణలు, మార్పులు చెయ్యకుండా ఉండడం మన ప్రభుత్వాల డొల్లతనానికి, బాధ్యతా రాహిత్యానికి అద్దం పట్టాయి.ఇకనుంచైనా, ఎప్పటికప్పుడు సమీక్షలు, సంస్కరణలు,ఆచరణలతో భారతీయ విద్యావిధానాన్ని ప్రపంచంలోనే తలమానికంగా నిలబెట్టాలి.విద్య-ఉపాధి-ప్రగతి కలిసి సాగాలి.చదువుల కోసం, ఉద్యోగాల కోసం ఇంకా విదేశాల వైపే చూస్తున్నాం.అది ఆగినప్పుడు మాత్రమే ,మన ప్రగతి ప్రయాణం మరింత దూసుకు వెళ్లినట్లవుతుంది .

# తెలుగుజాతికి, తెలుగు భాషకు ప్రతీక

# శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి



నిష్ఠా గరిష్టమైన వైదిక కుటుంబంలో జన్మించారు. ఇంటి నిండా గ్రంథాలే. వాటిలో ఒక్కటి కూడా తెలుగు గ్రంథం ఉండేది కాదు. జుట్టు కత్తిరించుకుని క్రాఫ్ చేయించుకోవటానికి వీల్లేదు. సహించలేక పోయారు. చొక్కా తొడుక్కోవటానికీ వీల్లేదు. భరించలేక పోయారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి జరుగుతున్న అన్యాయాన్ని బాల్యంలోనే గ్రహించారు. 13 ఏళ్ల వయసులో కలం పట్టారు. పత్రికను ప్రారంభించారు. పోరాటం జరిపారు. వ్యావహారిక భాష తియ్యదనం రుచి చూపించారు. "నా తెలుగు భాష శాస్త్రీయం. తాటా బూటం కాదు. నా తెలుగు భాష యుగయుగాలుగా ప్రజావాహినిగా వుండినది. కాని, యివాళ ఆ భాష లోంచి ఒక మాట, ఈ భాషలోంచి ఒక మాటా ఎరువు తెచ్చుకుని భారత విద్య ప్రదర్శిస్తున్నది కాదు. నా తెలుగు సంస్కృతికే తేనె బనుకులందించింది కాని నిరు చప్పనిది కాదు. నా తెలుగు భాష స్వతంత్రంగా బ్రతగ్గలిగింది గాని కృత్రిమ సాధనాలతో ప్రాణవాయువు కూర్చుకోవలసింది కాదు. అక్రమ దోహదాలతో పోషించవలసింది కాదు" అంటూ ఎలుగెత్తి అరిచారు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి.శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 1891 ఏప్రిల్ 23న జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, పాలమూరు తాలూకాలోని పాలమూరు గ్రామంలో జన్మించారు. తల్లి మహాలక్ష్మి సోదెమ్మ, తండ్రి లక్ష్మీపతి సోమయాజులు. సంప్రదాయాలకు నిలయమైన నిరుపేద బ్రాహ్మణ కుటుంబం. ఇంటి నిండా సంస్కృత గ్రంథాలుండేవి. తెలుగు పుస్తకం ఒక్కటి కూడా వుండేది కాదు. మన సంస్కృతి సంస్కృత భాషతో ముడిపడి వుంది. తెలుగు పుస్తకాలు మనింటిలోకి రాకూడదనే వారు. ప్రతి పిల్లవాడు క్రాఫు చేయించుకుని స్నేహితులతో కలిసి తిరగాలని ఉబలాటపడతాడు. పెద్దలు అందుకు అంగీకరించేవారు కాదు. చొక్కా తొడుక్కోవటానికి అంగీకరించేవారు కాదు. పిలక పెంచుకోవటం, జంధ్యం వ్రేలాడేసుకొని తిరగటం ఆచారంగా అభిప్రాయపడేవారు కుటుంబీకులు. ఇష్టం లేక పోయినా ఆ నిబంధనలకు తలొగ్గి ముందుకు సాగారు. వైదిక విద్య నభ్యసించాక, సాహిత్యాధ్యాయనంలో కాలు మోపారు. 13వ ఏటనే రచనా వ్యాసంగం ప్రారంభించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులకు లోనుకావటంతో ఆయుర్వేద మందులు తయారు చేసేవారు. 'గంధర్వ ఫార్మశీ' పేరున మందుల వ్యాపారం ప్రారంభించారు. 'ఆయుర్వేద ముక్తావళి' అనే గ్రంథాన్ని కూడా రాశారు. సంస్కృత భాషకు స్వస్తి పలికి తెలుగులోనే రచనా వ్యాసంగం కొనసాగించారు. గాంధీజీని, ఖద్దరును, హిందీని దూరంగా నెట్టారు. సంప్రదాయ కుటుంబం కావటం వల్ల ప్రాథమిక విద్య మొత్తం ఇంటిలోనే సాగింది. అటు తర్వాత తిరుపతి వేంకట కవులు, రామకృష్ణ కవుల వద్ద తన విద్యకు మెరుగులు దిద్దుకున్నారు. 1920లో రాయవరంలో కౌశిక్ ప్రెస్సు స్థాపించి, తన విధి విధానాల ప్రచారం కోసం 'ప్రభుద్ధాంధ్ర' అనే పత్రికను ప్రారంభించారు. తొలి యేడు పక్షపత్రికగా, రెండవ ఏట నుంచి మాసపత్రికగా వాడుక భాషలో రూపొందించి సుమారు తొమ్మిదేళ్ళు నడిపారు. బాల్యంలోనే మేనత్త కూతురు సీతతో వివాహం జరిగింది. వీరి కలం నుండి పలు అంశాలపై రచనలు వెలువడ్డాయి. 75కి పైగా కథలు రాశారు. ప్రణయం, సంఘ సంస్కారం, ప్రబోధం, కుటుంబ జీవితం, అపరాధ పరిశోధన, భాషా వివాదాత్మకం, అవహేళనాత్మకం, చారిత్రకం అనే అంశాలతో వీరి కథలు నిండి వుంటాయి. 'వీరపూడు', 'కలుపు మొక్కలు', 'గులాబీ అత్తరు', 'తాపీ మేస్త్రీ', 'శ్రీరామ దీక్షితులు బి.ఎ.', 'ఇలాంటి తువ్వాయి వస్తే', 'పుల్లంపేట జరీచీర', 'ఇల్లు పట్టెన వెధవ ఆడపడుచు', 'అన్నంత పనీ జరిగింది', 'కీలెరిగి వాత', 'గూడు కూలిన కొత్తరికం', 'అరికాళ్ళ మంటలు', 'కొత్త చూపు', 'గుర్రప్పందాలు', 'తల్లి ప్రాణం', 'కూతుళ్ళ తల్లి', 'బ్రాహ్మణాగ్రహం', 'కలం పోటు', 'మీగడ తరకలు' మొదలైనవి బహుళ ప్రజాదరణ పొందాయి. మీగడ తరకలు భారతి మాసపత్రికలో ప్రచురించబడింది. 'విజయనగర రాజుల కథలు' అనే పుస్తకం బాలురకు చరిత్రలోని నీతిని వివరించటానికి ఉద్దేశించబడిన సంపుటం. దీనిలో గోల్కొండ నవాబు కథలు, ఓరుగంటి రాజుల కథలు, చిత్తూరు రాజుల కథలు, ఢిల్లీ రాజుల కథలు పొందుపరచబడ్డాయి. వీరి మొదటి కథ "ఇరువురము ఒక చోటికే పోదాము" 1915లో ప్రచురితమైంది. ఇక నవలల విషయానికి వస్తే, 'మిథున రాగం', 'స్మశాన వాటిక', 'అనాథ బాలిక', 'రక్షా బంధం', 'నీల సుందరి', 'క్షీరసాగర మథనం', 'వడ్లగింజలు', ''ఆత్మబలి', 'రాజరాజు' మొదలైనవి గుర్తింపు పొందాయి. వీరి కలం నుండి నాటకాలు కూడా వెలువడ్డాయి. 'వారకాంత', 'ప్రేమపాశం', 'నిగళ బంధనం', 'రాజరాజు', 'కలం పోటు' (ఏకాంకి)లు. 'అత్త అల్లుడు', ' అలంకృతి', 'అభిసారిక', 'బాలిక-తాత', అనే ఖండకావ్యాలు బహుళంగా ఆకట్టుకున్నాయి. ఇకపోతే విమర్శనా గ్రంథాల్లో కూడా అందెవేసిన చెయ్యి అనిపించుకున్నారు. 'పాణిగ్రహీత', 'శ్రవణానంద శృంఖలం', 'గళహస్తిక' అనేవి ప్రజాదరణ పొందాయి.కథారచయితగా గుర్తింపు పొందిన శ్రీపాద నవల, నాటిక, కవిత, చరిత్రలు, పురాణేతిహాసాలు, శాస్త్రాలు లాంటి ప్రక్రియలన్నింటిలోనూ సిద్ధహస్తులనిపించుకున్నారు. వ్యాఖ్యానాలు రాశారు. అనువాదాలు చేశారు. 'కళాభివృద్ధినీ పరిషత్' ఏర్పాటు చేసి, సభలు నిర్వహించారు. సన్మానాలు చేశారు. నాటకాలు ఆడారు. వయొలిన్ నేర్చుకున్నారు. నిజాయితీ, నిబద్ధత, నిష్కర్షలు ఆయన సహజ గుణాలు. వీటన్నింటి కన్నా తెలుగుజాతి అన్నా, తెలుగు భాష అన్నా మక్కువ, మమకారాలు ఎక్కువ. వరకట్నం, అస్పృశ్యతలపై వారికి విముఖత. మాతృభాష పట్ల చిన్నచూపు పనికి రాదంటారు. తల్లి భాషను ప్రక్కకు పెట్టి వేరే భాషలో మాట్లాడేవారు తల్లిలేని బిడ్డతో సమానం అంటారు. నా తెలుగుపై నాకు నిషేధం ఏమిటి? అంటూ ప్రప్రథమంగా నన్నయ భారతం తెరిచి పఠించటం ప్రారంభించారు. అదే తెలుగు సాహిత్యానికి ఆయన్ని అంకితం చేసింది. ఆయన విద్యార్థి దశలో ఉన్నప్పుడే డెబ్బది ఏళ్ల వితంతువు శాస్త్రి చేత 'మదనలామరాజు కథలు' చదివించిందట. అదే తెలుగు పట్ల వారికి మమకారం పెరగటానికి కారణమైందట. "నేను ఆంధ్రుణ్ణి. నా పూర్వుల రక్తమే నన్ను నడిపిస్తోంది. భరత వర్గానికి నేను ప్రవర్తకుణ్ణి. ప్రపంచానికి నేను ఆదర్శ పురుషుణ్ణి అని చెప్పుకోగలగటమే న పరమావధి" అంటూ, "ఏ జాతి ఎదుట, ఏ సందర్భంలోనూ నా తెలుగుజాతి తీసిపోదు" అని ఉద్ఘాటించిన సుబ్రహ్మణ్యశాస్త్రి 1961 ఫిబ్రవరి 25న స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# అలుపెరుగని పోరాట యోధుడు గౌతు లచ్చన్న



భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సరాద్ర్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది.గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 - ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929-30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలనలంకరించారు.ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా-లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయారైనారు.1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు.1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు.1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చా రు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రి ల్ 19 న కన్ను మూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# విలనిజానికో చిరునామా..

# నాగభూషణం

విలన్ చెప్పే డైలాగులకు కూడా క్లాప్స్ కొట్టించిన ఘనుడాయన...కన్నింగ్ విలనిజానికి నిలువెత్తు తెరరూపం ఆయన...విలనిజంలో కూడా కామెడీ పంచ్ లకు చిరునామా ఆయన...నాటక రంగంలో జీవించి వెండి తెరలో తన సత్తా చూపించిన అద్భుత నటుడాయన...ఆయనే నాగభూ షణం... విలనిజానికి నట భూషణంగా ఖ్యాతికెక్కిన నాగభూషణం ఒకప్పుడు తెలుగు సినిమాను ఏలిన గొప్ప నటుడు. విలన్ చెప్పే డైలాగులకు కూడా క్లాప్స్ కొట్టించిన ఈ మహానటుడు రక్తకన్నీరు నాగభూషణంగా సుపరిచితుడు. దీనికి ఆయన రక్త కన్నీరు నాటకంలో తన పాత్రను రక్తి కట్టించడమే.. అందుకే నాగభూషణం అంటే ఎవరైనా గుర్తు పడతారో లేదో కానీ, రక్తకన్నీరు నాగభూషణం అంటే గుర్తుపట్టే స్థాయికి ఎదిగిన మహానటుడాయన. నిజానికి నాగభూషణం సినిమాలకొచ్చిన కాలానికి విలన్లు లేరని కాదు... ఎస్వీఆర్ ప్రతినాయక పాత్రల్లో అద్భుత నటనే కనబర్చారు. ఆయనతో పాటు ఆర్. నాగేశ్వరరావు, రాజనాల, సత్యనారాయణలు కూడా విలన్ల రేసులో ఉండేవారు. అయితే వారంతా కథానాయకులతో కుస్తీలు పట్టి, కత్తియుద్ధాలు చేసి బలపరాక్రమాలు చూపే విలన్లుగా పేరు తెచ్చుకున్నారు. నాగభూషణం మాత్రం అందుకు విభిన్నం. తన నటనతో మాయచేసే మాయావిగా ,విలనిజానికే ఓ కొత్త పంథా తీసుకొచ్చారు. నాగభూషణం పూర్తి పేరు చక్రవర్తుల నాగభూషణం . ప్రకాశం జిల్లా అనకర్లపూడిలో ఏప్రిల్ 19న జన్మించారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. ఆ తరువాత ఆయన చదువు సాగ లేదు. ఆసక్తి లేక కాదు.. ఆర్థికంగా బలంగాలేక. దాంతో ఆయన ఉద్యోగాన్వేషణ మొదలుపెట్టి , చివరికి సెంట్రల్ కమర్షియల్ సూపరిడెంట్ కార్యాలయంలో ఉద్యోగం సంపాదించారు. నెలకు 25 రూపాయల జీతం. ఆ జీతం తోనే మద్రాసుకు మకాం మార్చారు. 1941లో సుబ్బరత్నంతో ఆయనకు వివాహం జరిగింది. ఆమె అకాల మరణంతో శశిరేఖను మారు వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు-ఇద్దరు కుమార్తెలు సంతానం. హీరోను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించడంలో ఆరితేరినవాడు నాగభూషణం. ఆ కాలంలో అందరిలాగే నాగభూషణం కూడా తొలుత స్టేజీ ఎక్కి.. అందరి నటుల్లాగానే చప్పట్లనే జీతభత్యాలుగా భావించి.. వాటికి మైమరిచారు. ఆ తరువాత వెండితెరకు మీదకు వచ్చి విలనిజంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్ ని సాధించారు. కన్నింగ్ విలనిజానికి నిలువెత్తు తెరరూపం నాగభూషణం. ఎలాంటి ఆవేశకావేశాలను పెద్దగా కురిపించకుండానే సన్నివేశంలో కావలసినంత విలనిజం నింపగల చాతుర్యం నాగభూషణం సొంతం. భక్తి- ముక్తి- రక్తి... కాదేది విలనిజానికనర్హం అన్నదే ధ్యేయంగా నటించిన మహానటుడాయన. మద్రాసు చేరే వరకు ఆయనకు నాటకాల గురించి అస్సలు తెలియదు. జి.వరలక్ష్మి, మిక్కిలినేని ఆయనలోని నటుడ్ని మేల్కొలిపారు. చిన్నప్పటి నుంచీ వామపక్షభావజాలానికి ఆకర్షితుడవుతూ వచ్చారు. జి.వరలక్ష్మి, మిక్కిలినేని తో కలిసి ఆత్రేయ రాసిన భయం, కప్పలు వంటి నాటకాల్లో విరివిగా నటించారాయన. అలా నాగభూషణం-నటజీవితానికి బీజం పడింది. నాగభూషణంలోని నిజమైన నటుడ్ని వెలికి తీసింది మద్రాస్ నాటక రంగమే. ఆనాటికే ఎమ్మార్ రాధా, మనోహర్ వంటి ప్రయోక్తలు తమిళనాటకాలను అదరగొట్టేస్తున్నారు. అదే నాగభూషణం జీవితాన్ని మలుపు తిప్పింది. వారాడిన రక్తకన్నీర్ నాటకం.. ఆనాడు పెద్ద స్టేజ్ ప్లే సెన్సేషన్. ఆ రక్తకన్నీరు నాటకాన్నే తెలుగులో ఆడి తన ఆ నాటకంపేరునే తన ఇంటి పేరుగా చేసుకున్న గొప్ప నటుడాయన. రక్తకన్నీరు నాటకం ఇచ్చిన గ్లామర్ ఆయనకు సినిమా వేషలకు బాగా ఉపయోగ పడింది. అనాటి నుంచి నాగభూషణం... ప్రతినాయక పాత్రలకు జీవం పోశారు.



ఆ పాత్రలకు నిజంగానే భూషణంగా మారారు. పల్లెటూరు చిత్రంలో ఆయన చేసిన చిన్న వేషం , పెంకిపెళ్లాంలో వేసిన తాగుబోతు వేషం, అమరసందేశంలో వేసిన విలన్ వేషం ఆయనకు మంచి పేరు తెచ్చాయి. సినిమాల్లో ఎన్ని వేషాలు వేస్తున్నా నాటకాలను ఆయనేనాడు విడిచి పెట్టలేదు. 19 57లో వచ్చిన ఏదినిజం చిత్రంలో ఆయన మొదటిసారిగా కథానాయకుడి పాత్ర చేశారు. కథానాయకుడి పాత్ర వేయడం ఆయన కల. ఆ కల ఈ చిత్రం ద్వారా నెరవేరినప్పటికీ, ఆశించినంత పేరు ఆయనకు రాలేదు. ఈ క్రమంలో కొన్నాళ్ళు అతనికి వేషాలు ఇవ్వడానికి నిర్మాతలు జంకారు. ఇలాంటి పరిస్థితుల్లో 1960లో సుందర్ లాల్ నహతా, డూండీలు శభాష్ రాజా చిత్రంలో నాగభూషణానికి మంచి వేషం ఇచ్చారు. ఆ చిత్రం ఆయన సినిమా జీవితాన్ని తిరిగి మలుపు తిప్పింది. ఆ మరుసటి సంవత్సరం వచ్చిన మూగమనసులు సినిమా నాగభూషణానికి వెండితెరమీద ప్రత్యేక స్థానాన్ని కట్టబెట్టింది. అలాగే ఎన్టీరామారావుతో ఆయకున్న అనుబంధం వల్ల ఎన్టీఆర్ తన స్వంత సినిమాలైన ఉమ్మడికుటుంబం, వరకట్నం, తల్లాపెళ్లామా, కోడలుదిద్దిన కాపురం, ఇలా అన్ని చిత్రాల్లోనూ నాగభూషణంకు వేషాలు ఇచ్చారు. అటు తరువాత బ్రహ్మచారి , బాలరాజుకథ చిత్రాలలోని పాత్రలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఇలా ఇదీ అదని కాకుండా ఆయన నటించిన ప్రతి చిత్రంలోనూ నాగభూషణం ఓ నటభూషణమై మెరిసారు. ఇలా వేషాలతో బిజీగా ఉన్నపుడే ఆయన చూపు మళ్ళీ హీరో పాత్రలపై మరలింది. దాంతో ఆయన నాటకాలరాయుడు సినిమాకు జీవం పోశారు. మరోమారు తనలోని కథానాయకుడికి పదును పెట్టారు. నాటకాలరాయుడు చిత్రానికి మాతృక హిందీ చిత్రం అల్ బేలా. ఆ తరువాత ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధం రీత్యా ఒకే కుటుంబం సినిమా తీసారాయన. ఆ చిత్రం విజయం సాధించింది. అనంతరం ఆయన వాసిరెడ్డి సీతాదేవి రాసిన సమత నవలను ప్రజానాయకుడు పేరుతో సినిమాగా తీసారు. అది అనేక సెన్సార్ కట్లకు గురికావడంతో పాత సెంటిమెంటే రిపీటయ్యింది. సరిగ్గా ఆడలేదా చిత్రం. ఆనక భాగస్తులు వంటి ఒకటి రెండు చిత్రాలు తీసినా అవి పెద్దగా ప్రజాదరణ పొందలేదు. 1974లో వచ్చిన ముత్యాల ముగ్గు నాగభూషణం విలనిజానికి బ్రేకులు వేసిందని చెప్పాలి. నైటుకు-నైటు స్టారయిన రావుగోపాలరావు నాగభూషణాన్ని వెనక్కు నెట్టాడు. ఆ తర్వాత వచ్చిన అడవి రాముడులో చరిత్ర అడక్కు చెప్పింది చెయ్ వంటి డైలాగులతో మాంచి ఊపు మీదున్నట్టు అనిపించినా... వర్కవుట్ అవలేదు. కృష్ణ నటించిన నెంబర్ వన్ నాగభూషణం ఆఖరు సినిమా. సాంగ్స్ అండ్ డ్రామా కమిటీలో సలహాసంఘ సభ్యునిగా, సినీ కళాకారుల సంక్షేమనిధి ఏర్పాటు చేసిన వ్యక్తిగా ఆయనకు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు వుంది. ఎన్ని సినిమాలు చేసినా... నాగభూషణం రక్తకన్నీరు దేశవ్యాప్తంగా ప్రదర్శించబ డుతూ 25ఏళ్ల పాటూ మూడు వందల మంది కళాకారులకు అన్నం పెట్టిం ది. ఇది నిజంగా నాగభూషణం గొప్పతనానికి నిదర్శనం. ఇలా రెండు దశా బ్దాల పాటు ఉజ్వలంగా తెలుగు తెరమీద ప్రకాశించిన నాగభూషణం సృష్టించిన ఒరవడి తరువాత రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, కోట శ్రీనివాసరావు ద్వారా కొనసాగింది.అటు సినిమాల్లోనూ, ఇటు రంగస్థలం మీదా ఏకకాలంలో 'బిజీస్టార్' అనిపించుకున్న ఏకైక నటుడుగా గుర్తింపు పొందిన నాగభూషణం ప్రతిభకు నిదర్శనంగా ఆయనను అనేక అవార్డులు, సత్కారాలు వరించాయి. . అలాగే ప్రముఖ నటీమణులు వాణీశ్రీ, శారద మొదట్లో ఆయన నాటక బృందంలో వేషాలు వేయడం విశేషం. విలయిజానికే ఓ డిఫరెంట్ టచ్ ఇచ్చిన ఆయన మే 5, 1995లో తుది శ్వాస విడిచారు. తెలుగు చిత్ర సీమపై నాగభూషణం లేని లోటు తీర్చలేనిది. అయితే తెలుగు చిత్రా లలో ప్రతినాయక పాత్రలు ఉనంత వరకూ నాగభూషణం బతికే ఉంటారు. ఆయన ప్రతిభకు అదే సంకేతం.

దాసరి దుర్గాప్రసాద్

# అంగరంగ వైభవంగా సుజనా నామినేషన్



## భారీర్యాలీలో పాల్గొన్న కేశినేని చిన్ని, వంగవీటి రాధాకృష్ణ

**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గురువారం నామినేషన్ వేశారు. చిట్టినగర్ నుంచి అంగరంగ వైభవంగా భారీర్యాలీ నిర్వహించారు. తొలుత చిట్టినగర్ కొత్త అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ ర్యాలీలో విజయవాడ తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని),మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా , టిడిపి నాయ కులు చెన్నుపాటి శ్రీనివాస్, ఎంఎస్. బేగ్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బాడిత శంకర్, రజిని,తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమని, పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే బెస్ట్‌గా నిలుపుతానని చెప్పారు. నియోజకవర్గ కొండ ప్రాంత ప్రజల కష్టసుఖాలు దగ్గరనుంచి చూశానని వారి సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు.

వైసీపీ ఐదేళ్ల పాలల్లో నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారన్నారు. కుల మతాలకు అతీతంగా సమర్ధ లక్షణాలున్న నాయకుడిని ఎన్నుకోవాలని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎన్డీఏ కూటమిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు.డబల్ ఇంజన్ సర్కార్ తో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటేయాలని సూచించారు.

మాటల మనిషిని కాదని చేతల్లో చేసి చూపిస్తానని పశ్చిమ ప్రజలు ఆశీర్వదించాలని కోరా రు. టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ మాట్లాడుతు విజయ వాడ ఎంపీ స్థానంలోనూ ,దీని పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ సీట్లను గెలిచి చంద్రబాబుకి కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కొండపల్లిలో ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించిన తెదేపా అభ్యర్థి కేపీ



**మైలవరం, ఏప్రిల్ 18: (ఆంధ్రపత్రిక) :** మైలవరం నియోజకవర్గ తేదేపా అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ఉదయం కొండపల్లి ఏ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి కేపీకి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు వీర తిలకం దిద్దారు. మైలవరం నియోజకవర్గంలో తిరుగులేని విజయంతో వర్ధిల్లాలని మహిళలు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తనతోపాటు విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)కి కూడా తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించి పొందుపరిచిన కరపత్రాలను ప్రతి ఇంటిలో తన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆధికారంలోకి రావలసిన ఆవశ్యకత గురించి వివరించారు. మీ ఆశీస్సులు, దీవెనలు తప్పనిసరిగా తనకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో సుజనా ర్యాలీలో పాల్గొన్న

# 48వ డివిజన్ టిడిపి శ్రేణులు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి వై.సుజనా చౌదరి నామినేషన్ ర్యాలీలో తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో వందలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం, జనసేన బలపరిచిన కూటమి కూటమి బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ర్యాలీనీ తమ వంతుగా జయప్రదం చేయాలని పేరా బత్తుల రమణ చేసిన ప్రయత్నాల్లో భాగంగా ఈ ర్యాలీలో 48వ డివిజన్ నుంచి వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల ఆధ్వర్యంలో తామంతా బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేగా సుజనా చౌదరి అఖండ విజయం సాధిస్తారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు గెలుపొంది చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పిళ్ళా బంగారయ్య, మద్దినేని చెంచయ్య, భోగవల్లి నాగబాబు, సగురుపిళ్ల రమేష్ ,ఉప్పాడి రాము, ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె నాగూర్, ఈది పార్వతి, పొన్నాడ రాము, రాయన రాజా , పేరా బత్తుల వీరకుమార్, ఎస్.కె.కాజా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం గురువారం సాయంత్రం పురవీధుల్లో వైభవంగా జరిగింది. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న దివ్య రథంపై శ్రీ సీతారాములవారు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నగరంలో రథంపై ఊరేగారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దివ్య రథం పై ఊరేగుతున్న శ్రీ సీతారాములను కనులారా వీక్షించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లాశ్రీనివాసరావు, కమిటీ మాజీ అధ్యక్షులు పోతిన బేసికంతేశ్వరుడు తదితర కమిటీ సభ్యులు రథోత్సవం ను పర్యవేక్షించారు. రథోత్సవంను కనులారా చూసేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందజేశారు. కళ్యాణోత్సవంలో దుక్క మురళీధర్, వెంకటి దంపతులచే కళ్యాణోత్సవం తలంబ్రాలు అందించారు. శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు అన్న ప్రసాద వితరణ, అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి పవళింపు సేవ జరగనుందనీ దేవస్థానం కమిటీ వారు తెలియజేశారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల ముంగిటకు వెళ్తున్న "సారధి"

### పుట్టినరోజును అభిమానుల మధ్య జరుపుకున్న కూటమి అభ్యర్థి

### సారధిని గజమాలతో సత్కరించిన పార్టీ అభిమానులు

**ఆగిరిపల్లి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం గ్రామ ప్రజలు సారధికి గజమాలలతో, జేజేలు కొడుతూ ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సారధి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే సహకారం అవుతుందని తెలిపారు.





సారధి పుట్టినరోజు సందర్భంగా నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు దగ్గర వెలసీయున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి బాబూరావు, పామర్తి నరసింహారావు, గోళ్ళ రాజు, మడుపల్లి గోపాల కృష్ణ కుమార్, ఖాదర్ బాషా, బుల్లి, మరియు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు .అనంతరం అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం గ్రామాలలో ప్రజలు సారధి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, మహిళలకు సారధి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# స్వతంత్ర అభ్యర్థిగా ఎక్కడి నుండైనా పోటీచేస్తా..



**నూజివీడు ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** నూజివీడులోనైనా మరెక్కడైనా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలవగల సత్తా తనకు ఉందని మాజీ శాసనసభ్యులు నూజివీడు స్వతంత్ర అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు నూజివీడు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు ముద్దరబోయిన భారీ జన సందోహం మధ్య నూజివీడు ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో 10 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనకు పార్టీ టికెట్లు నిరాకరించిందన్నారు ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాను సిద్ధపడిన క్రమంలో తనపై ఆరోపణలు చేస్తున్న ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొలుసు ప్రార్ధసారథి ఒక్కటే సవాల్ విసురుతున్నానని నూజివీడులో అయినా లేక పెనమలూరులో అయినా రాష్ట్రంలో మరెక్కడైన తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నానని అదే విధంగా సారధి కూడా పోటీ చేస్తే చేసి తనకన్నా ఒక్క ఓటు ఎక్కువ తెచ్చుకుంటే తాను రాజకీయాలను తప్పుకుంటానని అదే పని సారథి చేయగలడా అంటూ సవాల్ విసిరారు ఇక నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సినవి ఎన్నో ఉన్నాయన్నారు ప్రధానంగా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం యువత తరలిపోతున్నారన్నారు అలా కాకుండా రాష్ట్రంలోనే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పన ఉండాలని తాను నూజివీడు శాసనసభ్యునిగా ఎన్నికయ్యాక నూజివీడులో ఇండస్ట్రియల్ కెరడార్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు అదేవిధంగా నూజివీడులో తాగునీటి సమస్య పరిష్కారంతోపాటు రహదారుల విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల రింగ్ రోడ్ ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తానన్నారు నూజివీడులో భారీ ర్యాలీ స్వతంత్ర అభ్యర్థిగా నూజివీడు నియోజకవర్గం నుండి బరిలోకి దిగుతున్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తన కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి తరలి వెళ్లారు ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని రహదారులు అన్ని ముద్దరబోయిన అభిమానులతోకుమారుడు ముద్దరబోయిన శ్రీనివాస్ భార్య,వెంకట రాధిక లతో కలసి ముద్దరబోయిన నామినేషన్ వేసేందుకు వెళ్లారు ఈ కార్యక్రమంలో అభిమానులు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

# అనుమతి ఉండాల్సిందే..

### మే నెల 12 13 తేదీల్లో ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి పోలింగ్ రోజున పోలింగ్‌కి ముందు రోజున అంటే మే నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎం సి ఎం సి అనుమతి లేకు ండా ఎలాంటి రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికా రి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటన లో తెలిపారు.ప్రింట్ మీడియాలో ప్రచురిత మైన అభ్యంతరకరమైన మరియు తప్పుదోవ పట్టించే ప్రకటనల ఉదంతాలు గతంలో ఎన్నికల కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. ఇలాంటి ప్రకటనలు ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తాయని, కావున అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు మరియు ఎలాంటి ఆవేశపూరితమైన, తప్పుదారి పట్టించే లేదా విచిత్రమైన ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, రాజ్యాంగంలోని 324వ అధికరణంలోని అధికారాలను మరియు దీనికి వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను వినియోగించు కుంటూ ఎన్నికల కమిషన్ రాజకీయ ప్రకటనల ధిక్కరణలు ముందస్తుగా ధృవీకరించబడితే తప్ప, ఏ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి లేదా ఏదైనా ఇతర వ్యక్తుల సంస్థ పోలింగ్ రోజున మరియు పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియాలో ప్రకటనలను ప్రచురించకూడదని ఎన్నికల సంఘం సూచించిందని అన్నారు. దరఖాస్తుదారులు రాజకీయ ప్రకటనల ప్రచురణ తేదీకి రెండు రోజుల ముందు జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మైలవరం స్వతంత్ర అభ్యర్థిగా

# మొదటి నామినేషన్ దాఖలు చేసిన వల్లభనేని నాని




**మైలవరం, ఏప్రిల్ 18: (ఆంధ్రపత్రిక) :** మైలవరం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా ఇబ్రహీంపట్నానికి చెందిన వల్లభనేని నాగ పవన్ కుమార్ అలియాస్ నాని గురువారం మొట్టమొదటి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాన్ని మైలవరం రిటర్నింగ్ అధికారి పి.సంపత్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన తరు వాత ఇవి మూడవ సారి జరుగుతున్న ఎన్నికలని, రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో మైలవరంలో గెలిచిన అభ్యర్థులు అధికార పార్టీల్లో ఉన్నారని, అయినా మైలవరంలో అభివృద్ధి శూన్యమన్నారు. నేటి వరకు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా తీసుకురాలేకపోయారని విమర్శించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేక హెూదా నినాదం ఎన్నికల సమయంలో మాత్రమే మాట్లాడుతున్నారని ఆరోపించారు. కనుక మైలవరం నియోజకవర్గ ప్రజలు ఈసారి ఎన్నికల్లో రాజకీయ పార్టీలను మరియు గుర్తులను చూసి కాకుండా స్వతంత్ర అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి మాటల్లో కాకుండా, చేతల్లో చూపిస్తానని తెలిపారు. వల్లభనేని నేని 2019 ఎన్నికల్లో కూడా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలవడం గమనార్హం.

# చంద్రబాబుతోనే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం

## ఎన్నికల ప్రచారంలో కొలికపూడి శ్రీనివాస్

**తిరువూరు ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక) :** తిరువూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి కూలికపూడి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని ఓటర్లను తిప్పుకునేందుకు శ్రమిస్తూ, సభలు, సమావేశాలు, రోడ్ షోలు, ఏర్పాటుచేసి ప్రజలతో మమేకమౌతున్నారు. విస్సన్నపేట పట్టణంలో గురువారం మండుట ఎండను సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు. ఇంటింటా తిరుగుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లోఅభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విసన్నపేట టౌన్ లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను, కూటమి అధికారంలోకి వచ్చాక తిరువూరు నియోజకవర్గంలో చేపట్టబోయే పనులను ప్రజలకు నేరుగా వివరించారు. సూపర్ సెక్స్ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు.సైకిల్ గుర్తు పైన ఓటు వేసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)నిఅలాగే తిరువూరు నియోజవర్గ



ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఈకార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# సారధి పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానం



**నూజివీడు ఏప్రిల్ 18: (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గ జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి 59వ జన్మదినం సందర్భంగా నూజివీడు పట్టణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. నూజివీడు పోతురెడ్డిపల్లి రోడ్డులో గల షిరిడి సాయి బాబా ఆలయంలో, నూజివీడు మండలం తుక్కులూరు జేబీఎల్ వృద్ధాశ్రమంలో, నూజివీడు పట్టణంలోని స్నేహా రైట్స్ లో సారధి తనయుడు నితిన్ కృష్ణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో సారధి పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి గెలుపును వారు ఆకాంక్షించారు.

# అట్టహాసంగా రామిరెడ్డి నామినేషన్ దాకలు
## తరలి వచ్చిన కార్యకర్తలు...



**కావలి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** సిట్టింగ్ శాసనసభ్యులు కావలి వై సి పి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి గురువారం నామినేషన్ దాకలు చేసారు. తోలుత కావలి పట్టణ దేవత శ్రీ కలుగోలమ్మ శంబవి దేవస్థానంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మితో పాటు నియోజకవర్గ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావ్, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని బోగోలు, దగదర్తి, అల్లూరు, కావలి నుండి తరలివచ్చిన వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీతో ఆర్ డి ఓ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కావలి ఆర్ డి ఓ శీనా నాయక్ కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాకలు చేసినారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

### నామినేషన్ దాఖలు చేసిన
# వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
### కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి




**నెల్లూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి, భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో నిరాడంబరంగా కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె తహసీల్దార్ కార్యాలయ బయట మీడియాతో మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మరో వైపు అంతకు ముందు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైసీపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కూడా ఇవాళే నామినేషన్ దాఖలు చేస్తుండటంతో ఆయన మద్దతు దారులు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న టిడిపి కార్యకర్తలకు, వైసీపి కార్యకర్తలకు కొద్ది సేపు వాగ్వాదం చోటుచేసుకోగా పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాల వారిని అక్కడి నుండి చెదరగొట్టారు.

### నూతన డివైఈవోకి శుభాకాంక్షలు
## తెలిపిన కృష్ణా జిల్లా పిఆర్టియు శాఖ



**మచిలీపట్నం ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** బందర్ డివిజన్ నూతన డివైఈవో సింగ్ కు కృష్ణా జిల్లా పిఆర్టియు శాఖ శుభాకాంక్షలు తెలిపింది. వీరు ప్రస్తుతం గూడూరు మండల ఎంఈఓ 1 గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి బందరు డివిజన్ డివైఈవో గా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. పిఆర్టియు శాఖ పక్షాన అభినందించిన వారిలో కృష్ణాజిల్లా అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు, పాషా, ఈశ్వర రావు, రాజు తదితరులు ఉన్నారు.

### వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రంలో విధ్వంసక
# పరిపాలన సాగుతుంది
### కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** తిరువూరు పట్టణంలోని 11వ వార్డు మధిర రోడ్డు ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న ఎన్డీయే కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు గురువారం మేరీ మాత విగ్రహం దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరువూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఎల్ఈడి లైట్లు తెలుగుదేశం ప్రభుత్వం లోనే ఏర్పాటు చేశారన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రంలో విధ్వంసక పరిపాలన సాగిస్తున్నారన్నారు ఈరాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలనికొలికపూడి శ్రీనివాస రావు పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలుపుతూ సైకిల్ గుర్తు పైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మళ్లీ ఎన్నికలు సమీపించినందున ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు అభివృద్ధి కావాలో అరాచకం కావాలో కూల్చేవాళ్ళు కావాలో నిర్మించే వాళ్లు కావాలో స్వర్ణ యుగం కావాలో చీకటి రాజ్యం కావాలో ప్రజలు తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు సైకో పోవాలి సైకిల్ రావాలి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### వాహన తనిఖీలు చేపట్టిన
## బేస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ బి.నరసింహారావు



**బేస్తవారిపేట ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** బేస్తవారిపేట మండలంలోని పందిళ్ళపల్లి టోల్ గేట్ వద్ద బేస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ బి.నరసింహారావు వాహన తనిఖీలు చేపట్టారు వాహనాలలో డబ్బు బంగారం ఇతర ఖరీదైన వస్తువులకు సరైన ఆధారాలు లేని పక్షాన వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## యేదుపాటి ఆధ్వర్యంలో ర్యాలీకి తెలుగు తమ్ముళ్లు



**విజయవాడ పశ్చిమ, ఏప్రి ల్ 18, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బలపరిచిన విజయ వాడ పశ్చిమ నియోజకవ ర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సుజన చౌదరికి మద్దతుగా 41, 42 డివిజన్ల కస్టర్ ఇంచార్జి యేదుపాటి రామయ్య ఆధ్వ ర్యంలో భారీగా తెలుగు తమ్ముళ్లు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు.

### సామాన్యుడే కాదు.. సమస్యలపై
# పోరాడే సమర్థుడు కూడా..!!
### సర్నాలకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు, పలువురు నేతలు



**మైలవరం, ఏప్రిల్ 18: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సామాన్యుడే కాదని, సమస్యలపై పోరాడే సమర్థుడు కూడా అని మైలవరం మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు పేర్కొన్నారు. సర్నాల తిరుపతిరావుకు సంఘీభావం ప్రకటిస్తూ గురువారం సాయంత్రం జి కొండూరు మండలం కుంటముక్కలలో ఆయన ఇంటి వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు, పలువురు నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. మైలవరం నియోజకవర్గంలో గడచిన రెండు దశాబ్దాలుగా స్థానికేతర్లే పాలన సాగించి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించారని ఎటువంటి అభివృద్ధి జరగలేదని స్థానికులకే అసెంబ్లీ సీట్లు ఇస్తే సమస్యలపై అవగాహన, నియోజకవర్గం అభివృద్ధిపై కట్టుబడి పని చేసే అవకాశం ఉంటుందని తాను ఎంతోకాలంగా వాదిస్తున్నానని, తన కోరిక ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ద్వారా నెరవేరబోతుందని జ్యేష్ఠ రమేష్ బాబు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థానికుడు అతి సామాన్యుడైన సర్నాల తిరుపతిరావుకు మైలవరం సీటు ఇచ్చి ఒక గొప్ప రాజకీయ విప్లవానికి తెరతీసారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మైలవరం నియోజకవర్గంలోని ఓటర్లు అందరూ వర్గాలు, కులాలు, మతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఏకతాటిపై పనిచేసి సర్నాల తిరుపతిరావును గెలిపించుకోవడం ద్వారా అతి సామాన్యుడు సైతం చట్టసభలలో అడుగుపెట్టే నూతన వరవడికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోనే మైలవరం నియోజకవరాగాన్ని ఆదర్శవంతంగా నిలపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు అగ్రవర్ణ పెత్తందారులకే పరిమితమైన చట్టసభలలో పదవులు తాజాగా జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ప్రకారం అతి సామాన్యులకు కూడా చట్టసభలలో స్థానం కల్పించే విధంగా సర్నాల తిరుపతిరావును గెలిపించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాక డబ్బులు తీసుకొని ఓట్లు వేసే సంస్కృతికి భిన్నంగా ఓటేసి అభ్యర్థికే నోటు ఇచ్చే విధంగా కొత్త సంస్కృతికి ఈ ఎన్నికల ద్వారా తెరతీయబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటు వేయడంతో పాటు ఒక సామాన్యుడికి ఆర్థికంగా చేయూతనందించి అసెంబ్లీకి పంపించడం ద్వారా అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటూ మన సమస్యలపై పోరాటం చేసే అవకాశం అభ్యర్థికి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసి నోటు ఇచ్చే నూతన పద్ధతిని తన ఇంటి నుండే ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మైలవరం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ స్థానికుడనైన తనకు నియోజకవర్గంలో సమస్యలపై అవగాహన ఉందని, తనకు మద్దతు ఇవ్వటం ద్వారా రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి సహకారంతో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడడమే తప్ప ఊసరవెల్లి రాజకీయాలు తనకు తెలియదని, అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించి ఆ డబ్బుతో సీట్లు కొనుగోలు చేసి, అక్రమంగా గెలిచి, మళ్ళీ అక్రమంగా సంపాదించేందుకు తాను సిద్ధంగా లేనని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను ఉద్దేశించి పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి వరకు వైసిపిలో ఎమ్మెల్యేగా ఉండి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పి నేడు పార్టీ ఫిరాయించి అభివృద్ధి జరగలేదని పేర్కొనటం వసంత కృష్ణ ప్రసాద్ కి చెల్లిందన్నారు. మరో పరిశీలకులు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న, జరిగిన పరిణామాలన్నీ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి తిరుపతిరావుకు ఓట్లేసి గెలిపించడం ద్వారా జగనన్నను మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ గంగాధరరావు, పామర్తి వెంకటనారాయణ, బాబు, వేములకొండ సాంబయ్య, పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, చామల సీతారామిరెడ్డి, జేష్ఠ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలో..? అరాచకం కావాలో..? తేల్చుకోండి.

*మైలవరం నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్*
*పేదల సంక్షేమమే ఎమ్మెల్యే వసంత లక్ష్యం*
*సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి*
*ఎమ్మెల్యే సతీమణి వసంత శిరీష విస్తృత ప్రచారం*
*జి.కొండూరు గ్రామంలో పర్యటించిన వసంత శిరీష*



**మైలవరం, జి.కొండూరు, ఏప్రిల్ 18: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అండగా ఉన్నారని, పేదల సంక్షేమమే ఎమ్మెల్యే వసంత ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కేపీ సతీమణి వసంత శిరీష పేర్కొన్నారు. జనసేన, బీజేపీలు బలపర్చిన మైలవరం నియోజకవర్గ తేదేపా అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాదు కి, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)కి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా వసంత శిరీష గురువారం రాత్రి జి.కొండూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. జి.కొండూరులో నాగేంద్ర స్వామి వారి ఆలయంలో పుట్ట సమీపంలో ఉన్న శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వసంత శిరీష కామెంట్స్ మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రజలకు అండగా ఉండి ఏ సమస్య వచ్చినా వెంటనే అక్కడ ప్రత్యక్షమయ్యేవారని చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేద ప్రజలకు అండగా ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపించినందున.. ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. అభివృద్ధి కావాలో..? అరాచకం కావాలో..? కూల్చేవాళ్లు కావాలో.. నిర్మించే వాళ్లు కావాలో..? స్వర్ణయుగం కావాలో.. చీకటి రాజ్యం కావాలో..? ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మహాకూటమి ఏర్పడేందుకు పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ఆయన ఆకాంక్షలు నెరవేర్చాలని, అభివృద్ధితో కూడిన సంక్షేమానికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

### సంక్షేమ ప్రభుత్వానికి
# పట్టం కట్టడం ఖాయం



**ఆత్మకూరు, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమంతో ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ఓట్లు అడిగేందుకు వెళ్తున్న మాకు విశేష స్పందన లభిస్తోందని, రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సతీమణి సునంద, కుమార్తె నేహాలతో కలసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో ప్రజలకు వారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలను అందచేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మేకపాటి మణిమంజరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దగ్గర నుంచి ప్రతి శాసనసభ్యుడు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందచేశారని, ఆత్మకూరు నియోజకవర్గంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, ఎమ్మెల్యేగా విక్రమ్ రెడ్డిలు స్వంత నిధులతో కూడా అభివృద్ధి చేశారని వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరిని కలిసేందుకు మేమంతా సిద్ధం అనే పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తుంటే విజయవాడలో ఆయనపై రాళ్లదాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రతిపక్షాలు ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే కానీ ఇలాంటి దాడులకు పాల్పడడం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో 175కు 175 స్థానాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు, 25 ఎంపీ అభ్యర్థులు తప్పక విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి సతీమణి సునందా రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తమకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులుగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని పేర్కొన్నారు.

## వైసీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** మండలం పల్లవోలు, గ్రామమంలో వైసీపీ నాయకులు, రైతు విభా గం జిల్లా కార్యదర్శి గంగినేని రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూపేదల అభివృద్దే ధ్యేయంగా పాలన సాగించిందన్నారు. చదుకునే విద్యార్థులకు విద్యాదీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన, నాడు నేడు క్రింద పాఠశాలనుసుందరంగా తీర్చి దిద్ది కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యను అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయ సాయిరెడ్డి లకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, సేవాదల్ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి షేక్ మౌలాలి, వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్, నాయకులు గంగినేని శ్రీనివాసులునాయుడు, ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి, పెదనరసింహులు, రత్నయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో బొజ్జల నామినేషన్
### కనివిని ఎరుగని రీతిలో సాగిన బొజ్జల నామినేషన్ ప్రక్రియ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** శ్రీకాళహస్తిలో టిడిపి, జనసేన ,బిజెపి ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ పండగ వాతావరణం మధ్య కొనసాగింది. శ్రీకాళహస్తి మండలంలోని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వగ్రామం ఊరందూరులో ముందుగా స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సమాధిని సందర్శించి అక్కడ నుంచి మొదలైన నామినేషన్ ర్యాలీ పట్టణంలోని నాలుగు వీధులు తిరిగి ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని శ్రీకాళహస్తి మండలం, రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల నుండి పార్టీ కార్యకర్తలు ,నాయకులు అధిక సంఖ్యలో తరలించారు. ర్యాలీ చివరివరకు అభిమానులు ఎండను సైతం లెక్కచేయకుండా తరలి వచ్చారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తమ సతీమణి బొజ్జల రిషిత రెడ్డిలు ఆలయంలోప్రత్యేక పూజలు కూడా చేసుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకాళహస్తి ఆర్డిఓ శివ శంకర్ రెడ్డి కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేసినారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వరప్రసాద్, పులివర్తి నాని, నరసింహ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, దసరాచారి, జనసేన నాయకులు కొట్టేసాయి, అధిక సంఖ్యలో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి ఎండలు తస్మాత్ జాగ్రత్త..!
### డాక్టర్ పి.పృథ్వీరాజ్



**బేస్తవారిపేట ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బేస్తవారిపేట మండల వైద్యాధికారి డాక్టర్ పి. పృథ్వీరాజ్ అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో వచ్చే వ్యాధులు, లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి బేస్తవారం మీడియాకు వివరించారు వేసవిలో సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుందన్నారు. దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయన్నారు. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నిరసించి జ్వరము, వాంతులు, విరోచనాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాలన్నారు. బట్టలు వదులు చేసి చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలని, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్దులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలన్నారు. ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్ ను తయారు చేసుకొని నీరసంగా ఉన్నప్పుడు తీసుకోవచ్చన్నారు. వేపుడు పదార్థాలు టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తగ్గించాలన్నారు. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. పుచ్చకాయ, కొబ్బరి బొండం, తాటి ముంజలు, కీర దోస వంటివి నీటి శాతం పెంచి అధిక లవణాలను శరీరానికి అందిస్తాయన్నారు. ఎండలోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు ధరించి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాలన్నారు వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాల లలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బేస్తవారిపేట మండల ప్రాథమిక వైద్య అధికారి పి పృథ్వీరాజ్ ప్రజలకు తెలిపారు

# కూటమికి జై కొట్టిన ఎడ్లంక ప్రజలు

**కోడూరు ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక) :** అవనిగడ్డ నియోజకవర్గం అవని జనసేన తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు అధికార పార్టీ నుండి సుమారు వందమంది కార్యకర్తలు మండలి బుద్ధ ప్రసాద్ సమక్షంలో కూటమికి జై కొట్టారు.గురువారం అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామం నుండి జనసేన పార్టీలో చేరిన గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, ఉప సర్పంచ్ నాగరాణి తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి జనసేన తెలుగుదేశం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నాటి ఆదర్శ గ్రామాన్ని నేటి పాలకులు అవస్థల గ్రామంగా మార్చారని కష్టాల కడలిలో ఎడ్లంక గ్రామం ఉందని మండలి అన్నారు. చుట్టూ సమస్యలు ఉన్నా చెక్కు చెదరని ఆత్మస్థైర్యం కష్టాలను ఎదిరించి నిలబడే తత్వం ఈ గ్రామస్తులదన్నారు. తమ హయాంలో ఈ గ్రామానికి అనేక అనేక పనులు చేశామన్నారు పక్క ఇల్లు అంతర్గత రోడ్లు మంచినీళ్ల సదుపాయం కృష్ణా నదిలో కాజ్వే నిర్మాణం వంటి పనులు చేసి వారి సమస్యల విషయంలో ఎపుడు అండగా ఉన్నామని మండలి అన్నారు. ఇక్కడ మత్స్యకారులకు ఎక్కువగా అండగా ఉన్నామని వారికి చేపల వేట చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి అనేక విధాలుగా సాయం అందించామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ గ్రామంలో దారి సమస్య ప్రధానంగా సమస్యగా ఉందని వరదలు వేస్తే పడవపై వెళ్ళాలని అది తగ్గాక దారి లేక స్వచ్ఛందంగా తాటి పట్టెల వంతెనలు కట్టుకొని నడిచే పరిస్థితి దాపురించిందని అటువంటి పనులను కూడా ఇక్కడ నేతలు



అడ్డుకునే పరిస్థితి ఉందన్నారు.ఆ సమస్య నుండి పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఎంపీ బాలశౌరితో మాట్లాడానని నాబార్డు నిదులతో ఎంతటి వరద వచ్చినా గ్రామస్థులు ఇబ్బంది పడకుండా తిరగటానికి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తామన్నారు. అంతకుముందే గ్రామం ఎగువ ప్రాంతంలో కోతకు గురవుతున్న చోట మూలబండ రాళ్ళు వేసి రక్షణ కల్పిస్తామన్నారు.అధికార పార్టీ దుర్మార్గ ప్రయత్నాల నుండి గ్రామాన్ని రక్షించుకోవడంలో నియోజకవర్గంలోనే మొట్ట మెదటి ఉద్యమం ఎడ్లంక ప్రజలు చేసి విజయం సాధించారని అభినందించారు, డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకునే విషయంలో ఎడ్లంక గ్రామస్తుల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమైందన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు కల్పించిన పౌర హక్కులు ఉల్లంఘన ఈ ప్రభుత్వంలో తీవ్ర స్థాయిలో జరిగిందని ప్రజా స్వేచ్ఛ కరువైందని సెక్షన్ 30 తో అనేక ఉద్యమాలు అణిచివేసి వారి స్వేచ్ఛను హరించారని అన్నారు.గత రెండు రోజులుగా స్థానిక ఎమ్మెల్యే తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని దివిసీమలో కాంక్షలు కార్పణ్యాలు లేకుండా చేసిన ఘనత తమదేనని ఇది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అలాంటి తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిస్తూ తనపై అలాంటి ప్రచారాన్ని సహించేది లేదని మండలి బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు. రేపు అధికారంలోకి రాబోయేది ఎన్డీఏ కూటమేనని ఎడ్లంక గ్రామ అభివృద్ధి తమతోనే జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# భోగరాజు ఆత్మ శాంతించాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయండి.!

## భవన నిర్మాణ సాధక కమిటీ ప్రధాన కార్యదర్శి పివి ఫణికుమార్

**మచిలీపట్నం ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మించి, ఆ భవనం ద్వారా ప్రజలకు సేవలు అందిస్తాం అని తెలిపిన చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపిన భవన నిర్మాణ సాధక కమిటీ ప్రధాన కార్యదర్శి పివి ఫణి కుమార్ గురువారం మీడియాతో మాట్లాడుతూ సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నగరంలో పట్టాభి స్మారక భవన నిర్మాణానికి ఎన్ ఓ సి ఇచ్చి భవన నిర్మాణం పూర్తి చేసి కుల మతాలకు అతీతంగా మహిళలకు, చేతి వృత్తి పనులు, యువతకు, వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు ఈ భవనం ద్వారా కల్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు బుధవారం జరిగిన ప్రజా గళం బహిరంగ సభలో ప్రకటించడం పట్ల పి. వి. ఫణి కుమార్, కమిటీ సభ్యులు, వేమూరి రామకృష్ణారావు, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు లు గురువారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత, చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర లకు కృతజ్ఞతలు తెలియజేసి,నగరంలో ప్రజలకు ఉపయోగపడేలా పట్టాభి స్మారక భవనం నిర్మించి, ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేలా



ఉపయోగపడేలా చేస్తాం అన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. పట్టాభి స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నంలో పాలకులు చేసిన అన్యాయాన్ని వివరించే కరపత్రాలను కమిటీ సభ్యులు ప్రజలకు పంపిణీ చేశారు.ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో పట్టాభి స్మారక భవన నిర్మాణ సాధన కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, సోడిశెట్టి బాలాజీ రావు బుధవారం రాత్రి మచిలీపట్నం లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు నిర్వహించిన ప్రజా గళం బహిరంగ సభ లో స్మారక భవన నిర్మాణానికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు వినతి పత్రం అందజేశారని తెలిపారు. వెంటనే స్పందించిన చంద్రబాబు ప్రజా గళం బహిరంగ సభలో వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మచిలీపట్నంలో తొలిసారిగా చేసే కార్యక్రమం పట్టాభి స్మారక భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడమేనని అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా ఈ భవనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం పట్ల పట్టాభి స్మారక భవన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు, భోగరాజు సీతారామయ్య అభిమానులు ఎంతోమంది హర్షం వ్యక్తం చేశారు.స్వర్గీయ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి వైసీపీ పాలకులు చేసిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగు తోందని, పట్టాభి ఆత్మకు శాంతి చేకూర్చాలంటే ఓటు అనే ఆయుధంతో వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు అయిన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి గుర్తు అయిన గాజు గ్లాస్కు, మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొల్లు రవీంద్రకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వారిరువురిని గెలిపించి స్వాతంత్ర సమరయోధుడు పట్టాభి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.

## కన్యకా అమ్మవారి దేవాలయ నూతన వార్షిక దస్త్ర ప్రారంభం..!



**మచిలీపట్నం ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** రాబర్ట్సన్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం ఆలయ పాలకవర్గ నూతన వార్షిక దస్త్ర ప్రారంభం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ పాలకవర్గ అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షులు సామా వెంకటలక్ష్మి కాంతారావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ గుప్తా, మామిడి రజిత గిరిపతి నాగేశ్వరరావు, అన్నం రామకృష్ణ బాబురావు, సి హెచ్ రవి, కారుమూరి రాజేంద్రప్రసాద్, జయవరపు ప్రసాద్, కొల్లిపర గోపాల కృష్ణమూర్తి, సిహెచ్ వాసవి, సామ అపర్ణ, సంఘ సేవకురాలు చిట్టి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## తొక్కేయాలని చూస్తే పైకి లేస్తా దళిత నేత వేల్పుల

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట నియోజకవర్గంలో వేల్పుల అనే పేరు నిన్నటి వరకు పెనుగంచిప్రోలులో వినిపించేది. నేడు అది చిలకల్లులో కూడా వినిపిస్తుంటే ఎవరా ఆ నాయకుడు అంటూ ఎవరికి వారే రచ్చబండలపై చర్చలు రసవత్తరంగా మారాయి. వేల్పుల విజయ్ కుమార్ చురుకైన. తెలివిగల సమర్థత కలిగిన కార్యకర్త కావటమే వారికి శాపంగా మారిందని వారి యొక్క భావన.. ఆవేదన.. వైసీపీ పార్టీలో కార్యకర్తగా. ద్వితీయ శ్రేణి దళిత నాయకులలో ఒకరిగా ఉన్న విజయ్ కుమార్ ఐదేళ్ల వైకాపా పాలనలో ఏదో వస్తుందని ఆశించినప్పుడికి ఫలితం లేకపోవడంతో డీలాపడ్డారు. నియోజకవర్గంలో విజయ్ కుమార్ అందరితో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ తనదైన ముద్రను వేసుకున్నారు. జగ్గయ్యపేట వైకాపాలో కూడా చురుకైన పాత్ర పోషించి ఒక ప్రత్యేకమైన వర్గాన్ని. అనుచర గణాన్ని పెంచుకోవడంలో వారికి వారే సాటి. తన సేవలను గుర్తించి సరైన ప్రోత్సాహం. రాజకీయ పదవుల నియామకంలో అధిష్టాన అణచివేత. నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైకాపా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ ప్రస్థానంపై అదేవిధంగా తన పట్ల వైకాపా అధిష్టానం వ్యవహరించిన తీరుపై త్వరలోనే ప్రకటన చేస్తానని తెలిపారు.



## ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్ల యొక్క ఈజీ సూపర్ ప్రీమియం శ్రేణిని ప్రవేశపెట్టిన ఈఎల్జిఐ

**విజయవాడ, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** తక్కువ ఖర్చులతో వినియోగదారులకు పరిశ్రమలో అగ్రగామి ఇందన సామర్థ్యాన్ని అందించడానికి ప్రఖ్యాత ఈజీ శ్రేణిని విస్తరిస్తుంది భారతదేశం, 17 ఏప్రిల్ 2024 ఈఎల్జిఐ ఎక్విప్మెంట్స్, ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి. ఇది ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్ల యొక్క ప్రఖ్యాత ఈజీ సిరీస్ పోర్ట్ ఫోలియో, ఈజీ ఎస్పీ సూపర్ (ప్రీమియం)ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త




మెషీన్ లు కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తాయి.90-110కెడబ్ల్యూ కంప్రెసర్ సిరీస్లో తక్కువ జీవితకాల ఖర్చులతో వినియోగదారులకు 15% వరకు గణనీయమైన శక్తి సామర్థ్య లాబాలు, ఉత్తమ-తరగతి వారంటీ మరియు పనితీరును అందిస్తాయి. కొత్త ఈఎల్జిఐ ఈజీ ఎస్పీ యూనిట్లు నిరూపితమైన ఆర్వీ ప్రొఫైల్ను కలిగి ఉన్న రీడిజైన్ చేయబడిన రెండు- దశల ఎయిర్ఎండ్లను కలిగి ఉంటాయి, ఇది కంప్రెషన్ ప్రక్రియను ఆప్టిమైజ్ చేస్తుంది మరియు నిర్దిష్ట విద్యుత్ వినియోగంలో 15% వరకు ఆదా అవుతుంది. తక్కువ-వేగంతో కూడిన ఎయిర్ఎండ్లు మరియు ప్రతి దశలో తగ్గిన లోడ్, కాంపోనెంట్ జీవితకాలం పొడిగించబడుతుంది. ఐఈ4 సూపర్ ప్రీమియం మోటార్ల ద్వారా మెరుగుపరచబడిన ఈ కంప్రెసర్లు పెరిగిన శక్తి సామర్థ్యం కోసం అధునాతన డిజైన్ మరియు సాంకేతికతను అనుసంధానిస్తాయి. న్యూరాన్ 4 ఇండస్ట్రియల్ కంట్రోలర్లతో అమర్చబడి, ఈజీ సూపర్ ప్రీమియం మెషీన్లు సరైన పనితీరును నిర్ధారిస్తాయి. వారు పొడిగించిన 4000-గంటల జీవితకాలం కోసం రూపొందించిన ప్రత్యేకమైన ఆయిల్ ఫిల్టర్ను కూడా కలిగి ఉన్నారు. కలుషితాలను సమర్థవంతంగా తొలగించడం మరియు మన్నికను నొక్కి చెప్పడం. అదనంగా, ఈ యూనిట్లు ఎయిర్ అలర్ట్, ఈఎల్జిఐ యొక్క ఎల్ఒటి సొల్యూషన్తో అనుకూలంగా ఉంటాయి, ఇది న్యూరాన్ 4 కంట్రోలర్తో అనుసంధానించబడినప్పుడు, సమయాన్ని, శక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు 24-7 గ్లోబల్ రిమోట్ పర్యవేక్షణను ప్రారంభిస్తుంది.మిస్టర్ భవేష్ కరియా, భారతదేశం, దక్షిణాసియా, ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్యం మరియు సౌత్ ఈస్ట్ ఆసియా ప్రెసిడెంట్, ఈఎల్జిఐ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ ఇలా అన్నారు.ఈఎల్జిఐ వద్ద, సాంకేతిక పురోగతిని స్పష్టమైన సామర్థ్య లాభాలతో సమలేఖనం చేయడం మా స్థిరమైన నిబద్ధత. మా కస్టమర్లు మరియు పర్యావరణం. ఈజీ సూపర్ ప్రీమియంతో, కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో సమర్థత మరియు విశ్వసనీయత కోసం కొత్త ప్రమాణాలను ఏర్పరుచుకుంటూ మెరుగైన పనితీరును అందించాలనే మా మిషన్లో మేము ఒక ముఖ్యమైన ముందడుగు వేసాము, కంప్రెసర్ యొక్క మొత్తం జీవిత చక్ర వ్యయంలో శక్తి ఖర్చులు 80% కంటే ఎక్కువగా ఉన్నాయని గుర్తించి, ఈజీ సూపర్ ప్రీమియం కంప్రెషర్లు శక్తి సామర్థ్యంలో 15% వరకు గణనీయమైన పెరుగుదలను అందిస్తాయి. ఇందన సామర్థ్యం మరియు పర్యావరణ స్థిరత్వానికి ప్రాధాన్యతనిస్తూ తయారీ సంస్థల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. అత్యాధునిక యూనిట్లు తమ వినూత్న లక్షణాల ద్వారా గణనీయమైన శక్తి పొదుపును నిర్ధారిస్తాయి, ఇవన్నీ యాజమాన్య ప్యాకేజీ యొక్క అత్యంత పోటీతత్వ మొత్తం ఖర్చుతో కూడి ఉంటాయి."

## జైభారత్ పార్టీ అభ్యర్థులకు బీ ఫామ్స్ అందించిన పోతిన వెంకట రామారావు

**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఫామ్స్ను గురువారం జై భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు అందచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సారధ్యంలో అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ కోసం తాము పోరాడుతున్నామని అన్నారు. అప్పు, అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణ విధ్వంసంలేదని ఆంధ్రప్రదేశ్ తమ లక్ష్యమని అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ హక్కు అని, దీంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. విభజన హామీల సాధన కోసం తాము పోరాడతామని పోతిన వెంకట రామారావు స్పష్టంచేసారు. రాష్ట్రాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో తాము ముందుకు వెళుతున్నామని ఆయన వివరించారు. ప్రతి కుటుంబానికి ఉపాధి, ప్రతి సంవత్సరం జాబ్ నోటిఫికేషన్లు వంటి అనేక కార్యక్రమాలను తమ పార్టీ అమలు చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో జైభారత్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేసారు.



## నేడు వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్ నామినేషన్




**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** వైసీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ. ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం భవానీపురంలోని నియోజకవర్గ ఎన్నికల ప్రధాన కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఆసిఫ్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8గంటలకు పంజా సెంటర్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. పంజా సెంటర్ నుండి గణపతిరావురోడ్డు, నెహ్రూబొమ్మ సెంటర్, కేటీ రోడ్డు, చిట్టినగర్, సొరంగం, సితార జంక్షన్, చెరువు సెంటర్, కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎమ్మార్వో కార్యాలయం సమీపం వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొంటారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా చైర్మన్లు, డైరక్టర్లు, కార్పొరేటర్లు, పార్టీ వివిధ సంఘాల నాయకులు మహిళా మణులు , వైసీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ ఎన్నికల పరిశీలకులు గుబ్బ చంద్రశేఖర్,పలువురు కార్పొరేటర్లు, ఎస్సీ ఎస్టీ ,బీసీ, మైనార్టీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు నామినేషన్

**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా స్థానిక లెనిన్ భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి తరఫున కాంగ్రెస్, సీపీఎం బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిచ్చి ఆశీర్వదించాలని కోరారు. పేదలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటం సాగించే సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా శుక్రవారం ఉదయం 9గంటలకు కేఎల్ రావు పార్క్ వద్ద నుంచి ప్రారంభమవుతుందని, కలరా హాస్పిటల్, చిట్టినగర్, తమ్మిన పోతరాజురోడ్డు(టీ పీ రోడ్డు), నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, రథం సెంటర్ వరకు కొనసాగుతుందని వివరించారు. అక్కడి నుంచి పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో పాటు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు తదితరులు పాల్గొన్నారు.



## మర్రిచెట్టు కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### మానస హోల్సేల్ 9 టు 99 వారి ఆధ్వర్యంలో కనుల పండువగా ఉత్సవాలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ



**మచిలీపట్నం ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాజుపేట మర్రిచెట్టు కోదండ రామాలయంలో సీతారామ కళ్యాణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. జవ్వాది రాంబాబు అనురాధ దంపతులు, సమలం దుర్గా రాజేంద్రప్రసాద్ లక్ష్మీ దుర్గ దంపతులు, మర్రి మాధవ నాంచారయ్య వెంకటలక్ష్మి దంపతులు ఎడారి సుబ్బారావు దుర్గా దంపతులు శిర్ల రాజశేఖర్ లక్ష్మీ రేవతి దంపతులు కళ్యాణోత్సవాలు వైభవో పేతంగా నిర్వహించారు. శ్రీరామనవమి నుండి ప్రారంభమైన ఉత్సవాలు నవరాత్రులలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం విశేషం. ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని మానస హోల్సేల్ నిర్వాహకులు స్వయంకృషితో దాతల సహాయ సహకారాలతో, అత్యంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు మర్రిచెట్టు కోదండ రామాలయం లో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ ఆలయానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరై తమ కోర్కెలు కోదండరాముడికి తెలియజేస్తారు. కోరిన వారికి కోర్కెలు తీర్చే కోదండరామ దేవాలయంగా ఈ ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది.



### అందరి సుపరచితుడు

# “గద్దె”నే గెలిపించండి

## 2వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్



**విజయవాడ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** పేద, బడుగు, బలహీన వర్గాలందరికీ అండగా ఉండేది, పిలిస్తే పలికే వ్యక్తి గద్దె రామమోహన్ మాత్రమే నని, అందరికి సుపరచితుడుగా ఉన్న గద్దె రామ మోహన్నే మళ్ళీ గెలిపించాలని యువ నాయకుడు గద్దె రాజేష్ అన్నారు. జనసేన, బి.జె.పి బలపరిచిన తెదేపా అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని శివనాథ్ను గెలిపించాలని కోరుతూ గద్దె రాజేష్, గద్దె క్రాంతి, గద్దె హేమాన్ను గురువారం సాయంత్రం 2వ డివిజన్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలుకరిస్తూ, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్నారు. తమదైన శైలిలో ఓట్లు అభ్యర్థిస్తూ తన తండ్రి గద్దె రామమోహన్ విజయానికి కృషి చేస్తున్నారు. మాచవరం ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న కార్మికనగర్ కమ్యూనిటీ హాలుకు నలువైపులా ఉన్న కొండ ప్రాంతంలో ఇంటింటికి వెళ్ళి భావితరాల భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కొండ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందన్నారు. తూర్పు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన ఎమ్మెల్యే గద్దె రామమోహన్నే మళ్ళీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తూర్పు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే ప్రజల సొంత మనిషి, నిస్వార్థ నాయకుడైన గద్దె రామమోహన్ను ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ను ఎం.పిగా రెండు ఓట్లు సైకిల్గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, ఇ. కొండా, పాల రవి, దేవరపల్లి శ్రీహరి, వెల్లంకి సుధాకర్, పర్వతనేని రత్నశ్రీ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా జడ శ్రావణ్ కుమార్ నామినేషన్







**మంగళగిరి ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** జై భీమ్‌రావు భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సీతానగరం నుండి మంగళగిరి వరకు సుమారు 100 కార్లు, 300 బైకులు, 50 ఆటోలతో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వమని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతి రహిత పాలన అందిస్తానని తెలిపారు. దళితులు, బడుగు, బలహీన వర్గాలు అంటే పడని లోకేష్ ఒక ఒకవైపు.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కోసం పరితపించే జడ శ్రావణ్ ఒకవైపు అని అన్నారు. రాజకీయ అనుభవం లేని లావణ్య ఒకవైపు.. రాజ్యాంగం తెలిసిన జడ శ్రావణ్ ఒకవైపని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఈ ఎన్నికల్లో జై భీమ్ రావు భారత్ పార్టీని ఆశీర్వదించమని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున జై భీమ్‌రావు భారత్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

## పేటలో నామినేషన్లకు శ్రీకారం




**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ల ఘట్టం ప్రారంభం అయింది. టిడిపి అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తరపున మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు నామినేషన్ పత్రాలను ఆర్వో వెంకటేశ్వర్లకు అందజేశారు. వారితోపాటు నెట్టెం శివరాం. ఎలమంచిలి రాఘవ.కుమార్ రాజాలు పాల్గొన్నారు. అదేవిధంగా బీఎస్పీ అభ్యర్థిగా కొదమల ప్రభుదాస్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్ వో వెంకటేశ్వర్లు తెలిపారు. వీరితో పాటు పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్రీరామ్ శ్రీదేవి( శ్రీరామ్ రాజగోపాల్ సతీమణి ) నామినేషన్ దాఖలు చేశారని ఆర్వో వెంకటేశ్వర్లు తెలిపారు. ఆమెతోపాటు కౌన్సిలర్ గీతారాణి తదితరులు పాల్గొన్నారు. తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థిగా శ్రీ రాంబాబు గుడిసె. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చింతమల నవీన్ లు నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని ఏసీపి రవి కిరణ్ తెలిపారు. నామినేషన్ల కార్యాలయ ప్రాంతాన్ని సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

### తూమాటి.. కృష్ణ...

## వేరు వేరు అనుకుంటే పొరపాటే...



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట బిసి అనగానే వినిపించే పేరు తూమాటి కృష్ణ.. బీసీ వర్గాలలో సురుకైన పాత్ర పోషించడమే కాకుండా వారి హక్కుల కోసం. సంక్షేమ పథకాల అమలు కోసం.. తుమ్మటి కృష్ణ అనేక ఏళ్ల నుండి పోరాటాలతోముందుకు సాగుతు న్నారు... తూమాటి కృష్ణ సేవలకు గుర్తింపుగా వైకాపా పార్టీలో సముచితమైన పదవిని ఇస్తారని.. ఆశించినప్పటికీ.. అధిష్టానంనిర్లక్ష్యం.. పనిచేసే మాలాంటి వారికి గుర్తింపు ఇవ్వకపోవడం పట్ల మనస్థాపం చెంది వైకాపా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తూమాటి కృష్ణ మాట్లాడుతూ పనిచేసే మాలాంటి బీసీ నాయకులను విస్మరించే ఏ పార్టీ కూడా మను కూడా సాధించదని అన్నారు. బీసీల సంక్షేమం కోసం పాటుపడే రాజకీయ పార్టీలలోనే కలిసి ప్రయాణిస్తానని. త్వరలోనే తన రాజకీయ ప్రస్థానం పై ప్రకటన చేస్తానని తెలిపారు.

## టిడిపి సొంతగూటికి తాళ్లూరి శివ



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట పట్టణం 16వ వార్డు చెరువు బజారునకు చెందిన తాళ్లూరి శివ వైసిపి నాయకులు ప్రలోభాలకు గురిచేసి వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. వైయస్సార్ పార్టీలో విధానాలు నచ్చక పార్టీలో ఇమడలేక జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం చిన్న బాబు, నూకల కుమార్ రాజా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, తాళ్లూరి సోమయ్య, ఓర్సు పెద్ద వీరన్న, ఉత్తపల్ల వెంకటేశ్వరరావు, బత్తుల బుజ్జి, చింతల సత్యం, వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### రూ.1 కోటి 38 లక్షలతో

# పోలీసు కాలనీ అభివృద్ధి చేశాం

## చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే లబ్ధిదారులందరికి టిడ్కో ఇళ్ళు కేటాయిస్తాం 19వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ



**విజయవాడ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ పోలీస్ కాలనీ, ఇరిగేషన్ కాలనీపరిధిలో ఒక కోటి 38 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేశారని, అందువల్ల ఈ డివిజన్లో ఓటు అడిగే హక్కు గద్దె రామమోహన్ కే ఉందని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ పరిధిలో పోలీస్ కాలనీలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహనన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఈ డివిజన్లో ప్రచారం సమయంలో ఇచ్చిన హామీ మేరకు 19వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీలో రూ.138 లక్షల వ్యయంతో రహదారులు, భూగర్భ డ్రైనేజీ సౌకర్యం కల్పించామని చెప్పారు. తాము చేసిన అభివృద్ధి తప్ప వైఎస్సార్సీపీ హాయంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తమ దగ్గర నుంచి టిడ్కో ఇళ్ళు మంజూరు అయ్యాయని చెప్పి నగదు కట్టించుకుని కూడా తమకు ఇప్పటి వరకు ఇళ్ళు ఎందుకు కేటాయించడం లేదని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారని, వైఎస్సార్సీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఇళ్ళు రాకపోగా ఒకొక్క లబ్ధిదారుడికి రూ.3 లక్షలు ఇంటిపై రుణం తీసుకున్నారని, దానికి డబ్బులు చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారన్నారు. లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణాలను ప్రభుత్వం ఏమీ చేసిందో చెప్పాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత లబ్ధిదారులందరికి టిడ్కో ఇళ్ళను కేటాయిస్తామని గద్దె అనురాధ అన్నారు. టీడీపీ 19వ డివిజన్ అధ్యక్షుడు భాగం సాయి ప్రసాద్ మాట్లాడుతూ తాము చేస్తున్న ప్రచారానికి ప్రజలనుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ప్రభుత్వం తమ దగ్గర రూ. 3 లక్షల లోను తీసుకుని తమకు ఇళ్ళ ఇవ్వడం లేదని లబ్ధిదారులు అడుగుతున్నారన్నారు. ఈ డివిజన్ లో సౌకర్యాల కల్పన కోసం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అప్పటి చంద్రబాబునాయుడితో ఫైట్ చేసి మరీ నిధులు మంజూరు చేయించారని అభివృద్ధి చేశారన్నారు. పోలీస్ కాలనీ, ఇరిగేషన్ కాలనీలో సౌకర్యాలు కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. ఈ డివిజన్లో ఓటు అడిగే హక్కు ఒక్క గద్దె రామమోహన్కే ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ కాలనీ వాసులంతా గద్దె రామమోహన్ వెంటే ఉంటామని స్పష్టంగా చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దున్నా ఏసురత్నం, తోట యుగంధర్, ఎస్.కె కలాం, విజయశాంతి, జహీర్, తోలాపు మహేష్, దేవరాజుగట్టు కోటి, కోలా రవికుమార్, గోవింద్, పద్మ, విక్టర్ బాబు, వల్లభదాసు శాయమ్మ, నాగమణి, గౌషియా, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ళల్లో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు

## 3వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె క్రాంతి



**విజయవాడ, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** వైఎస్సార్సీపీ ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కరెన్సీనగర్ ఆంజనేయస్వామి గుడి పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్ధిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెల్సుకుని పరిష్కరిస్తున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలో లేకపోయినా సహాయం కోసం వచ్చిన వారికి గద్దె రామమోహన్ తన సొంత నిధులతో సహాయ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కృష్ణానది పక్కనే ఉన్న నగర వాసులకు రక్షిత మంచినీటిని సకాలంలో అందించలేని దుస్థితిలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. గద్దె రామమోహన్ తన సొంత నిధులతో తూర్పు నియోజకవర్గంలో వాటర్ ట్యాంక్లను నిర్మాణం చేయించి కొండ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చారని చెప్పారు. అలాంటి మంచి మనస్సును గద్దె రామమోహన్ ను మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాని, వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, గుత్తికొండ మోహనరావు, ఈశ్వర్ పేరేపి, నర్రా కృపారావు, గుండమాల రాజశేఖర్, మురారి బాలాజీ ప్రసాద్, సలిమిశెట్టి రాజామణి తదితరులు ఉన్నారు.

## టిడిపి నుండి వైసీపీలోకి చేరిక



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి చిట్టిబాబు, షేక్ కరిముల్లా, డొక్కా బాబు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని వీడి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాం సక్కుబాయికి నివాళులర్పించిన నెట్టెం శ్రీ రఘురామ్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తల్లి గారైన శ్రీరాం సక్కుబాయి గత కొన్ని రోజుల క్రితం పరమవదించారు. సక్కుబాయి పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా తాతయ్య నివాసంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు నెట్టెం శ్రీ రఘురామ్ శ్రీరాం సక్కుబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి తాతయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు, యానాల గోపీచంద్, సూరపనేని సుబ్బారావు, ముత్తవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### కుక్క కరిచిన సంఘటనలో

## ముగ్గురి వ్యక్తులకు గాయాలు

### గోడల మీద కోతులు-నేల మీద కుక్కలు భయభ్రాంతులవుతున్న ప్రజలు



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో ఈరోజు ముగ్గురు వ్యక్తులను కుక్క కరిచింది వారు రషీద్ (కూలి పని చేసుకునే అతను)., మానేపల్లి నాని, గరిసేపల్లి ఏడుకొండలు ( ఇస్త్రీ బట్టలు దుకాణం ) వీరిలో కుక్క కరిచిన సంఘటనలో రషీద్ (48 ) అనే వ్యక్తికి చేతికి, మానేపల్లి నాని అనే అతనికి కాలికి లోతు గాయాలు అవగా మరి ఒకరికి కాలుకు లైట్ గా గాయ%శీ% అయినది. వెనువెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ టీనా వారి సిబ్బంది కలసి వాళ్లకు ఏ ఆర్ వి మరియు టి టి వ్యాక్సిన్ ఇచ్చి కరిచిన గాయాలకు క్లీన్ చేసి , యాంటీబయాటిక్స్ ఇంజక్షన్లు ఇంజక్షన్ చేసి గాయం మానుటకు సరిపడా మందులు ఇచ్చి పంపేమని తెలిపారు . రషీద్ (48) అనే వ్యక్తికి బలమైన గాయం అవటం చేత అతనిని ఎక్స్ రే కోసం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశామని ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ టీనా తెలిపారు. మండలంలో కోతుల బెడద వలన వ్యవసాయదారులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు మామిడి ,మొక్కజొన్న, కూరగాయలు, వేరుశనగ పంటలకు చాలా ఇబ్బందిగా ఉందని వాపోవుతున్నారు ప్రభుత్వం వారు ఇకనైనా మేల్కొని కోతులు భారీ నుండి రక్షించాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**వత్సవాయి, ఏప్రిల్ 18, (ఆంధ్రపత్రిక) :** వత్సవాయి మండలం, రామచంద్రపురం గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన మాజీ అయిన అందాసు నాగేశ్వరరావు గారు మరియు గ్రామంలో వడ్డాణపు రామయ్య,వడ్డాణపు శివయ్య, తుమ్మలపుడి నాగరాజు,వడ్డాణపు మనోహర్,వడ్డాణపు శివయ్య,గంధసిరి నాగరాజు, పెరుమాళ్ళపల్లి గాంధీ, ముదుసు వెంకటేశ్వర్లు, పల్లెపోగు వెంకయ్య 10 కుటుంబాలు సుమారు 30 మంది అధికార వైఎస్ఆర్ పార్టీకి గుడ్ బై చెప్పి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, నెట్టెం శ్రీ రఘురామ్, కేశినేని శివనాద్ (చిన్ని), శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రఘురామ్, చిన్ని, తాతయ్య పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుత త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం, వైఎస్సార్సీపీ ఇంటికి వెళ్లిపోవడం ఖాయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన, ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకత్వం విధానాలు నచ్చక ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ తమ కూటమి అధికారంలోకి వస్తే అసలు అభివృద్ధి అంటే ఏమిటో, ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. తమ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోకు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చిందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది. మనమంతా సుఖంగా జీవించాలంటే కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకు ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల

## ఆరాధ్యుడు వైయస్ జగన్



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం అడివినెక్కలం ,నెక్కలం గొల్లగూడెం గ్రామాల్లో ఎం ఎల్ ఏ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలకు నవరత్నాలు పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజీవి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, అన్ని కులాలను సమాన దృష్టితో చూస్తారని, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలన్నీ ప్రజలకు అందజేసిన ముఖ్యమంత్రి మన జగనన్న అని మరల ఈ పథకాలన్నీ మనకు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంఎల్ఏ గా నన్ను, పార్లమెంటు అభ్యర్థిగా సునీల్ కుమార్ యాదవ్ ను , ముఖ్యమంత్రిగా జగన్ అన్నను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు , పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు

# బెయిల్ కోసమే..

(మొదటిపేజీ తరువాయి)

స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు. ఇటీవల షుగర్ లెవల్స్ పడిపోతున్నాయని.. క్రమం తప్పకుండా తనిఖీ చేసేందుకు వారానికి మూడుసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన రెగ్యులర్ డాక్టర్‌ను సంప్రదించేందుకు అనుమతి కావాలని కోరుతూ కోర్టులో దాఖలు చేసిన పిటి షన్‌లో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా మామిడిపండ్లు, స్వీట్లు తింటున్నారని, చక్కెరతో కూడిన టీ తాగుతున్నారని ఈడీ గురు వారం ఢిల్లీ కోర్టుకు తెలిపింది. ఉద్దేశ్యపూర్వకంగానే స్వీట్స్ తిని షుగర్ లెవల్స్ పెంచుకుంటున్నారు. షుగర్ లెవెల్స్ పెరిగితే వైద్యపరమైన కారణాలను చూపుతూ బెయిల్ పొందాలంకునుటున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పేర్కొంది. ఇవన్నీ కేవలం ఆరోపణలు మాత్రమే అని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ ఈడీ సమర్పణల మీద అభ్యంతరం వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీకి ధైర్యం లేదు

(మొదటిపేజీ తరువాయి)

వెలువడలేదు. 2019లో అమేథీ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలైన రాహుల్ గాంధీకి ఈసారి అక్కడి నుంచి పోటీ చేసే ధైర్యం లేదని బీజేపీ సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఓటమి చవిచూసిన తరువాత కేరళకు వలస వెళ్లారని సింగ్ చెప్పారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు వామపక్షాలు, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. సీఏఏ చట్టం వల్ల ఎవరి పౌరసత్వం ప్రభావితం కాబోదని సీనియర్ బీజేపీ నాయకుడు హామీ ఇచ్చారు. అంతరిక్ష రంగంలో దేశం సాధించిన విజయాలు మరియు భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్షయాన కార్యక్రమం అయిన గగన్‌యాన్ వంటి వివిధ రాబోయే ప్రాజెక్టులను కూడా ఆయన ప్రస్తావించారు. అనిల్ కె ఆంటోనీని ప్రశంసిస్తూ.. అతనికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కేరళలో లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనుండగా, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఏపిలో మొదలైన నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

నెలకొంది. ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తున్నారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరపున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా)..శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్సభ స్థానానికి భాజపా తరపున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

# తాగునీటి అవసరాల కోసమే..

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 12న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్ లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. 500 అడుగుల వరకు సాగర్‌లో 14.195 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటా యించారు. మిగిలిన నీరు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి తెలంగాణకు అనుమతిచ్చారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా తాగునీటి అవసరాల కోసమే నీటిని వినియోగించు కోవాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

# త్వరలోనే ఈసికి నివేదిక ఇస్తాం

**అమరావతి, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రెండు కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 44,163 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని, 1017 మందిని విధుల నుంచి తప్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.180 కోట్ల మేర నగదు, ఇతర వస్తువులను సీజ్ చేశామని వివరిం చారు. ముఖ్యమంత్రి జగన్‌పై రాయి దాడి ఘటనలో ఒకరిని అరెస్టు చేశారని మీనా తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసు ప్రత్యేక పరిశీలకుడు త్వరలోనే ఈసీకి నివేదిస్తారని, తదుపరి చర్యలు ఉంటాయన్నారు. అరకు, పాడేరు, రంపచోడవరంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు. పాలకొండ, కురుపాం, సాలూరులో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు."రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు పర్యవేక్షకులను ఈసీ నియమించింది. ఈనెల 22 వరకు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. 85 ఏళ్లు దాటినవారు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తాం. పోస్టల్ బ్యాలెట్ ఫారాలపై హోమ్ ఓటింగ్‌కు అనుమతి ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ అవకాశం. 67వేల మంది సర్వీసు ఓటర్లకు వచ్చే నెల 5 నుంచి 10 వరకు బైపోస్టు ద్వారా అవకాశం. పోలింగ్ విధుల్లో 3.3లక్షల మంది సిబ్బంది ఉంటారు. రాష్ట్రానికి 300 కంపెనీల బలగాలు వస్తాయి. బలగాలతో కలుపుకొని 5.26 లక్షల మంది విధుల్లో పాల్గొంటారు" అని సీఈవో తెలిపారు.

# ఏపికి రానున్న మోదీ..

(మొదటిపేజీ తరువాయి)

దూకుడు పెంచారు. 3 పార్టీల నేతలు కలిసి పాల్గొన్న సభలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో.. ఉమ్మడిగా నిర్వహించే సభలపై ప్రణాళిక రూపొంది స్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటారని కూటమి నేతలు చెబుతున్నారు. భాజపా అభ్యర్థులు పోటీ చేస్తున్న అనకాపల్లి, రాజమహేంద్రవరం, కడప లేదా రాజంపేట, మరోనియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభల్లో మోదీతో పాటు, తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పాల్గొంటారని సమాచారం. ఈలోగా వీలైనన్ని సభల్లో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. ఈనెల 24న రాయలసీమలోని రాజంపేట, రైల్వే కోడూరు సభల్లో ఇద్దరు నేతలు పాల్గొన నున్నారు. 19న ఆలూరు, రాయ దుర్గం, 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడు ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

# వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దు

(మొదటిపేజీ తరువాయి)

సార్వత్రిక ఎన్నికల వేళ చర్చగా మారింది.. అధికార, విపక్షాలకు చెందిన నేతలు అందరూ వైఎస్ వివేకానందరెడ్డి హత్యపైనే ఆరోపణలు, విమర్శలు చేసుకుంటు న్నారు.. ముఖ్యంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని.. విపక్షాలు అన్నీ ఈ విషయంలో టార్గెట్ చేసిన ఆరోపణలు గుప్పిస్తున్నాయి.. ఈ తరుణంలో.. వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.. వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దన్న కడప కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.. వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, దగ్గుబాటి పురంధేశ్వరి.. వైఎస్ వివేకా హత్యపై ప్రస్తావించవద్దన పేర్కొంది కోర్టు.. కాగా, సార్వత్రిక ఎన్నికల వేళ.. వైఎస్ వివేకా హత్యపై ఆరోపణలు, విమర్శలు గుప్పింజు కుంటుండగా.. వైఎస్ వివేకా హత్య ప్రస్తావనపై కడప కోర్టును ఆశ్రయించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సురేష్‌బాబు.. ప్రతివాదులుగా వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి, పవన్ కల్యాణ్, రవీంద్రనాథ్‌రెడ్డిని చేర్చారు.. పిటిషనర్ తరుపున న్యాయవాది నాగిరెడ్డి వాదనలు వినిపించగా.. వైఎస్ వివేకా హత్యపై ఎవరూ మాట్లాడొద్దన్న ఆదేశించింది కోర్టు.. వైఎస్ షర్మిల, వైఎస్ సునీత, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, దగ్గుబాటి పురంధేశ్వరి ఇలా ఎవరూ వైఎస్ వివేకా హత్యపై ప్రస్తావించవద్దన ఆదేశాలు జారీ చేసింది.

# వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. ఖడ్గం చేతబట్టి కిరీటాన్ని ధరించిన రాములవారిని చూసి భక్తజనం మురిసిపోయింది. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో రమాదేవి గవర్నర్‌కు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపి కను అందించారు. ఆ తర్వాత గవర్నర్ మిథిలా ప్రాంగణానికి చేరుకుని మహా పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలు గవర్నర్ సమర్పించారు. ఇలా వరుసగా రెండోరోజూ భద్రాద్రిలో శ్రీరామ నవమి శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కాగా బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కల్యాణ వేదికపై వధూవ రులుగా జానకిరాములు ఆసీనులయ్యారు.

# గోదావరిలో జనజాతర

(మొదటిపేజీ తరువాయి)

చేయకుండా వేలాది మంది వేచి చూసి మరీ సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్నారు. రావులపాలెం సెంటర్‌లోనయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జనం ఉప్పెనలా తరలివచ్చి అఖండ స్వాగతం పలికారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది. మరోవైపు జననేత తమ ప్రాంతానికి వస్తున్నారని తెలియడం ఆలస్యం.. బస్సుయాత్ర వెళ్లే రహదారికి తమ గ్రామం దూరంగా ఉన్నాసరే అవ్వాతాతలు, అక్కచె÷-లలెమ్మలు, చిన్నారులు, యువత ప్రతికూల వాతావరణంలోనూ కిలోమీటర్ల కొద్దీ నడిచి వచ్చి జగన్‌కు అఖండ స్వాగతం పలుకుతున్నారు. పసిపిల్లలతో పాటు వచ్చిన తల్లులు, బాలింతలు ఇలా ఒకరేమిటి గంటల తరబడి జగన్‌ను చూసేందుకు నిరీక్షిస్తున్నారు. పగలూ రాత్రి తేడా లేకుండా వీధుల్లోకి పోటెత్తుతున్నారు.





**అంబులెన్స్‌లో పేషెంట్‌కు జగన్ భరోసా**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోంది. జననేతకు అడుగడుగునా జనం నీరాజనాలు పడుతూ మేమంతా సిద్ధం అంటూ సంఘీభావం తెలుపుతున్నారు. భానుడు భగభగమని మండిపోతున్నా జననేతను చూసి తమ మద్దతు తెలిపేందుకు ప్రజలు పోటెత్తుతున్నారు. సీఎం జగన్ బస్సు యాత్రలో ప్రతీ జంక్షన్ సైతం భారీ బహిరంగ సభల్ని తలపిస్తుండటం విశేషం. గురువారం మేమంతా సిద్ధం బస్సుయాత్ర 17వ రోజులో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి తూర్పుగోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. బస్సుయాత్ర చేపట్టిన దగ్గర్నుంచీ ఇప్పటికే ఎంతో అనారోగ్య బాధితులికి తానున్నానంటూ భరోసా ఇచ్చిన సీఎం జగన్.. ఈరోజు అంబులెన్స్‌లో వచ్చిన ఓ పేషెంట్‌కి సైతం తాను ఉన్నానంటూ మంచి మనసును చాటుకున్నారు. మండపేట నియోజకవర్గం మడికి గ్రామంలోకి సీఎం జగన్ బస్సుయాత్ర ప్రవేశించగా, ఓ అంబులెన్స్ ఆ యాత్ర మధ్యలోకి వచ్చి ఆగింది విషయం తెలుసుకున్న సీఎం జగన్.. అంబులెన్స్‌లో వచ్చిన పేషెంట్‌ను కలిశారు. అతని బంధువులతో మాట్లాడగా, సహాయం కావాలని వారు సీఎం జగన్‌ను కోరారు. ప్రమాదంలో గాయపడి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న పేషెంట్‌కు మరింత సహాయం కావాలని సీఎం జగన్‌కు వారు విజ్ఞప్తి చేశారు. దానికి సానుకూలంగా స్పందించిన సీఎం జగన్.. అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఆ పేషెంట్ బంధువులకు తానున్నాననే భరోసా ఇచ్చారు సీఎం జగన్.

# ప్రజా సమస్యలపై పోరాడతా

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దిగ్గజ నేతలు ప్రచారంలో పాల్గొం టున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కేరళలోని పాలక్కాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గురువారం కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'రెండు భారతదేశాలు' ఉన్నాయన్నారు. ఒకటి బిలియనీర్లకు మాత్రమే సంబంధించింది. ఇక్కడ వారు కలలను నెరవేర్చుకోగలరు. మరొకదానిలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు అని అన్నారు. మన దేశంలో 70 కోట్ల కంటే ఎక్కువ సంపద ఉన్నవారు 22 శాతం మంది మాత్రమే ఉన్నారు. అలాగే రోజుకు రూ.100 కంటే తక్కువ సంపాదించే వారు 70 కోట్ల మంది ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. తన ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గురించి వ్యాఖ్యానించారు. భారతదేశంలో అత్యంత పేద వ్యక్తి గౌతమ్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 మంది భారతీయుల 16 లక్షల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, ఒక భారతీయుడు మరొక భారతీయుడితో పోరాడేలా చేయడమే బీజేపీ ఆలోచన అని అన్నారు. చివరికి, వారు చేసేదల్లా ప్రధాన మంత్రికి సన్నిహితంగా ఉన్న కొంతమందికి భారతదేశ సంపదను ఇవ్వడమే అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన కంచుకోట అయిన కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత, వయనాడ్ సమస్యలను దేశం, ప్రపంచం దృష్టికి తీసుకురావడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడి సమస్యలపై పోరాడతానని.. ప్రజలకు అండగా ఉంటానని ఆయన అన్నారు.

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ పవిత్రంగా ఉండాలని న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. ఆశించినది జరగడం లేదని ఎవరూ భయపడవద్దు అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు విని పించారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళలో జరిగిన మాక్ పోల్ గురించి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాసర్‌గోడ్‌లో మాక్ ఓటింగ్ జరిగిందని.. అక్కడ నాలుగు ఈవీఎంలను వీవీప్యాట్లతో సరిపోలిస్తే బీజేపీకి అదనంగా ఓట్లు వచ్చాయని తెలి పారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ వ్యవహారాన్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రి యలో పవిత్రత అవసరం అని.. అనుకున్న విధంగా జరగడం లేదని ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పారదర్శక ఓటింగ్ నిర్వహణ కోసం ఎలాంటి విధానాలను పాటిస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీంతో ఎన్నికల సంఘం తమ ప్రక్రియను న్యాయస్థానానికి వివరించింది.

# గగనతలంలో చైనా మిలటరీ ప్రాజెక్టులు

◆ అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోన్న చైనా..

◆ చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించింది..

◆ డ్రాగన్ ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుంది

◆ నాసా అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 :** చైనా అంతరిక్ష కార్యకలాపాలపై నాసా అధిపతి బిల్ నెల్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతకొన్నేళ్లు చైనా తాము చేపడుతున్న అంతరిక్ష కార్యకలాపాలను రహస్యంగా ఉంచుతోందని ఆయన ఆరోపించారు. అక్కడ తమ సైన్యం చేస్తున్న ఆపరేషన్లు బయటకు వెల్లడించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.దశాబ్దాలకాలం నుంచి చైనా అంతరిక్ష రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని నాసా చీఫ్ బిల్ నెల్సన్ తెలిపారు. కానీ డ్రాగన్ తాము సాధించిన ప్రగతిని అంతా ఎంతో రహస్యంగా దాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో చైనా పౌర కార్యక్రమాల పేరిట.. గగనతలంలో మిలటరీ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం చైనా బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా ఈ రంగానికి కేటాయిస్తుందని అమెరికా చట్టసభ్యులను ఆయన వెల్లడించారు. ఈ విషయంలో చంద్రుడిపైకి వెళ్లడం అమెరికాపై ఉన్న బాధ్యత అని గుర్తు చేశారు. అయితే అమెరికాకంటే చైనా ముందుగా అక్కడికి వెళ్తే.. ఇది మా ప్రదేశం అంటూ.. వేరే వాళ్లకి స్థానం లేదనే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నింటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. 2025 ఏడాదికి గాను నాసా బడ్జెట్ కేటాయింపుల అంశంలో భాగంగా అమెరికా ప్రతినిధుల సభకు ఆయన హాజరై.. చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఇటీవలే నాసా చంద్రుడిపై శాశ్వత నివాసం ఏర్పాటు కొరకు ఆర్టెమిస్ ప్రాజెక్టును చేపట్టింది. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ప్రాజెక్ట్ లను నాసా చేపట్టనుంది.

## మోదీతో ఎలాన్ మస్క్ భేటీ..?

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఏపిలో వేడెక్కిన రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

తమ ఓటు హక్కును ఎవరికి వేయాలని ఇప్పటి నుంచే చర్చించాలి. ఇందులో ఇరు పార్టీలకు పరోక్షంగా బిజెపి మద్దతు ఉండనే ఉంది. ఇప్పుడు బిజెపి టిడిపితో కూడా కలసి రాజకీయం చేస్తోంది. అందుకే రాజకీయ పార్టీల నేతలు చెప్పే మాటలు గుడ్డిగా నమ్మరాదు. ఎందుకంటే సాక్షాత్తు ప్రధాన మంత్రి ప్రారం భించిన రాజధాని అమరావతి నిర్మాణం గందరగోళంలో పడింది. ఐదేళ్లుగా రాజధాని లేకున్నా.. దాన్ని నిర్మించకున్నా బిజెపి కిమ్మనలేదు. ఇక్కడి స్థానిక నేతలు విమర్శలు చేసినా కేంద్రంలోని పెద్దలు మాత్రం నోరు మెదపలేదు. కారణం జగన్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారమే కారణం. అందుకే కేంద్రం నోరు విప్పలేదు. పోలవరంలో ముంపునకు గురైన లక్షలాది ఆదివాసులకు సరైన పరిహారం అందక కన్నీళ్లు పెట్టుకున్నా కూడా జాతీయ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న బిజెపి సడిచేయలేదు. వరదలు వచ్చినప్పుడు నిర్వాసితుల నానా కష్టాలు పడ్డా కేంద్ర రాష్ట్రాలు చోద్యం చూశాయి. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీ కరణ చేస్తున్నా జగన్ నోరు మెదపలేదు. కనీసం ఉక్కును కాపాడుకునేందుకు పోరా డలేదు. రాయలసీమ జిల్లా కర్నూలులో హైకోర్టు కల నెరవేరలేదు. వెనుకబడ్డ ప్రాంతాలు ఉత్తరాంధ్ర రాయలసీమల కు ప్రత్యేక ప్యాకేజీ అందనే లేదు. కృష్ణపట్నం ఓడరేవు చౌకగా అమ్మేశారు. తీర ప్రాంతమంతా కాలుష్య కారక ఫార్మా కంపెనీలు, ఇతరత్రా పరిశ్రమలతో మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నా పట్టింపు లేకుండా పోయింది. వీటికి తోడు అణువిద్యుత్ ప్రాజెక్టులు ఆంధ్ర ప్రజల నెత్తిన పెనుభూతంగా వేలాడు తున్నాయి. కులం ప్రాతిపదికన గ్రామాల్లో ఓట్లు చీల్చేస్తున్నారు. కులాలు, ప్రాంతాలుగా ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.అలాగే డబ్బులకు, మందు సీసాలకు ప్రజలు అమ్ముడు పోవడంతో ఓట్లను రాబట్టుకోవచ్చన్న దురాలోచనలో నేతలు ఉన్నారు. ఈ దుస్థితి నుంచి బయట పేడందుకు ప్రజలు ఆలోచన చేయాలి. తమ ఓటు విలువైందని గుర్తించాలి.

# బాబు,జగన్‌లు మనకు అవసరమా..?

(మొదటిపేజీ తరువాయి)

మరిచిందని విమర్శించారు. ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామన్నారని.. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. లెదర్ పార్కు హామీని సైతం మరిచారని ఆరోపించారు. మడకశిర నియోజకవర్గం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అనంతపురం జిల్లా మడకశిరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు.'ఏపీకి ప్రత్యేక హోదా సంజీవని లాంటిది. దానితో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. కానీ ఈ విషయంలో భాజపా మోసం చేసింది. కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని భాజపా.. రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. ఏపీ గురించి పట్టించుకోని జగన్ అవసరమా? హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. ఈ హామీని ఏఐసీసీ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 2.25 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేస్తాం. ప్రతి మహిళ పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తాం. పెద్ద కోటలు కట్టుకొని అందులో ఉండే జగన్.. ఎన్నికలు ఉన్నాయని 'సిద్ధం' పేరుతో బయటకు వస్తున్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలను ఆయన విన్నారా ? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడి పాలనలో ఎక్కడికి పోయిందని షర్మిల నిలదీశారు. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని టిడిపి, వైకాపా మోసం చేసింది.హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా విషయంలో బీజేపీ మోసం చేసిం ది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు. పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్‌లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం లో అధికారంలో వస్తే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుంది. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏడాదికి పెద్ద మహిళకు లక్ష



రూపాయల ఆర్థిక సహాయం చేస్తాం. వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తాం. గత 10 ఏళ్లు బాబు, జగన్ పాలన చూశారు. కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి. జాఖీ పాలన మళ్ళీ తీసుకువద్దాం. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారు. పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్? మడకశిర ఎమ్మెల్యేగా సుధాకర్ ను గెలిపించాలని, ఎంపీగా సమద్ షాహిన్‌ను గెలిపించాలని కోరుతున్నా' అని వైఎస్ షర్మిల అన్నారు.

### వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న

## నల్లగట్ల స్వామిదాస్ నామినేషన్



**తిరువూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** తిరువూరునియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లగట్ల స్వామిదాస్ గురువారం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ లీగల్ సెల్ కన్వీనర్,రేగళ్ల మోహన్ రెడ్డిఎ. కొండూరు మండల జెడ్పిటిసి సభ్యులుభూక్యా గనియా తదితరులు పాల్గొన్నారు.

### కాగిత నాయకత్వంలో వైసిపి నుండి తెలుగుదేశం జనసేన పార్టీలలోకి

## భారీ చేరికలు



**గూడూరు 18 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :**పెడన నియోజకవర్గం గూడూరు మండలం కాపు లేళ్ళగరువు గ్రామం నందు పెడన నియోజకవర్గం జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో తెలుగు దేశం జనసేన పార్టీలలోకి చేరిన వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పోతన స్వామి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ , తెలుగుదేశం - జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో జోరు పెంచిన ఉప్పాల హారికరాము



**బంటుమిల్లి 18 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా, లేదా అని అడిగి తెలుసుకుని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థిస్తున్నారు ప్రతి ఇంటికి వెళ్లిన ఉప్పాల రాముకు జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక కు మహిళలు పెద్ద సంఖ్యతో హారతులతో స్వాగతం పలికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు మాకు అందినాయని ఆయన చేసిన సంక్షేమమే ఈరోజు మా కుటుంబాలలో సంతోషంగా ఉన్నామని ప్రతి ఇంటికి వెళ్లిన రాముకు మహిళలు తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెడన నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### ఎంపీ కేశినేని నానితో వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

## జూపూడి ప్రభాకర్ మర్యాదపూర్వక భేటీ



**విజయవాడ, 18 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం - కేశినేని భవన్ వైయస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని దుశ్శాలువతో సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎస్సీల మద్దతు, తాజా రాజకీయ పరిణామాలు, ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ మర్యాద పూర్వక కలయికలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి కెనడి, పెనమలూరు వైఎస్ఆర్సిపి నాయకులు పండు, అనిల్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేదర సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## 24న పరమట శ్యామ్ కుమార్ నామినేషన్



**అమలాపురం ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి గా పరమట శ్యామ్ 24 న నామినేషన్ దాఖలు చేయనున్నారు. బుధవారం 10.42 నిమిషాలకు ఆయన రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేస్తారు. అభిమానులు అందరూ తరలి వచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్యామ్ కోరారు. 29 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కి సేవ చేసానని తనను కనీసం గుర్తించలేదన్నారు. నా జీవితంలో సగ భాగం పార్టీ కోసం కష్ట పడితే కనీసం పార్టీ పదవి కూడా రాకుండా అడ్డుపడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను శక్తిలేని వాడినని అభ్యర్థి కోటరీ ప్రచారం చేస్తుందని, తన శక్తి ఏమిటో వచ్చే ఎన్నికల్లో చూపుతానని శ్యామ్ అన్నారు. పార్టీ రెబల్ అభ్యర్థి గా పోటీ చేయడం బాధాకరమైనప్పటికీ తప్పని పరిస్థితి లో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించాలని శ్యామ్ కోరారు.

## దేవస్థానం, పల్లవ పాలెం, కేశవదాసుపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేసిన దేవ వరప్రసాద్



**సఖినేటిపల్లి. ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** టిడిపి, జనసేన, బి జె పి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ దేవస్థానం, పల్లవ పాలెం, కేశవదాసుపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొని అసెంబ్లీ స్థానానికి గ్లాస్ గుర్తుకు, పార్లమెంట్ అభ్యర్థి హరీష్ మాధుర్ కు సైకిల్ గుర్తుకు వెయ్యాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లోనియోజకవర్గ, టిడిపి పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు, ముదునూరి చినబాబు రాజు, మెడిచర్ల సత్యవాణి, మంగెన భూదేవి, బందెల పద్మ, తిరుమాని ఆచారి, ముప్పర్తి నాని, గుబ్బల ఫణి కుమార్, చాగంటి స్వామి, మందపాటి వెంకటేశ్వరావు, పోతాబత్తుల రాంబాబు, బెల్లంకొండ సత్యనారాయణ మరియు తెలుగుదేశం, జనసేన, బి జె పి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన తీర్థం పుచ్చుకున్న శేషురాజు

**మామిడి కుదురు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** గోగన్నమఠం గ్రామానికి చెందిన ఎట్కు సి పి నాయకులు పెన్మత్స విజయ రామ చంద్ర రాజు (శేషు రాజు) గ్రామ సర్పంచ్ అల్లు విజయ లక్ష్మి, సురేష్ బాబు , పొన్న మండ ఫీల్డ్ లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కుసుమ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి దేవా వర ప్రసాద్ సమక్షం లో జన సేనలో చేరారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి దేవా వర ప్రసాద్ శేషు రాజు కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. దేవా వర ప్రసాద్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరినట్లు శేషు రాజు చెప్పారు

### కాకినాడ జిల్లాలో నాలుగు అసెంబ్లీ, ఒకటి పార్లమెంటుకు నామినేషన్లు దాఖలు

**కాకినాడ ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో నలుగురు, కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్ దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జే నివాస్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి అన్నవరం పితాని ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక సెట్ నామినేషన్, కాకినాడ సిటీ అసెంబ్లీ నుంచి టేకుమూడి శ్రీనివాసరావు, వినుకొండ వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావులు ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు.కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా భవాని శంకర్ ప్రసాద్ మెర్ల రెండు సెట్లు నామినేషన్లను దాఖలు చేసినట్లు కలెక్టర్ నివాస్ ఆ ప్రకటనలో వివరించారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

## ఎన్డీఏ కూటమి సమన్వయ సమావేశం దగ్గుపాటి పురందరేశ్వరి పిలుపు



**కోరుకొండ, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** రాజమహేంద్రవరం లోక్ సభ నుండి బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని రాజమండ్రి బిజెపి ఎన్డీఏ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కోరుకొండ మండలం బూరుగు పూడి గ్రామంలోని ద్వారకంలోని ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన రాజానగరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఓడించేందుకు రాష్ట్రంలో ఎన్డీఏ విజయానికి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు సమన్వయంతో పనిచేయాలని పురందరేశ్వరి అన్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా తనను, రాజనగరం శాసనసభ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ను గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈరాష్ట్రంలో అభివృద్ధి లేదని, పరిశ్రమలు రాలేదని ఎస్సీలపై దాడులు పెరిగాయని, బీసీల సంక్షేమం లేకుండా పోయిందని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసటికీ ఆ సామాజిక వర్గాలలో ఏ ఒక్కరికి మేలు జరగలేదన్నారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో విజయం సాధించడం కోసం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో సైనికుల్లా పనిచేయాలని కోరారు. రాజానగరం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజానగరం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, టీడీపి నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి పొత్తు ధర్మం పాటిస్తున్నారన్నారు. ప్రజలు మన వైపే వున్నారని, అయితే 20 వేల దొంగ ఓట్లు వున్నాయని, ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు.నియోజకవర్గం సాగు నీరు పుష్కలంగా అందిస్తామన్నారు. టీడీపీ, జనసేన హామీలను వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయన్నారు. పురందరేశ్వరి కేంద్రమంత్రి అవుతారని,ఇక్కడ నాకు గ్లాస్ కి ఓటెయ్యండని పిలుపు నిచ్చారు. బొడ్డు నేను కృష్ణార్జునుడులా యుద్ధం చేస్తాం అన్నారు. బొడ్డు వెంకట రమణచౌదరి మాట్లాడుతూ, ఆత్మీయ సమావేశం మూడు పార్టీలు కలిసి నిర్వహించుకున్నామని తెలిపారు. టిడిపికి బలమైన క్యాడర్ ఉందన్నారు. మొన్న జరిగిన సమావేశంలో సైకిల్ లేదన్న ఆవేశం చూపారని, మొన్న సమావేశం డిస్టర్బ్ అవ్వడం వల్ల క్షమాపణ కోరారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మన ఎంపీ గా రాబోతున్నారని అన్నారు. బురదలో ఉన్న కమలం లాంటి వారు పురందేశ్వరి అని ఆమెను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల విజయం కోసం ఓట్లు ట్రాన్స్ఫర్ అయ్యేలా చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులురాజమహేంద్రవరం అభ్యర్థి పురందరేశ్వరి, రాజనగరం అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ల విజయానికి కృషి చేయాలి అన్నారు. ఎన్ టీ ఆర్ శక్తులు అన్నీ ఆమెలో వున్నాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో దేశంలో 400 ఎంపీలలో మన ఎంపీ ఒకరు కావాలి మంచి మెజార్టీ ఇవ్వాలన్నారు. ఎక్కడిక్కడ ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయ్యే లక్ష్యంతో పని చేయాలని, కమలం, గ్లాస్ కి ఓటు వేయండని,వచ్చే సారి బొడ్డుకి అవకాశం వస్తుందని, ఎన్టీఆర్ ఆసిస్సులు, ఉంటాయన్నారు. ఈసమావేశంలో ఏపీ ఆర్ చౌదరి, ఎన్ వి చౌదరి, కాశీరాం, తనకాల నాగేశ్వరరావు, పోలిన సూరిబాబు, జనసేన నాయకులు తోట రాజు, అడపా శ్రీనివాస్, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, మోది సత్తిబాబు, టీడీపీ నాయకులు కంటే కేశవరావు, తెలగంశెట్టి శ్రీను, వలవల రాజా, కందుల బాబురాయుడు, మళ్ళ అప్పలనరసారావు నియోజవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైసీపీ నుండి టిడిపిలో చేరిన కార్యకర్తలు



**ఐ.పోలవరం. ఏప్రిల్ 18. (ఆంధ్రపత్రిక) :** గుత్తెనదీవి, జి వేమవరం గ్రామాల నుండి మండల శెట్టిబలిజ నాయకులు కొప్పిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ సి పి పార్టీలో విసుగు చెంది సుమారు 60 మంది వై ఎస్ ఆర్ సి పి పార్టీని వదిలి టిడిపిలో చేరారు.ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,బిజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి గణేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు వివరించి రాబోయే సార్వత్రికా ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన, బిజేపి పార్టీల నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయుచున్న దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు),ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను అఖండ మెజారిటితో గెలిపించుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,బిజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) మాట్లాడుతూ మీ గ్రామం అభివృద్ధి చెందాలి అంటే మళ్ళి నన్ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించి శాసన సభకు పంపాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు బిసి లకు పెద్ద పీట వేస్తుందని అందుకే బిసి లకు రక్షణ చట్టం,50 సంవత్సరాలకే పెన్షన్ అలాగే పెన్షన్ నెలకు 4 వేలు పెంచిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ అన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ కార్పోరేషన్ ను ఉత్సవ విగ్రహంగా చేశారని మండిపడ్డారు. కేవలం కార్పోరేషన్ పదవులు ఇచ్చి దానికి ఎటువంటి నిధులు సమకూర్చని ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో రెడ్డి వెంకటేశ్వరావు,విత్తనాల నాగేశ్వరావు,యనమదల సత్యనారాయణ, మట్టపర్తి అప్పారావు,మట్టపర్తి శ్రీను,మట్టపర్తి శ్రీనివాస్,విత్తనాల అంజి,చప్పిడి భాను మూర్తి,వాసంశెట్టి కొండయ్య,రెడ్డి శ్రీనివాసరావు,దునబోయిన అబ్బులు,గుత్తుల మూర్తి,కడలి చంటి, కడలి వెంకటేశ్వరావు,రెడ్డి భాను,కొప్పిశెట్టి రామకృష్ణ,గురజాపు రామకృష్ణ,చప్పిడి శ్రీను,గురజాపు శివ శంకర్,నాయుడు ధనబాబు,రెడ్డి సాయి, గుత్తుల కొండబాబు,చప్పిడి మధుబాబు, యనమదల దుర్గారావు,గుత్తుల దుర్గాప్రసాద్,గుత్తుల సుబ్బారావు,యల్లమెల్లి శ్రీను,యల్లమెల్లి సత్తిబాబు,మట్టపర్తి లక్ష్మణరావు,మట్టపర్తి కిషోర్,చప్పిడి ప్రసాద్,బొక్కా సూర్య వంశీ,కుడుపూడి శివ,గురజాపు వలిబాబా,తాళ్ళ జాన్,తాళ్ళ రాజు,కడియాల సురేష్,విత్తనాల శ్రీను,చప్పిడి సాయి కుమార్,బొక్కా శ్రీను,దొంగ పెద అప్పారావు,దొంగ గురుమూర్తి,దొంగ సత్యనారాయణ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి,గుద్దటి జమ్మి,వనచర్ల వెంకటేశ్వరావు,లంకలపల్లి బుల్లియ్య,చోడిశెట్టి బ్రహ్మనంధం,పెంట రవి,మద్దిశెట్టి పురుషోత్తం, చిక్కాల శ్రీనివాస్,కోళ్ళ వీరబద్రం,ఇందుగుల రామకృష్ణ,లంకలపల్లి జమ్మి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు బాసటగా నిలిచింది టీడీపీ అధినేత చంద్రబాబే

**- ఉమ్మడి మేనిఫెస్టోలో బీసీ డిక్లరేషన్ను చేర్చడమే దీనికి నిదర్శనం**

**- జైహో బీసీ సభలో అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి**



**అమలాపురం, ఏప్రిల్ 18. (ఆంధ్రపత్రిక) :** బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, వారికి ఎప్పుడూ బాసటగా నిలిచే నాయకుడు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాత్రమేనని కూటమి ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. బీసీల రక్షణ దిశగా ప్రత్యేక చట్టం తీసుకు వచ్చే లక్ష్యంతో బీసీ డిక్లరేషన్ చేయడంతో పాటు ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చడమే దీనికి నిదర్శనమని తెలిపారు. అమలాపురం మండలం నక్క రామేశ్వరం, సామంతకుర్రు గ్రామాల్లో గురువారం నిర్వహించిన జైహో బీసీ సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. బీసీల సాధికారతకు ఎన్నో చర్యలు చేపట్టడంతో పాటు సబ్సిడీపై కార్పొరేషన్ రుణాలతో ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసిందని విమర్శించారు. ఈ దుర్మార్గ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, బీసీల ఆత్మబంధువు చంద్రబాబు సారధ్యంలోని ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు.

### శారదా మెటల్స్ అధ్వర్యంలో

## ప్రజా టాయిలెట్ బిల్డింగ్, టెక్నికల్ సెంటర్లు ప్రారంభం



**కొత్తవలస ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) ;** మండలంలో శారదా మెటల్స్ అధ్వర్యంలో ఉచిత ప్రజా టాయిలెట్ బిల్డింగ్, టెక్నికల్ సెంటర్ ప్రారంభం జరిగింది,గురువారం కొత్తవలస జంక్షన్, జెడ్పీ హై స్కూలు దగ్గర, కొత్తూరు గ్రామంలో రెండు బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేశారు, కొత్తు రులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పెట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో శారదా మెటల్స్ యాజమాన్యం ప్రభాత్ మోహన్ (జి ఎం హెచ్ ఆర్) కే, విజయ భాస్కర్ జి ఎం సివిల్ హేచ్, సన్యాసి రావు (ఏ జి ఎం హెచ్ ఆర్) సూర్య భాస్కర్ ఎ జి ఎం హెచ్ ఆర్) శంకర్ ( హెచ్ ఆర్)650మంది కొత్తవలస స్కూల్ విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ధర్మశ్రీ ప్రచారం



**చోడవరం ఏప్రిల్18(ఆంధ్రపత్రిక) ;** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. చోడవరంలోని కోపరేటివ్ కాలనీలో ఉన్న ఆపదహర శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని కోపరేటివ్ కాలనీ, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేసి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి గాడి కాసులమ్మ, జడ్పిటిసి సభ్యులు మారిశెట్టి విజయ శ్రీకాంత్, కందర్ప గౌరీ శంకర్, జ్యోతిల రమేష్, ఓరుగంటి నెహ్రూ, దేవరపల్లి సత్య, పుల్లేటి వెంకటేష్, పుల్లేటి వెంకట్రావు, వడ్డాది నరసింహమూర్తి పంతులు, పందిరి శ్రీనివాసరావు, బొడ్డు ప్రసాద్, ముప్పిరెడ్డి సూర్యనారాయణ, బగ్గు శ్యామల, అల్లాడ భవాని, మడక అన్నపూర్ణ, ఎర్రా దేవి తదితరులు పాల్గొన్నారు

# గెలుపు కోసం కలిసిన ఇద్దరు మిత్రులు





**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** టీడిపి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, బిజెపి నేత మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ఉమ్మడి ప్రెస్ మీట్ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా..బాపట్ల మున్సిపాలిటీలో ఇప్పటి వరకు ఎన్నికలు జరగకుండా వైసిపి కమిషనర్ ను అడ్డుపెట్టుకుని ఏకగ్రీవ నిర్ణయాలతో ఎమ్మెల్యే కోన ఎంతో అవినీతి ఎక్కువగా చేశారు.అన్నం సతీష్ ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో పట్టణంలో తాగునీటి సమస్య రాలేదు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామి పథకం పనులు కేటాయించకపోవడంతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.వైసిపి ని నమ్మిన వారిని కూడా ఎంతో ఇబ్బందులు పెట్టారు.రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరిగేలా చూడాలి.బాపట్ల మున్సిపల్ చైర్మన్ గా జనరల్ కేటగిరిలో ఆనవాయితీగా కేటాయిస్తున్న కాపు సామాజిక వర్గం నుంచి టీడిపి కూటమి అభ్యర్థిని ఎంచుకున్నారు.అందరం కలిసి గౌరవంగా కోనా రఘుపతిని ఇంటికి పంపించేందుకు కలిసి పోరాటం చేద్దాం.మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పార్టీ కార్యాలయంలో వచ్చిన వెంటనే నా బాడీలో వైబ్రేషన్ వచ్చింది.నేను పార్టీలో లేకపోయినా టిడిపి కుటుంబ సభ్యులతో మంచి సంభంధాలు కొనసాగుతున్నాయి.మరో ఆలోచన లేకుండా కూటమి అభ్యర్థులు నరేంద్ర వర్మ, కృష్ణ ప్రసాద్ ను గెలిపిద్దాం.ఎటువంటి అనుమానాలు అపోహాలు లేవు.. సతీష్ కు నరేంద్ర కు మధ్య విభేదాలకు ఉన్నాయి కలిసి చేస్తారా లేదా అనేది చాలా మంది చర్చించుకున్నారు.నేను టికెట్ ఆశించిన మాట వాస్తవమే.. బ్యాలెట్ లో నా పేరు ఉండేలా టికెట్ కోసం బిజెపి తరుపున ప్రయత్నం చేశా.నరేంద్ర నేను 25 ఏళ్లు నుంచి మంచి మిత్రులం.. ఇద్దరి మధ్య ఎటువంటి బేధాలు విభేదాలు లేవు.. అపోహాలు ఏమి పెట్టుకోవద్దు.. ఇద్దరం మంచి స్నేహితులం.. కలిసి ఎన్నికల్లో పని చేస్తున్నాం.. గెలుస్తాంఈ ఎన్నికల్లో తప్పక గెలిచి తీరాలి.ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీ నేతలకు అవకాశం ప్రజలు ఇవ్వాలి. నియోజకవర్గంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి.గతంలో తాగునీటి కోసం ప్రజలు ఇంతలా భాద పడిన పరిస్థితి ఎప్పుడు లేదు. ఈ ఐదేళ్లలో చూశాం .అధికారంలో ఉన్న సమయంలో తాగునీరు సాగునీరు కోసం నేను స్వయంగా నేను ఉన్న పార్టీ పెద్దలతో గొడవ పడి నీరు అందించా.రైతులు నియోజకవర్గంలో బాగా ఇబ్బందులు పడ్డారు.సరైన ప్రణాళిక ప్రజలను రైతులను నష్టపోయేలా చేశారు.గత టీడిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎన్ని రోడ్లు వేశారు. ఎన్ని చెరువులు తవ్వారు ఎంత అభివృద్ధి జరిగింది. వైసిపి పాలనలో ఎంత జరిగింది ప్రజలు గమనించాలి.10 వేల రూపాయలు బ్యాంక్ ఖాతాల్లో వేసి 20 వేలు పన్నుల రూపంలో దోచేసేసారు.రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది ఎన్డీఏ కూటమి నే..బాపట్లలో నరేంద్ర వర్మ గెలవబోతున్నారు . ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అందరం కలిసి ప్రతి సమస్యను పరిష్కరించు కుందాం.మున్సిపాలిటీ ఎన్నికలు జరగకుండా తన వాళ్ళనే పెట్టుకుని తన ఇష్టం వచ్చినట్టు పాలన సాగించారు.మున్సిపాలిటీలో గ్రామాలు విలీనం చేయటం వలన పన్నులు పెరిగాయి కానీ ప్రజలు గ్రామాల్లో అభివృద్ధి జరగలేదు.ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే విలీనం చేసిన గ్రామాలను తొలగిస్తాం.మున్సిపాలిటీలో 34 వార్డులో అన్నీ సమస్యలు పరిష్కరిస్తాం.మున్సిపాల్టీని గతంలో ఉన్న విధంగా కొనసాగిస్తాం.మన వల్ల ఎవరు భాద పడకుండా పనిచేద్దాం.ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలు స్వతంత్రంగా బ్రతికేలా చూస్తా..నరేంద్ర ఏది ఉన్నా మోహం మీద చెప్పటం అతని నైజం. ఒకరికి కీడు చేయాలి అని ఎప్పుడూ ఉండదు, భాద ఇబ్బంది పెట్టాలని ఎప్పుడు ఆలోచన చేయడు.నరేంద్ర గెలిస్తే నేను గెలిచినట్టు సంతోషిస్తా.. నరేంద్ర ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా .మన టార్గెట్ మన గెలుపు.. ఉన్న విభేదాలు అపోహాలు పక్కన పెట్టండి. కుటుంబం అంతా ఒక్కటి గా నడుద్దాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనా బిజెపి నేతలకు అవకాశం ఉంటుంది. కష్ట పడి పనిచేయండి.ఎన్డీయే కూటమి అభ్యర్థిని గెలిపించటమే లక్ష్యం గా పనిచేద్దాం.మ్మడిగా పని చేసి ఉమ్మడిగా గెలిపించి ఉమ్మడిగా ఫలాలు అనుభవిద్దాం..కలిసి వ్యాపారం చేశాం.. కలిసి రాజకీయాల్లో పనిచేస్తున్నాం..గెలిచి తీరుతాం...

## సమాజ వాది పార్టీ బాపట్ల ఎంఎల్ఏ అభ్యర్థిగా మేధా



**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):**సమాజ వాది పార్టీ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో సమాజ వాది పార్టీ జిల్లా అధ్య క్షులు మేధా శ్రీనివాసరావు సమాజ్ వాది పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారంతోనే అంబేద్కర్, పూలే ఆశయాల సాధిస్తామ న్నారు. సమాజవాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ పూలే ఆశయ సాధనకు రాజ్యాధికారమే పరమావధి అని బీసీ బడుగు బలహీన బహుజన వర్గాలలో చైతన్య అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. బడుగు బలహీన వర్గాలు,బీసీలు ప్రతి ఒక్కరు సమాజవాది పార్టీ ఐక్యపరచినా తనను ఆయన గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## బాపట్లలో తొలిరోజు 7 నామినేషన్లు



**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల అధికారి కార్యాలయం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన రక్షణ చర్యలను పోలీసులు చేపట్టారు. కార్యాలయంలో నుండి 100 మీటర్ల పరిధిలో నలుమూలల బ్యారికెడ్లు ఏర్పాటు చేశారు. తొలి రోజు 7 నామినేషన్లు దాఖలు అయ్యాయనీ బాపట్ల అసెంబ్లీ ఎన్నికల అధికారి సిహెచ్ శ్రీధర్ తెలిపారు.వీరిలో వివరాలు ప్రకారం.1, కటికల సౌభాగ్యరావు (స్వతంత్ర) 2,కోన రఘుపతి(వైసిపి)3, కోన రమాదేవి( వైసిపి)4, దేవరకొండ రాజేశ్వరరావు( పిరమిడ్ పార్టీ )5,గుదే రాజారావు( బిఎస్పి) రెండు సెట్లు, 6,దోనెపాటి షాలిని (స్వతంత్ర) అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు వివరించారు.

## పేదలకు పట్టెడన్నం పెట్టడం మహాకార్యం



**పొన్నూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** పేదలకు పట్టడం పెట్టడం మహా పుణ్యకార్యం అని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ అన్నారు.ప్రతి ఒక్కరికి అన్నం పెట్టాలి అనే నినాదంతో మొదలుపెట్టిన అన్నదాన సుఖీభవ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దిశెట్టి పిచ్చేశ్వర రావు 2వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకాం ంతోఅన్నదానం నిర్వహించడం జరిగింది.అన్నదానం నిర్వహిస్తే ఎం దరో నిరుపేదల ఆకలి తీర్చిన వారు అవుతారని సూచించా రు.ఈ కార్యక్రమం చేయడానికి సహకరించిన వాసు కు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వర్ధంతి సందర్భంగా అ చిలకపాటి సింహాద్రి పందిటి గోపి భాస్కర్ ,శారద పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్

**ముస్లింలు వైసీపీకీ మద్దతుగా నిలవాలి - వైయస్సార్ అందించిన నాలుగు శాతం రిజర్వేషన్ వల్లే ముస్లిం సమాజానికి మేలు -ముస్లిం లను కుటుంబ సభ్యుల్లా భావించే వ్యక్తిత్వం ముఖ్యమంత్రి-బాపట్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ -వచ్చేది జగనన్న ప్రభుత్వమే**



**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** ముస్లిం మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక షాదీ ఖానాలో జరిగిన ముస్లిం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లింల అభ్యున్నతి కోసం వైసిపి ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను తెచ్చి వారికి సంక్షేమాన్ని అందించిందని అన్నారు. నాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అందించడం వలన నేడు ఎందరో ముస్లిం యువత డాక్టర్లు ఇంజనీర్లు లాయర్లు వంటి ఉన్నత చదువులు చదివి నేడు ఉన్నత స్థానంలో ఉన్నట్లు గుర్తు చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జెండా ఎజెండా మైనారిటీల పరిరక్షణ కోసమే అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి కట్టుబడి పనిచేస్తారని తెలిపారు. ఈ విషయాన్ని ఆయన పలుమార్లు స్పష్టం చేశారని పేర్కొన్నారు.వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన సందర్భంగా స్థానిక ఇస్లాంపేట్ లోనీ వైసీపీ మైనార్టీ నాయకులు ఆసిఫ్ హుసేన్ నివాసంలో మధ్యాన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసిఫ్ హుస్సేన్ బంధుమిత్ర వర్గం ఎమ్మెల్యే హాఫీజ్ ,వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ భాష లను పూలమాలలు శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వైసీపీ మైనార్టీ నాయకులు తౌసిఫ్ హుసేన్, అంజుమన్ కమిటీ సభ్యులు,ముస్లిం వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో పెట్టుబడుల్లో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది

**టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి గళ్ళా మాధవి.**



**గుంటూరు : ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్రజలను చైతన్య పరుస్తూ సాగే పెడల్ ఫర్ ప్రోగ్రెస్ (సైకిల్ యాత్ర) ను నియోజకవర్గంలో జరిగే.యాత్రను విజయవంతం చేయాలని మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో చేపిట్టిన సైకిల్ యాత్రను గుంటూరు పశ్చిమ తెలుగుదేశం అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి ప్రారంభించారు. ముందుగా వేళాంగిణి నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మ్మొదలు పెట్టారు. ఈ సందర్భముగా మాధవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్య లు తెలుసుకునేందుకే సైకిల్ యాత్ర చేస్తున్నామన్నారు. యువత చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. ఐదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువకులు రోడ్లపై తిరుగుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అభివృద్ధి లేక ఆంధ్ర ప్రదేశ్ అల్లాడిపోతున్న పరిస్థి తుల్లో చంద్రబాబు నాయుడు లాంటి దూరదృష్టం కలిగిన నాయ కత్వం అవసరత ఉందని రానున్న రోజుల్లో టిడిపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం లో నడిపిస్తూ ఉపాధి అవకాశాలతో పాటు అన్ని అంశాలను కూ డా ముందుకు సాగిం చే నాయకత్వం చంద్రం నాయుడుకే సొంత మని అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, రావె ళ్ల వెంకటరమణ పార్లమెంట్ అధ్యక్షుడు, వంశి కృష్ణ, నియోజ కవర్గ అధ్యక్షులు తెలగతోటి సుధీర్, వడ్లమూడి వెంకటేస్వరావు, పాల్గొన్నారు.

## 27న నగరానికి రానున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**లెట్స్ ఓట్ సంస్థ నాయకులు సిఎస్ నాయుడు**

**గుంటూరు , ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక ):** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువ ఓటర్లను చైతన్యపరిచేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ఈనెల 27వ తేదీ ఉదయం ఏడు గంటలకు బృందావన్ గార్డెన్స్ నుండి స్థానిక బ్రాడీపేట అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు జరిగే విద్యార్థుల యువజన ప్రదర్శనలో పాల్గొని సందేశం ఇస్తారని 'లెట్స్ ఓట్' స్వచ్ఛంద సంస్థ బాధ్యులలో ఒకరైన సి ఎస్ నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉదయం 'లెట్స్ ఓట్' సంస్థ సభ్యులు స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వాకింగ్ ట్రాక్ వద్ద ప్లే కార్డ్స్ పట్టుకొని, కరపత్రాలను పంచుతూ, చైతన్య గీతాలు ఆలపిస్తూ ఓటర్ల కు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సిఎస్ నాయుడు మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ గత పది సంవత్సరాలుగా జాతీయ స్థాయితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజాస్వామ్యం మనుగడలో ఓటర్ యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేస్తున్నది అన్నారు. లెట్స్ ఓట్ సంస్థ రాజకీయాలకి అతీతంగా తమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ఓటరు తమకు నిచ్చిన పార్టీకి ఓటు వేసే స్వేచ్ఛతో పాటు సుపరిపాలనకు, తమ అభివృద్ధికి, సంక్షేమం కోసం పాటు పడే నాయకులను ఎన్నుకోవాలని ఉద్దేశంతోనే లెట్స్ ఓట్ సంస్థ ప్రజలను, యువ ఓటర్లను జాగృతం చేస్తుందని వివరించారు. విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు బుల్లి కుమార్, జీవిత భీమా సంస్థ యూనియన్ నాయకులు సీతా రమేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం లోని మే నెల పదవ తేదీ వరకు అపార్ట్మెంట్స్, పార్కులు, వాకింగ్ ట్రాక్స్ వంటి చోట్ల లెట్స్ ఓట్ సభ్యులు ప్రతిరోజు ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం మాల కొండయ్య, జిల్లా చాప్టర్ కన్వీనర్ టి బాలాజీ శ్రీనివాస్, ప్రొఫెసర్ శివాజీ, లక్ష్మీనారాయణ రెడ్డి, తేజో కృష్ణ, ఇందిరా, పద్మజ, వేణు శ్రీ, హేమలత, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా... నీకు ఇదే నా ఆశీర్వాదం...

**ఎన్నికల ప్రచారంలో దూళిపాళ్లకు ప్రజా ఆశీర్వాదం**

**అన్ని వర్గాలను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ధూళిపాళ్ళ**

**ప్రజా మద్దతు ఆయన వెంటే అంటున్న పార్టీ శ్రేణులు**



**పొన్నూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** అయ్యా నీకు ఇదే నా ఆశీర్వాదం అంటూ ఓ పెద్దాయన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకు ఆశీస్సులు అందించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 6 వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు అభివాదం చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. ప్రజల మద్దతు పెద్ద ఎత్తున కూడగట్టే పనిలో ధూళిపాళ్ళ నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా బాబుషూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ధూళిపాళ్లకు తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తారని ఆయన హామీ ఇస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టిన మాతృ భూమిని మర్చిపోకూడదు : కోనా వెంకట్

**2024 లో స్టూడియో నిర్మాణం గోల్ -ఫిల్మ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు- రాజకీయం అనేది క్రీడ కాదు అది బాధ్యత-నా ఓటు ఆధార్ బాపట్ల లోనే ఉంది-నేను స్టానికుడిని**



**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** బాపట్లలో సినీ స్టూడి యో పెట్టాలని 14 లోనే పెట్టాలని అనుకున్నాను.నాకు విశాఖపట్నం లో పెట్టాలని అడిగినా కాదు అన్నాను.కానీ మాతృ భూమిలో పెట్టాలని అనుకున్నాను.నా ప్రతి సిని మాలో సముద్రం ఉంటుంది.ఇక్కడ స్టూడియో ఏర్పాటు వల్ల ఇక్కడ వాణిజ్యం పెరుగుతుంది.ఉద్యోగ కల్పన వస్తుంది. కూలీ పనులు వస్తాయి.14 లో ప్రభుత్వ సహకారం లేదు.19 లో పెట్టాలని అనుకున్నా ప్రతి పక్ష మాటలకు హర్ట్ అయ్యాను.నా ప్రతి పనికి ప్రతి పక్షం ఆరోపణ చేయ డం వలనే దూరంగా ఉంటూ వచ్చాను.స్టూడియో కు కొన ప్రభాకర రావు పేరు పెడుతాను.వచ్చే ప్రభుత్వంలో నా గొల్ గా పెట్టుకుంటాను.అలాగే ఫిలిం ఇన్స్టిట్యూట్ పెడతాను.దేశ వ్యాప్తంగా ఇక్కడ విద్యార్థులు వచ్చి సినిమా గురించి నేర్చుకునేలా ఏర్పాటు ఉంటుంది. పూనే,హైదరాబాద్ లో లాగా బాపట్లలో ఫిలిం ఇన్స్టిట్యూట్ పెడతాను.ప్రస్తుతం డిజిటల్ మీడియా పెరిగింది. కొత్త కొత్త కథలకు ఆస్కారం ఉంది. పెద్ద పెద్ద సంస్థలు వస్తున్నారు.భారత దేశంలోనే గొప్ప అధ్యాపకులను తెచ్చి బోధన చేయిస్తాను.25 ఏళ్లుగా మైనార్టీ వర్గం అయినా మా కుటుంబాన్ని ఆదరించి నందుకు,ప్రజల మా పై పెట్టుకున్న నమ్మకంఏమిచ్చి రుణం తీర్చుకుంటాము.ప్రజల కు సేవ చేయడమే మేము తీర్చుకునే రుణం.నా దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం పని చేస్తాము. మంచి చేసేది చెప్పాలి.

వందకు వంద శాతం మార్కులు రావు. ఈ ప్రభుత్వం కు 80 శాతం మార్కులు వచ్చాయి.ఒక్కొక్క పార్లమెంటు ను ఒక జిల్లా చేయాలన్న ఆలోచన 14 ఏళ్లు పని చేసిన చంద్ర బాబు కు ఎందుకు రాలేదు. ఈ ప్రభుత్వంలో మంచి జరిగింది.సచివాలయాల ఏర్పాటుతో ప్రజల వద్దకే పాలన.విలేజ్ క్లినిక్ లు,అర్ బీ కే సెంటర్ లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ . ఏ పీ కి జగన్ మళ్ళీ కావాలి. వాలంటీర్ వ్యవస్థ విప్లవం. ఆ విప్లవానికి సొంత పార్టీ నాయకులే కొట్టుకు పోయారు.పనులు కావాలంటే నాయకులతో పని లేదు. వాలంటీర్ ను కలిస్తే పని ఐపోతుంది.రేపు తెదేపా ప్రభుత్వం వచ్చినా వాలంటీర్ వ్యవస్థ కొనసాగి స్తారు.గతంలో మండల వ్యవస్థ ఎన్టీఆర్ తెచ్చారు.తర్వాత ప్రభుత్వాలు కొనసాగిస్తున్నట్లు.వాలంటీర్ వ్యవస్థ కూడా అంతే. ఈ రాష్ట్రానికి జగన్ అవసరం.ఉన్న పథకాలు కొనసాగాలంటే జగన్ కావాలి. నాడు నేడు రెండు విడుతలు అయ్యా యి.ఇంకా జరగాలి.మెడికల్ కళాశాల ల నిర్మాణాలు పూర్తి అవ్వాలంటే జగన్ ప్రభుత్వ రావాలి.కావున ప్రజలు దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆదరించాలి.రఘుపతి చేసిన,చేస్తున్న మంచిని ప్రోత్సహించాలి.సాగర మాల ప్రాజెక్ట్ పూర్తి అవ్వాలంటే జగన్ రావాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ జగన్ రావాలి.

## టీడీపీకి మరోసారి ప్రజలు ఓటుతో వేటు వేయడం ఖాయం

**జగనన్న పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేయగల నాయకుడు జగనన్న. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని.**





**గుంటూరు , ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక ) :** టీడీపీ అధికారంలో ఉండగా ఎన్ని దౌర్జన్యాలు చేసిందో, ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ప్రజలందరికీ తెలుసని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 18, 52 డివిజన్లలో గురువారం మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగనా ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము పొందిన లబ్ధిని ప్రజలు పదే పదే మంత్రి వద్ద ప్రస్తావిస్తూ ఆనందం వ్యక్తంచేశారు. తమ ఓటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకే అంటూ అడుగడుగునా ప్రజలు స్పష్టం చేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో రెండున్నర లక్షల కోట్ల సంక్షేమం ప్రజలకు నేరుగా అందిందని చెప్పారు. లక్ష కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు ఆచరణ రూపం దాల్చాయని తెలిపారు. రాష్ట్రంలో గతమెన్నడూ ఎరుగనంత అభివృద్ధి ఈ ఐదేళ్లలోనే జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి సమన్వయం చేయగల పాలనాదక్షుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో వరుసగా రాష్ట్రం నంబర్ వన్‌లో నిలుస్తోందని, ఇది తాము చెబుతున్న విషయం కాదని, కేంద్ర ప్రభుత్వ నివేదికలో స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయని వివరించారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, నిన్నటి దాకా సంక్షేమం చేస్తే శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన వాళ్లు ఈ రోజు తాము అంతకంటే ఎక్కువ సంక్షేమం చేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. వారి మాటల్లోనే మోసం స్పష్టంగా తెలుస్తోందన్నారు. వాస్తవానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మింగేసిందని తెలిపారు. మిగతా మూడేళ్ల పాలనలోనే జగనన్న ఇంత అభివృద్ధి చేయగలిగారని చెప్పారు. జగనన్నకు మరో ఐదేళ్లు అవకాశం ఇస్తే ఇంతకు మూడింతలు అభివృద్ధి చేసి చూపిస్తారని పేర్కొన్నారు.

### గుంటూరు వెస్ట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

గుంటూరు వెస్ట్ నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ అభ్యర్థి విడదల రజిని అన్నారు. మంత్రిగా నగరంలో అభివృద్ధికి చేయూతనందించానని, వెస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. మనతో మన రజినమ్మ కార్యక్రమంలో భాగంగా మంత్రి రజిని 20వ డివిజన్‌లోని నల్లచెరువు 17, 18, 19, 20 వ లైన్లలో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు మంత్రి రజినికి ఎదురేగి ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ పాలనలో తామంతా లబ్ధి పొందామని, తమ మద్దతు ఫ్యాను గుర్తుకే నని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 20వ డివిజన్ వైఎస్సార్ సీపీ డివిజన్ నాయకులు కంతేటి శ్యామ్, ఖాజా మొహియుద్దీన్, శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రవి, నాగూర్, ఇర్ఫాన్, జుబేర్, టెంట్ హౌస్ బాబు, ఇబ్రహీం, బాబు తదితరులు పాల్గొన్నారు. 52వ డివిజన్‌లో చంద్రయ్య నగర్, రజక కాలనీ, సగర కాలనీ 16 వల్కెనులో పర్యటించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్, మాజీ కార్పొరేటర్ ఆలా సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు మాదాల కిరణ్, కడియం రామాంజనేయులు, రెడ్డి కోటేశ్వరరావు, మద్దుల రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి ఆటోనగర్ అభివృద్ధికి సహకారం

## తెనాలి ఆటోనగర్ అసోసియేషన్ సమావేశంలో పెమ్మసాని



**గుంటూరు : ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక ):** ఆటోనగర్ లో వ్యాపారులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. అవినీతిని తగ్గించే ప్రయత్నం చేస్తాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. తెనాలిలోని స్థానిక ఆటోనగర్ అసోసియేషన్ హాల్లో గురువారం జరిగిన సమావేశానికి నాదెండ్ల మనోహర్ తో కలిసి పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ అమెరికా నుంచి ఆంధ్రాకు అయిన త్వరగా రావచ్చేమో గాని, విజయవాడ నుంచి తెనాలికి మాత్రం రాలేమన్నారు. గోతులతో నిండిన ఈ రోడ్లపై ప్రయాణించాలంటే ప్రాణాంతకంగా ఉందని ప్రభుత్వ తీరును ఆయన విమర్శించారు. రోడ్లు, నీళ్ల వంటి కనీస సౌకర్యాలకు బదులు ఓట్లు కొనుక్కోవాలనే దుష్ట ఆలోచనలో ఈ జగన్ ప్రభుత్వం ఉందన్నారు. లారీ డ్రైవర్ల నుంచి పన్నుల రూపేణా గతం కంటే 200% ఎక్కువగా ఈ ప్రభుత్వం సామాన్యుల నుంచి వసూలు చేస్తుందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే మైక్రో రుణాలు, అసోసియేషన్ సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే తెనాలి నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ ఆటోనగర్ ద్వారా 4 వేల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. ఆటోనగర్లో కష్టపడే వారికి సహకరిస్తున్న సభ్యులకు అభినందనలు తెలిపారు. తాను ప్రజా ప్రతినిధిగా ఉన్న సమయంలో సోలార్ ప్లాంట్, పెదరావూరు - నందివెలుగు నాలుగు లైన్ల రహదారి తదితర ప్రతిపాదనలు, కేటాయింపులు చేశానని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ఉన్నతమైన ఆలోచనలతో తాను, పెమ్మసాని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, తమ ఇరువురికి ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను నాదెండ్ల కోరారు. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమంలో అసోసియేషన్ ఛైర్మన్ చుక్క పల్లి శివ నాగేశ్వరరావు, జనసేన నాయకులు తోటకూర వెంకటరమణ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల పెట్రోల్ బంక్స్, గ్యాస్ స్టేషన్ వర్కర్స్‌కు అవగాహన



**బాపట్ల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** అగ్నిమాపక వారోత్సవాలు- 2024 అయిదవ రోజు అనగా గురువారం పట్టణములోని హెచ్. పి గ్యాస్ గోడౌన్, ఇండెన్ గ్యాస్ గోడౌన్, రిలయన్స్ ఫిల్లింగ్ స్టేషన్, కోన ఫిల్లింగ్ స్టేషన్ మరియు ఆర్టీసీ గ్యారేజి నందు అగ్నిమాపక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమం లో హెచ్. పి గ్యాస్ గోడౌన్ లోని సిబ్బందికి మరియూ ఆఫీస్ సిబ్బందికి గ్యాస్ గోడౌన్ లో జరిగే అగ్నిప్రమాదాల గురించి గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించడమైనది. కోన ఫిల్లింగ్ స్టేషన్, రిలయన్స్ ఫిల్లింగ్ స్టేషన్ లోని సిబ్బందికి మరియూ ఆఫీస్ స్టాఫ్ కు పెట్రోల్ బంక్ లలో జరుగు అగ్ని ప్రమాదాల గురించి, ఆయిల్ ఫిల్లింగ్,రీఫిల్లింగ్ చేయునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి, ఆయిల్ అగ్ని ప్రమాదానికి గురి అయినప్పుడు నీరు మరియూ ఫోమ్ కాంపౌండ్ ను ఉపయోగించి మంటలను ఆర్పే పద్దతిని డెమో ద్వారా చూపించి, ఫైర్ సిలెండర్ ఉపయోగించి అగ్ని ప్రమాదములు నివారించే పద్దతులు వారికి పూర్తిగా అవగాహన కల్పించామని ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ మునాఫ్ మరియు ఫైర్ సిబ్బంది ఉన్నారు .

# పెదకూరపాడులో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇరువురు నామినేషన్ దాఖలు



**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడులో ఇండిపెండెంట్ అభ్యర్థిగాగౌతు కట్ల అంకమ్మరావు,పిరమిడ్ పార్టీ అభ్యర్థిగాజింక మల్లికార్జునరావు గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్టు పెదకూరపాడు నియోజకవర్గ ఆర్వో శ్రీరాములు తెలిపారు.

# అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి



**పొన్నూరు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** పెట్రోల్ బంకులు గ్యాస్ గూడెంలు ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పొన్నూరు అగ్నిమాపక శాఖ కేంద్రం అధికారి కే .ప్రసాద్ రావు అన్నారు. గురువారం అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా పొన్నూరు పట్టణంలోని పెట్రోల్ బంకులు గ్యాస్ గోడౌన్ల వద్ద అ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెమో నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేశారు. అలాగే గ్యాస్ గోడౌన్ వద్ద జరిగిన డెమోలో గ్యాస్ లీకేజీ వలన జరిగే ప్రమాదాలు, నివారణ చర్యలు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో భాజపా సారధ్యంలోని ఎన్డీఏను ఓడించండి

## సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పి జె జేమ్స్



**గుంటూరు : ఏప్రిల్ 18( ఆంధ్రపత్రిక ) :**ఆర్ఎస్ఎస్ ఎజెండాతో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారులకు దాసోహం అంటున్న ఫాసిస్టు బిజెపి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ని గద్దె దించాలని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పిజె జెమ్స్ పేర్కొన్నారు. గురువారం స్థానిక బ్రాడీపేట ఎస్వైచ్ఓ సమావేశ మందిరంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ ప్రచార పత్రాలను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేమ్స్ మాట్లాడుతూ సర్వత్ర ఎన్నికలలో భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దుచేసే అవకాశాలు ఉన్నాయని, దేశంలో తదుపరి ఎన్నికలు జరగని పరిస్థితి కూడా ఏర్పడవచ్చుని చెప్పారు. దేశంలో కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, క్రూరమైన చట్టాలు, ప్రజా వ్యతిరేక జిఎస్టి పన్ను విధానాలు, కార్పోరేట్ శక్తుల అనుకూల పర్యావ రణ నిబంధనలు, అదాని, అంబానీ వంటి కార్పొరే ట్లకు ఊడిగం చేసే దివాలా కోరు భాజపా విధానా లకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి ఓడించాలని కోరారు. ప్రతిపక్ష నేతల నాయకులపై ఈ డి, సి.బి.ఐ, వంటి దాడులను ప్రోత్సహించటం వంటి కక్ష సాధింపు చర్యలకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మార్చి 10న సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ కేంద్ర కమిటీ నాగపూర్ లో జరిగిన ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సదస్సులో బావ సారూప్యత కలిగిన అభ్యుదయ ప్రజాస్వామ్య శక్తులు వర్గాల తో కలసి తమ ఓటును వ్యూహాత్మకంగా ఉపయోగించాలని ఏక గ్రీవంగా తీర్మానించామన్నారు.

విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ రెడ్స్టార్ పోలీస్ బ్యూరో సభ్యులు మనవ హరిప్రసాద్ ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శి కొల్లిపర వెంకటేశ్వరరావు వెనిగళ్ళ పుష్పలత, జి వెంకట్, షేక్ రఫీ పాల్గొన్నారు.

# తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయం

## అఖండ ఫౌండేషన్.. నిర్వాహకులు..



**బాపట్ల ,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** అఖండ పౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కల్వరికి ఆర్థిక సహాయం చేయడం సంతోషదాయంగా ఉందని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, సెటిలర్ కళ్ళం హరినాద్ రెడ్డి, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ గౌడ్ అన్నారు.బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ నిర్వాహకులు 10, 000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ: తల సేమియా వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులకోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న రవీంద్ర నన్ను సంప్రదించి చిన్నారికి ఆర్థిక సాయం చేయాలని కోరిన వెంటనే, ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ తెలియజేయడం జరిగిందని అలాగే ఆయన వెంటనే స్పందించి చిన్నారికి ఆర్థిక సహాయం చేయాలి అనడం ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలను చేపడతామని, అఖండ ఫౌండేషన్ కి సహకరిస్తున్న సభ్యులందరూ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. చిన్నారి కల్వరి పుట్టిన మూడు నెలల నుంచి ఈ వ్యాధితో బాధపడుతుందని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం మార్చాల్సి వస్తుందని ఆమె తండ్రి రవీంద్రారెడ్డి తెలియజేశారు. మందులు ఖర్చు అధికంగా అవుతుందని గతంలో ప్రభుత్వం నుండి మందులు ఉచితంగా అందించే వారని కరోనా దగ్గర నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందటం లేదని ఆయన తెలిపారు. చిన్నారి కల్వరికి ప్రస్తుతం 11 సంవత్సరాలు ఉందని, అయితే రానున్న సంవత్సరంలో ఆపరేషన్ చేయించవలసి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్నెగంటి హనుమంతు 139వ జయంతి వేడుకలు



**రెంటచింతల ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక గిరిజన సంక్షేమ పాఠశాలలో కన్నెగంటి హనుమంతు 139 వ జయంతి వేడుకలు ఘనంగానే నిర్వహించారు, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ నారు పోశావా? నీరు పెట్టావా? కోత కోశావా? ఎందుకు కట్టాలిరా శిస్తు!.. అంటూ నిలదీసిన ఆ గొంతు పల్నాటి ప్రజల్లో పరపాలనకు వ్యతిరేకంగా ఉద్యమస్ఫూర్తిని నింపింది. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి సాధారణ రైతు జీవితం గడుపుతున్న ఆ శక్తి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పుతిప్పలు పెట్టింది. ఆ స్ఫూర్తి, ఆ శక్తే.. పల్నాడు పుల్లరి ఉద్యమానికి వెన్నుముకగా నిలిచిన కన్నెగంటి హనుమంతు! అన్నారు, అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పూజల రామయ్య, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు పూజల వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం జోరుగా సాగుతున్న తరుణంలోనే పల్నాడులో పుల్లరి సత్యాగ్రహం ఊపందుకుంది. పుల్లరి అంటే పచ్చిక మైదానాలపై విధించే పన్ను. అడవుల్లో కట్టెలు కొట్టాలన్నా, మైదానాల్లో పశువుల్ని మేపాలన్నా శిస్తు కట్టాల్సిందేనన్న బ్రిటిష్ ఆజ్ఞలను ధిక్కరిస్తూ సత్యాగ్రహ స్ఫూర్తి పల్నాడు మొత్తం వ్యాపించింది. ఈ ఉద్యమ కాలంలో హనుమంతును పలుమార్లు బ్రిటిష్ పాలకులు అరెస్టు చేశారు. సత్యాగ్రహ కొనసాగింపుగా నల్లమల ప్రాంత చెంచులతో కలిసి హనుమంతు పోరుబాట పట్టారు. 1921%-%22 కాలంలో హనుమంతు పేరు వింటే పల్నాడులో బ్రిటిష్ అధికారులకు ముచ్చెమటలు పట్టేవంటే అతిశయోక్తి కాదు. కన్నెగంటి హనుమంతు కోర మీసము దువ్వి.. పలనాటి ప్రజలచే పన్నులెగ గొట్టించె అని కవులు ఆయన పోరాటాన్ని గానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం చదువులోను,ఆట,పాటలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు చిరు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో నాళం చిన్న బాబు, పల్లెర్ల భారతి,గాదే లుర్థు మర్రెడ్డి,ఆకుల నరసింహారావు,అమరం,నాగిరెడ్డి,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన పలువురు గ్రామస్థులు



**వేటపాలెం, ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం మండలంలోని కొత్తపాలెం పంచాయితీ లక్ష్మీనారాయణపురం ఎస్టీ కాలని వాసులు, సర్వోదయ కాలనీ వాసులు గత 5 ఏళ్లలో జగనన్న చేపట్టిన పలు సంక్షేమ పథకాలతో లబ్ది చేకూరడంతో తెలుగుదేశం పార్టీని వీడి పలు కుటుంబాలు గురువారం చీరాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి కరణం కుటుంబానికి మద్దతు తెలిపారు. కరణం వెంకటేష్ బాబు వీరందరికి పార్టీ కండువా కప్పి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి వేటపాలెం మండలం నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరికలు భారీగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాముల్, అందె క్రిష్ణ, ఖాదర, ఈగ కోటమ్మ, మానికల వెంకటేశ్వర్లు, కప్పల హేన, తేళ్ల నరసింహ, తేళ్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్యాంక్ బాధితులకు అండగా ఉంటా

## ఆమంచి కృష్ణమోహన్



**వేటపాలెం, ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):** ది వేటపాలెం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్యాంక్ లిమిటెడ్ 2021లో జరిగిన గోల్ మాల్ లో సుమారు 800 కు పైగా ఖాతాదారులు సేవింగ్స్, రికరింగ్, ఫిక్సిడ్ డిపాజిట్లు రూపంలో 23 కోట్లకు పైగా నష్టపోయిన సంగతి అందరికీ విదితమే. బుధవారం రాత్రి సొసైటీ బాధితుల సంఘ సభ్యులు జాగాబత్తుని రమేష్, గౌరబత్తుని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధితుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బాధితుల ఆహ్వానం మేరకు చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో బ్యాంకు చైర్మన్లు, డైరెక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కాజేసిన సొమ్మును రికవరీ చేపట్టే బాధ్యత తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో డిపాజిట్ సొమ్ము తిరిగి డిపాజిట్ దారులకు ఇచ్చేవరకు పోరాడతానని, బాధితులు అండగా నిలుస్తానని తెలిపారు. అనంతరం జాగాబత్తుని రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే బాదితుల్లో చాలామంది చనిపోవడం జరిగిందని, పేదలు డబ్బు దాచుకుంటే సొసైటీ సభ్యులు వాటిని కాజేసి వ్యక్తిగత అవసరాలు తీర్చుకున్నారని ఆరోపించారు. గత మూడేళ్లుగా పోరాడుతున్న ఇప్పటికీ తమకు న్యాయం జరగలేదని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్ కు మద్దతుగా నిలిచి తమ లక్ష్యసాధనకు కృషి చేస్తామన్నారు. బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం అధ్యక్షులు పార్టీ సమన్వయకర్త కొమరగిరి వెంకటప్రసాద్, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బండ్ల బాబు, జి.శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి, వీరాంజనేయులు, రంగనాయకులు, ఆంజనేయులు, డి. వెంకటేశ్వర్లు, దేవన జయరావు, మాణిక్యాల రావు, అరుణ్, సదాశివం, గంగాధరం, వంక సురేష్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసినవారికి శిక్ష తప్పదు



**చీరాల,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** న్యాయం జరగడంలో ఆలస్యమవ్వొచ్చేమో గానీ చివరికి తప్పు చేసిన వరికి శిక్ష తప్పదు అని చీరాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎం ఎం కొండయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తోట త్రిమూర్తులకు 18 నెలల్లో జైలు శిక్ష పడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.1996లో ఐదుగురు దళితులను శిరోముండనం చేసి త్రిమూర్తులు అవమానించారు.. దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఇలాంటి పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సజ్జ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** ఇటీవల టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే ట్రాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం కొమ్మాలపాటి శ్రీధర్ ఆఫీస్ కి వెళ్లి పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు మీరు ఇలానే మరెన్నో ఉన్నత స్థాయికి అంచెలంచలేక ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బాపట్ల ,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):** బాపట్ల 28వ వార్డు తాటపాపయ్య బజార్లో నివసించుచున్న నీలిపాపయ్య మరణించడం జరిగింది తీవ్ర పక్షపాతానికి గురై మంచంలోనే ఉన్న నిరుపేద కుటుంబం అయినటువంటి నీలి పాపయ్య గారు మరణించడంతో వారి కుటుంబానికి కాపు సేవా సంఘం ఆర్థిక సహాయ కింద పది వేల రూపాయలు అందించారు .ఆది సహాయం అందించిన వారిలో కాపు సేవ సంఘం ప్రెసిడెంట్ ఇక్కుర్తి శ్రీనివాసరావు కొటికలపూడి సురేష్ బీమా కోటేశ్వరరావు ఎల్ వెంకట్రావు ఐ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మలపాటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్



**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :** పల్నాడు జిల్లా నరసరావుపేట పార్ల మెంట్ టిడిపి అధ్యక్షులుగా నియమితులైన పెద్దకూరపాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్న జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ మీరు ఇలానే మరెన్నో పదవులను అవరోదించాలని ఆయన అన్నారు.

ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విజయవంతంగా నామినేషన్ దాఖలు

## ప్రతి క్షణం ప్రజల కోసమే - ప్రతి అడుగు పల్నాడు అభివృద్ధి కోసమే..!

### లావు శ్రీకృష్ణదేవరాయలు,నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి

**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక) :**ప్రతి క్షణం ప్రజల కోసమే - ప్రతి అడుగు పల్నాడు అభివృద్ధి కోసమే.నిరంతరం ప్రజా సేవలోనే ఉండేలా పల్నాడు ప్రజలందరూ నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటూ గురువారం పల్నాడు జిల్లా కలెక్టరేట్లో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన నరసరావుపేట పార్లమెంటు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు. వారి వెంట మక్కెన మల్లికార్జున రావు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి చిద్విలాసం





**తిరుమల, ఏప్రిల్ 18, (ఆంధ్రప్రత్రిక):** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ సీతారాముల కల్యాణం




**తిరుమల, ఏప్రిల్ 18, (ఆంధ్రప్రత్రిక):** తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో గురువారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. ముందుగా అర్చకులు పుణ్యాహవచనం, సద్యో అంకురార్పణ, రక్షాబంధనం, విశేషారాధన చేశారు. ఆ తరువాత రక్షాబంధన, అగ్నిప్రతిష్ఠ, మధుపర్కం, కన్యాదానం, మహాసంకల్పం, స్వామి, అమ్మవారికి ప్రవరలు, మాంగళ్యపూజ చేపట్టారు. అనంతరం మాంగళ్యధారణ, ఉక్తహోమాలు, పూర్ణాహుతి, నివేదన, అక్షతారోహణం, ముత్యాల తలంబ్రాల సమర్పణ, విశేష నివేదన, మాలమార్పిడి, అక్షతారోహణ, హారతి, చతుర్వేద పారాయణం, యజమానికి వేద ఆశీర్వాదం, హారతి ఇచ్చారు.

కల్యాణం అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అండగా నిలవండి.. సంక్షేమ రథసారథులు కండి

## బెల్లంకొండలో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రప్రత్రిక):** గత ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలని.. సంక్షేమ ప్రభుత్వ విజయానికి సారథులుగా ఉండాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో ఎమ్మెల్యే నంబూరు శంకర రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. బెల్లంకొండలో గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించామన్నారు. పౌరసేవల కోసం గ్రామ సచివాలయాలు, వైద్యసేవల కోసం ప్రభుత్వాస్పత్రులు బాగు చేయడంతో పాటు హెల్త్ సెంటర్లు నిర్మించామన్నారు. అన్నదాతల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి.. వారి కష్టాల్లో సాయం అందిస్తున్నామన్నారు. సుమారు 37 కోట్ల రూపాయలతో ప్రజలకు సంక్షేమాభివృద్ధి అందించామన్నారు. నాణ్యమైన విద్య కోసం నాడు నేడు ద్వారా పాఠశాలలు బాగు చేశామన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో అన్ని రోడ్లు బాగు చేశామన్నారు. బెల్లంకొండ నుంచి కొత్తపాలెం మీదుగా వన్నాయపాలెం నాగిరెడ్డిపాలెం నుంచి నందిరాజుపాలెం, మన్నెసుల్తాన్ పాలెం నుంచి వెంకటాయపాలెం వరకు రోడ్డు, నందిరాజుపాలెం నుంచి సత్తెనపల్లి – పిడుగురాళ్ల మెయిన్ రోడ్ వరకు రోడ్లు నిర్మించామన్నారు. నందిరాజుపాలెం నుంచి చౌటపాపాయపాలెం వరకు , చంద్రాజుపాలెం నుంచి వన్నాయపాలెం మీదుగా హసానాబాద్ వరకు, నాగవరం నుంచి వన్నాయపాలెం వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు కళ్లకు ఇక్కడ జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎక్కడకు వెళ్లిన బూటకపు హామీలతో చంద్రబాబు.. ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నిన్నటి వరకు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని వాపోయిన చంద్రబాబు.. ఇప్పుడు అవే హామీలను ఎన్నికల తాయిలాలుగా ప్రకటిస్తున్నారన్నారు. మరి ఆ హామీలను చంద్రబాబు అమలు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అని ప్రశ్నించారు. బెల్లంకొండ – అమరావతి రోడ్డును 149 కోట్లతో పూర్తి చేస్తున్నామన్నారు.

ఎవరో ఇచ్చిన స్క్రిప్టును పట్టుకొని చంద్రబాబు.. మళ్లీ అదే రోడ్డును నిర్మిస్తామంటున్నారని విమర్శించారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడా చూసి ప్రజలు వివేకంతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తమ పాలనలో మంచి జరిగిందని భావిస్తే తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# అధినేతకు కృతజ్ఞతలు... డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్



**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రప్రత్రిక):** నాపై నమ్మకంతో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాన డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్.నా మీద నమ్మకంతో పల్నాడు జిల్లా బాధ్యతలు అప్పగించిన చంద్రబాబుకి ధన్యవాదాలు.పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గాల గెలుపు కోసం కృషి చేస్తాం. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధమైయ్యారు.జగన్ అరాచక పాలనను తరిమికొట్టడానికి ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు.రాష్ట్ర ప్రజల్లో ఎప్పుడూ లేని చైతన్యం ఇప్పుడు వచ్చింది.పౌరుషాల గడ్డ పల్నాడుపై టీడీపీ జెండా ఎగురవేస్తాం అని ఆయన అన్నారు.అదేవిధంగా నాపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాన డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్.

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు



**రెంటచింతల ఏప్రిల్ 18 (ఆంధ్రప్రత్రిక):**మండల కేంద్రమైన రెంటచింతల లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలకు భద్రత కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు గురువారం కూడా మూడు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో కవాతు నిర్వహించారు. రెంటచింతల మండలం పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు తుమ్మూరు కోట, మంచికల్లు , మిట్టగుడిపాడు, రెంటాల గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంచికల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురజాల డిఎస్పి పల్లపురాజు, కారంపూడి సిఐ చిన్న మల్లయ్య మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలానే ఎన్నికల సమ యంలో ఎటువంటి కేసులు నమోదైనా ఆ కేసులు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని.. రానున్న కాలంలో మంచి ఉద్యోగాలు సంపాదించుకునేలా ఉన్నతమైన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల ఎస్సై కె.వి నారాయణరెడ్డి, ఏఎస్ఐ హనుమంతరావు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల తలంబ్రాల ఊరేగింపు



**తిరుమల, ఏప్రిల్ 18, (ఆంధ్రప్రత్రిక):** తిరుపతి శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ముత్యాల తలంబ్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ముందుగా టీటీడీ పరిపాలనా భవనంలోని ఖజానా విభాగంలో అధికారులు ముత్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముత్యాలను అంబారీలపై ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీ కోదండరామాలయ ప్రధాన అర్చకులు ఆనందకుమార్ దీక్షితులకు అందించారు. ఈ ఊరేగింపు తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు, శ్రీగోవిందరాజస్వామి ఆలయ దక్షిణ మాడ వీధి, బజారు వీధి గుండా ఆలయానికి చేరుకుంది. గురువారం సాయంత్రం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణంలో ఈ ముత్యాల తలంబ్రాలను వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం



**తిరుమల, ఏప్రిల్ 18, (ఆంధ్రప్రత్రిక):** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓలు నటేష్ బాబు, ప్రశాంతి,సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో చేరిన కస్తల ముస్లిం సోదరులు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రప్రత్రిక) :** పెదకూరపాడు నియోజకవర్గం వైఎస్సార్సీపీకి ముస్లిం మైనారిటీల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. అచ్చంపేట మండలం కస్తల కు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో షేక్ మస్తాన్, నాగుల్ షరీఫ్, అబ్దుల్ రజాక్, షరీఫ్ ఉమర్ భాష, ఇస్మాయిల్, అల్లాబక్ష, దరియా వలి ,ముబిన్,అయాడ్ తదితరులున్నారు.

# రైలు నుండి జారీ పడి మహిళ మృతి



**గూడూరు ,ఏప్రిల్ 18, (ఆంధ్రప్రత్రిక):** గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఉత్తర యార్డు వద్ద రైలు నుండి మహిళ జారిపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

రైల్వే ఎస్. ఐ కొండప నాయుడు కథనం మేరకు సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ, గుర్తుతెలియని రైలుబండి నందు ప్రయాణించుచూ రైలు నుండి ప్రమాదవశాత్తు జారి పడుటవల్లన అక్కడికి అక్కడే పడి మృతి చెందినది అని తెలిపారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వివరములు తెలియవలసి వున్నవి.

# డోన్‌లో బలం పుంజుకుంటున్న తెలుగుదేశం

## ఇరకాటంలో మంత్రి బుగ్గన- రంగంలోకి వైసీపీ శ్రేణులు




**డోన్, ఏప్రిల్ 18: (ఆంధ్రప్రత్రిక) :** డోన్‌లో క్రమేణా ప్రజా నాడి మారుతోంది. సరిగ్గా 15 రోజుల క్రితం నియోజక వర్గం లో బలంగా ఉన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరిస్థితి రోజురోజుకు దిగజారి ఓటమి వైపు పయనిస్తున్నాదన్న చర్చ ప్రధానంగా నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఇందు కు ప్రధాన కారణం కోట్ల, కెయి వర్గాలతో సుబ్బారెడ్డి వర్గం కూడా కలిసి రావడం కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి అనుకూలంగా మారింది. ఇక బీజేపీ, జనసేన కార్యకర్తలు సైతం తాము కూడా ఉన్నామని కోట్ల వెంట అడుగులు వేయడం టిడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మరో వైపు కోట్ల కుటుంబంపై బుగ్గన చేస్తున్న వ్యక్తిగత విమర్శలను ప్రజలు అంగీకరించలేకపోవడం కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గత దశాబ్ద కాలంగా ఎమ్మెల్యేగా ఉంటున్నప్పటికీ మంత్రిగా ఉన్నారు. ఆయన ఎమ్మెల్యేగా మొదటి సారి విజయం సాధించిన సందర్భంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉండిరది. ఆ తరువాత 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి అధికారం చేజిక్కించుకోవడంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకొని ఆర్థిక మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాధ్యతలు అప్పగించారు. దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ఆయన దృష్టి సారించారు. నియోజకవర్గ కేంద్రంలో ఆసుపత్రి స్థాయిని పెంచి 100 పడకల ఆసుపత్రిగా మార్చి నూతన భవనం నిర్మించారు. అలాగే బేతంచెర్ల పట్టణ సమీపంలో గురుకుల పాఠశాల, సాంకేతిక విద్యా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలకు భవనాల నిర్మాణం చేపట్టారు. డోన్‌లో కూడా భవనాల నిర్మాణం జరుగుతోంది. ఈ అభివృద్ధి పనులను పదే పదే చెబుతూ ఆయన స్వతహాగా ఉన్న మాట చాతుర్యంతో జనంలో బాగానే దూసుకెళ్లగలిగారు. అంతేగాకుండా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైన పులివెందుల, ఆర్థిక మంత్రి నియోజకవర్గమైన డోన్ నియోజకవర్గాల్లో మాత్రమే కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లిస్తుండటంతో ఆయా భవనాల నిర్మాణ పనులు ఆటంకం లేకుండా కొనసాగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో పలు భవనాలను పూర్తి కాకముందే ఆర్థిక మంత్రి హోదాలో బుగ్గన ప్రారంభించారు. ఈ సమాశాల్లో తాను చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదంటూ చెప్పుకొచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఎన్నికలకు కొద్ది రోజుల ముందు తనకు తిరుగులేదని భావిస్తున్న తరుణంలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి పోటీగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని దింపాలని టిడిపి భావించింది. బుగ్గనను ఓడిరచాలంటే కోట్ల అయితే బాగుంటుందని ఆలోచించిన టిడిపి అధినేత చంద్రబాబు రహస్యంగా రెండు సర్వేలను నిర్వహించినట్లు సమాచారం. ఈ సర్వేలు కూడా జనవరి, ఫిబ్రవరి నెలల్లో నిర్వహించారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. కోట్ల కుటుంబంలో ఎవరు పోటీ చేసినా గట్టి పోటీ ఖాయమని గెలుపు కూడా సాధ్యమేనని ఆయా సర్వేల్లో తేలింది. దాంతో చంద్రబాబు స్వయంగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డితో చర్చించారు. అయితే కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్న కోట్ల వెంటనే అంగీకారం తెలపకుండా శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులతో చర్చించి మరో సారి చంద్రబాబుతో చర్చించి డోన్‌లో పోటీకి సై అన్నారు. దాంతో ఆయన అభ్యర్థిత్వంపై టిడిపి తుది నిర్ణయం తీసుకొని కెయి కుటుంబంతో కూడా చంద్రబాబు చర్చించడంతో వారు కూడా అంగీకరించడంతో చంద్రబాబు అధికారికంగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పేరును ప్రకటించారు. దాంతో అప్పటి వరకు ఇన్‌చార్జిగా ఉన్న మన్నె సుబ్బారెడ్డిని సైతం చంద్రబాబు రప్పించుకొని నచ్చజెప్పడంతో కోట్లకు అన్ని దారుల్లోనూ లైన్ క్లియర్ అయినట్లయింది. దాంతో మార్చి రెండవ వారంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో అభ్యర్థి హోదాలో అడుగు పెట్టారు. ఆయన రాకతో అంతకు ముందు కోట్ల వర్గం మొత్తం ఆయన వద్దకు వచ్చి మద్దతు తెలిపేందుకు సిద్ధమయ్యారు. కోట్ల వర్గం 2009 ఎన్నికల తరువాత డోన్ రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనకుండా ఆలూరుకు మారారు. దాంతో డోన్ నియోజకవర్గంలో కోట్ల వర్గం 2014 ఎన్నికల నాటికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెంట నడిచింది. దాంతో ఆయన 2014, 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. తాజాగా మళ్లీ డోన్ రాజకీయాల్లోకి కోట్ల కుటుంబం రావడంతో ఆయన వర్గం మొత్తం తిరిగి రావడంతో బుగ్గన పరిస్థితి ఇబ్బందుల్లో పడిందీ. ఆయన నమ్మిన బంట్లు సైతం ఏమీ ఆలోచించకుండా కోట్ల వెంట నడవడానికి సిద్ధం కావడం విశేషంగా చెప్పుకుంటున్నారు. మార్చి మొదటి వారం వరకు విజయంపై ధీమాతో ఉన్న బుగ్గన ఆ తరువాత క్రమేణా జాగ్రత్త పడుతూ వచ్చారు. అయితే ఆయన వెంట ఉన్న కోట్ల వర్గం మొత్తం టిడిపిలో చేరుతూ జాతరను తలపించే విధంగా పరిస్థితిలో మార్పు వచ్చింది. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి టిడిపిలోకి చేరికలు ఊపందుకున్నాయి. బుగ్గన ఆపాలన్నా వలసల పరంపరకు బ్రేక్ వేయలేకపోయారు. మరో వైపు కెయి వర్గం కూడా బేషరతుగా కోట్లకు మద్దతు తెలపడంతో బుగ్గన ఏమీ చేయాలో పాలుపోని పరిస్థితుల్లో ఇరుక్కుపోయారు. దాంతో పార్టీ మార్పులను నిలువరించలేకపోయారని చర్చ సాగుతోంది. బుగ్గన రాష్ట్ర రాజకీయాలపై పెట్టిన శ్రద్ధ నియోజకవర్గంపై దృష్టి సారించలేకపోయారని ఆయన వర్గంలో కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో కోట్ల వర్గం తన వెంట ఉందన్న ధీమాతో తన సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయారని వారు పెదవి విరుస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో, ప్రభుత్వ వ్యవహారాల కారణంగా నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. బుగ్గనను కలవాలంటే విజయవాడ, ఢల్లీ నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్న ప్రచారం ఉండిరది. ఎపుడ్కెనా డోన్, బేతంచెర్లకు వస్తే కూడా ఆయనను కలవాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదని వైసిపి కార్యకర్తలు సైతం భావించేవారని తెలుస్తోంద. ఆయనను కలవాలంటే హోదా కలిగిన వ్యక్తులకే సాధ్యమయ్యేదన్న విమర్శలు ఉన్నాయి. అయితే ప్రత్యర్థి వర్గం బలంగా లేకపోవడంతో ఈ ప్రచారం, విమర్శలు పెద్దగా ప్రభావం చూపలేకపోయాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఆయనను జమీందారు, మహరాజు అంటూ ప్రతిపక్ష పార్టీలు ఎద్దేవా చేయడం ప్రారంభించాయి. కోట్ల కుటుంబం డోన్‌కు రావడంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరిస్థితి ఇరకాటంలో పడిరది. ఒక వైపు కోట్ల వర్గం మంత్రికి దూరమవుతుండటంతో పాటు బుగ్గనపై అసంతృప్తితో ఉన్న వారు సైతం కోట్ల వెంట వెళ్లేందుకు సిద్ధపడటంతో పరిస్థితి ఇరకాటంలో పడిరది. దాంతో బుగ్గన కోట్ల కుటుంబంపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆయనకు ఇళ్లు లేదని, ఏ నాడు అభివృద్ధి గురించి ఆలోచించలేదని, పదవులు అనుభవిస్తారే కాని ప్రజలకు జవాబుదారీతనంతో ఉండరని విమర్శలు చేశారు. దాంతో కోట్ల వర్గం దాన్ని తిప్పి కొట్టడం ప్రారంభించారు. కోట్లకు డోన్‌లో ఇళ్లు లేకపోవచ్చు కానీ నియోజకవర్గంలో కోట్ల అభిమానుల గుండెలే ఆయన ఇళ్లంటూ ఎదురు జవాబు ఇచ్చారు. ఆయన కుటుంబం అభివృద్ధి చేయలేదా అని ప్రశ్నిస్తూ గత అరవై సంవత్సరాలుగా కోట్ల కుటుంబం చేసిన అభివృద్ధి మొత్తం చిట్టా విప్పారు. పనిలో పనిగా ఆయన అభివృద్ధి అంటూ చూపిస్తున్న భవనాలు సామాన్య ప్రజలకు ఉపయోగపడేవి కావని ప్రతి విమర్శలు చేశారు. బేతంచెర్లలో పట్టణానికి దూరంగా నిర్మిస్తున్న పాఠశాలలు, కళాశాలల భవనాల నిర్మాణం వెనుక ఉన్న వాస్తవం ఏంటో ప్రజలకు వివరించారు. బుగ్గన పూర్వీకులు ప్రజల విద్యాభ్యాసం కోసం భూములు, భవనాలు ప్రభుత్వానికి విరాళంగా ఇస్తే ఇపుడు వాటిని వెనక్కి తీసుకొని ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నారని ఎదురుదాడి చేశారు. డోన్ నియోజకవర్గానికి తాగునీరు, వేల సంఖ్యలో నిర్మించిన పక్కా గృహాలు, రైల్వే ఫ్లై ఓవర్ వంతెన, 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వంటివి జనంలోకి తీసుకెళ్లారు. అంతేగాకుండా ఆసుపత్రి భవనం ఊరికి దూరంగా నిర్మించి అందరికీ అందుబాటులో ఉన్న పట్టణం నడిబొడ్డున ఉన్న ఆసుపత్రిని మూసివేయడంపై కోట్ల వర్గం ప్రశ్నించింది. రాయలసీ మలోనే మంచి పేరు సంపాదించిన డోన్ ఐటిఐ కళాశాల పేరు మార్పు వ్యవహారం తెరపైకి తీసుకు వచ్చారు. మరో వైపు కోట్ల కుటుంబం మొత్తం జనంలోకి వెళ్లి ప్రచారం చేయడంతో బుగ్గన ఉక్కిరి బిక్కిరయ్యారని చర్చ సాగుతోంది. దాంతో మరింత రెచ్చిపోయి కోట్ల కుటుంబం సొంత ఖర్చుతో అభివృద్ధి చేశారా అని మాట్లాడటంతో టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సైతం ఘాటుగా స్పందించాయి. ఇప్పటి వరకు అభివృద్ధి అంటూ చెప్తున్న బుగ్గన తన సొంత డబ్బులను ఖర్చు చేశారా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. బేతంచెర్లలో తన తాతలు ఇచ్చిన భూములు, భవనాలను తిరిగి వెనక్కి తీసుకుంటున్నారన్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ఇలా బుగ్గన ఏం మాట్లాడినా ఎదురు సమాధానం ఘాటుగా చెప్తుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అత్యంత ప్రధానంగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కుటుంబం మొత్తం ప్రజలకు పరిచయం ఉన్న వారే కావడం వారు ఇపుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తునానరు. బుగ్గన కుటుంబంలో ఆయన కుమారుడు ఒక్కడే ఇప్పటి వరకు జనంలో వెళ్లడం కూడా ఓటర్లపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది. తన విజయం ఖాయమని తాను ధీమాతో ఉన్న బుగ్గన ఇక స్వయంగా ప్రచారంలో పాల్గొనాల్సి రావడంతో ప్రచార కార్యక్రమానికి రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాల్సి వస్తోందని చర్చ జరుగుతోంది.

# జగనన్న జెండా ఎగరేద్దాం...

## నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిద్దాం: నంబూరు వసంత కుమారి

**పెదకూరపాడు ఏప్రిల్ 18 (ఆంధ్రప్రత్రిక):** రాబోయే ఎన్నికల్లో జగనన్న జెండా ఎగరేద్దామని నంబూరు వసంత కుమారి అన్నారు. పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం లో ఎమ్మెల్యే నంబూరు శంకర రావు సతీమణి వసంత కుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు



జగనన్న సైన్యం ముందు నిలబడలేరన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న వారిని ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ నగర్ సర్పంచ్ మాగులూరు అనిల్ కుమార్ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





టంగుటూరులోని వల్లూరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి వారి తనయులు మాగుంట రాఘవ రెడ్డి, మాగుంట నిఖిల్ రెడ్డి తదితర నాయకులు, అభిమానులు...




ప్రకాశం భవనంలో కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సతీమణి గీతమ్మ వారి తనయులు మాగుంట రాఘవ రెడ్డి, సతీమణి చందన, మరియు నిఖిల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జి షేక్ రియాజ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శివా రెడ్డి, మరియు వారి సహచరులు...

# విధ్వంసం - వికాసం మధ్యే ఎన్నికలు



## ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వ్యాఖ్య



**విజయవాడ,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):** ఆంధ్రరాష్ట్రంలో ఈ సారి జరిగే ఎన్నికలు విధ్వంసం- వికాసం మధ్యే జరుగుతున్నాయని, ప్రజలు విధ్వంసం కావాలో, వికాసం కావాలో ఆలోచించి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. తెదేపా, జనసేన, బి.జె.పి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎం.పిగా కేశినేని శివనాథ్ను గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం 13వ కృష్ణానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గద్దె రామ మోహన్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బిజెపి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్ళి రాజధాని అవశ్యకతను, కూటమి ప్రభుత్వం వచ్చాక అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గద్దె రామమోహన్కు అడుగడునా ప్రజలు హారతులిస్తూ నీరజనాలు పలికారు. డప్పు కళాకారుల వాయిద్యాలతో, కార్యకర్తల ఉత్సాహభరిత నృత్యాలతో ఎన్నికల ప్రచారం కోళాహలంగా జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరం అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగేందుకు అందరూ కూడా సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఘనమైన మెజార్టీ ఇచ్చి రాజధాని కావాలని తెలియజేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్రమోడి ముందుకు సాగుతున్నారన్నారు. రాజధాని ఉంటేనే అందరికీ ఉపాధి ఉంటుందని, చిన్న చిన్న చిరువ్యాపారులు సైతం జగన్ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు లోన్లు రద్దు చేశారని, మైనార్టీలకు అందించే పథకాలు రద్దు చేశారని, యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి నడిరోడ్డున నిలబెట్టి, విధ్వంసంతో కూడిన పాలన చేస్తున్న వారిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహన్ గెలుపు ఖాయమైందని, గద్దెకు మహిళలు హారతులు పట్టి ఆశీర్వదిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తి కూడా ఎదురొచ్చి గద్దెకు తమ మద్దతును తెలియజేసి, గద్దెను, కేశినేని చిన్నిలను గెలిపిస్తామని చెబుతున్నారన్నారు. జనసేన నాయకులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛంధంగా గద్దె రామమోహన్ ప్రచారంలో పాల్గొని ఆయన గెలుపులో వారి వంతు కృషి చేస్తున్నారన్నారు. బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో-రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందని, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చాన్నారు. తూర్పులో గద్దె రామమోహన్ హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనేది ఆయనకు ప్రచారంలో వస్తున్న ప్రజాస్పందనే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, రామాయణపు కోటి, శొంఠి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస్, శొంఠి సాయిలక్ష్మి, హారిక తదితరులు ఉన్నారు.



## టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ నామినేషన్ దాఖలు

**గన్నవరం,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):**గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. గన్నవరం నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. వెంకట్రావ్ ను పరిమి అజయ్ కుమార్, కొల్లా ఆనంద్ లు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. యార్లగడ్డకు డమ్మీ అభ్యర్థిగా వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరి గురువారం ఉదయం నామినేషన్ వేశారు. ఆమె ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో కుటమి నాయకులు కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గన్నవరంలో మెజార్టీ వైసీపీ శ్రేణులు, గన్నవరం అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని యార్లగడ్డ వ్యక్తం చేశారు. కాగా ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు కుటమి నాయకులు, కార్యకర్తలు భారీ జనసందోహం నడుమ మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## నారా లోకేశ్ నామినేషన్



**మంగళగిరి,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):**గుంటూరు జిల్లా మంగళగిరి అసెంబ్లీ స్థానానికి తెదేపా అభ్యర్థిగా నారా లోకేశ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరపున తెదేపా, జనసేన, భాజపా నాయకులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజకుమారికి సమర్పించారు. నామినేషన్ పత్రాల సమర్పణ లోనూ లోకేశ్ అన్ని కులాలకు సమ ప్రాధాన్యత కల్పించారు. ఆయన తరపున పత్రాలు సమర్పించిన వారిలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోకేశ్ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అంతకుముందు మంగళగిరి సీతారామ ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పదివేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.

## పీలేరులో పెద్దిరెడ్డి చేసిందేమీ లేదు

### రాజంపేట భాజపా అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపణలు



**పీలేరు,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మాజీ సీఎం, రాజంపేట భాజపా అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అన్నమయ్య జిల్లా పీలేరు తెదేపా అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పీలేరు ఏర్పాటు చేసిన సభలో కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి.. కుటుంబ పాలన నుంచి ఇసుక మాఫియా వరకు అన్నీ చేశారని ధ్వజమెత్తారు. “నేను సీఎంగా ఉన్నప్పుడు పీసీసీ పదవి కోసం ఒకరోజు రాత్రి నా కాళ్లు పట్టుకున్నారు. ఉదయం మళ్లీ వచ్చి అదే విషయంపై నా కాళ్లావేళ్లా పడ్డారు. పీసీసీ పదవికి సహకరించలేదని కసి పెంచుకున్నారు. రైతుల రక్తం తాగిన పెద్దిరెడ్డి ఎన్నికల్లో డబ్బు పంపిణీకి సిద్ధంగా ఉన్నారు. సీఎంగా నేను చేసిన అభివృద్ధి తప్ప పీలేరులో ఆయన చేసిందేమీ లేదన్నారు.



విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు (ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్)గా నియమితులైన ఐఆర్ఎస్ అధికారి వి.జస్టిన్‌ను గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన కలెక్టర్ ఎస్.డిల్లీరావు



విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, తిరువూరు, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ఐఆర్ఎస్ అధికారి సౌరభ్ శర్మను గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన కలెక్టర్ ఎస్.డిల్లీరావు.



విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ఐఆర్ఎస్ అధికారి మదన్ కుమార్‌ను గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన కలెక్టర్ ఎస్.డిల్లీరావు

## చంద్రబాబు సమక్షంలో వైకాపా నుంచి టిడిపిలో చేరికలు



**అమరావతి,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):**భీమిలి, జీడీ నెల్లూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు వైకాపా నేతలు తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం ఆ పార్టీలో చేరారు. వీఎంఆర్డీఏ మాజీ ఛైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మలతో పాటు దుక్క కృష్ణయాదవ్, వైకాపా జిల్లా ప్రధానకార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచ్లు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షుడు జి.సూర్యబాబు తెదేపాలో చేరారు. జీడీ నెల్లూరు నుంచి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బాబు నాయుడు, మాజీ సర్పంచి జయచంద్రనాయుడు చేరారు. వీరికి చంద్రబాబు.. తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఈ నెల 21న బీ ఫాంలు అందజేత

**అమరావతి,ఏప్రిల్ 18(ఆంధ్రపత్రిక):**తెలుగు దేశం అభ్యర్థులకు అధినేత చంద్రబాబు ఈనెల 21న బీఫామ్లు అందజేయనున్నారు. పార్టీ జోనల్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జోనల్ ఇన్చార్జిల ద్వారా తొలుత బీఫామ్లు ఇప్పించాలని భావించినప్పటికీ.. అభ్యర్థులు సెంటిమెంట్గా భావిస్తారనే సూచన మేరకు నిర్ణయం మార్చినట్టు సమాచారం. మొత్తం 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ అభ్యర్థులకు తన చేతుల మీదుగా బీఫామ్లను చంద్రబాబు ఇవ్వనున్నారు.

## ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

- విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల
- నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఆర్వో ఎస్.డిల్లీరావు



**విజయవాడ,ఏప్రిల్ 18 (ఆంధ్రపత్రిక):**సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఫారం-1 ఎన్నికల పబ్లిక్ నోటీస్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావు గురువారం ఉదయం విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్లు స్వీకరించడం జరుగుతోందని తెలిపారు. నామినేషన్ దాఖలుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని.. ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినే షన్లు దాఖలు చేయవచ్చని, గరిష్టంగా రెండు నియోజకవర్గాల నుంచి నామినేషన్లను ఫైల్ చేయవచ్చన్నారు. నామినేషన్ల దాఖలు సమ యంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలు మాత్రమే అనుమ తించబడతాయని అభ్యర్థితో సహా ఐదుగురు వ్యక్తులు మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

### తొలిరోజు నామినేషన్లు:

- నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి తొలి రోజు గురువారం ఇద్దరు వ్యక్తులు రెండేసి సెట్ల చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్, విజయవాడ పార్లమెంటరీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావుకు నామినేషన్లు సమర్పించారు. సోషలిస్టు యునిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ నుంచి విజయవాడ, అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన గుజ్జుల లలిత (61) నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, తరిగొప్పుల మండలం, సోలిపురం గ్రామానికి చెందిన అర్జున్ చేవిటి (33) నామినేషన్ దాఖలు చేశారు.



విజయవాడలోని ఎంజీ రోడ్డులో ఓ ఫార్మసీ గోడౌన్‌లో గురువారం చెలరేగిన మంటలు

ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com